




ESTD: 1999 www.voodayam.com

# వుదయం

హైదరాబాద్ 19-01-2026 సోమవారం సంపుటి : 26 | సంచిక : 309 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal Follow us on







# బిఆర్ఎస్‌కు సమాధి

# ఎన్టీఆర్‌కు నివాళి



- తెలంగాణలో టీడీపీ ఉండొద్దని కేసీఆర్ కక్షగట్టిండు
- మీడియా ఆధిపత్యపోరుతో కాంగ్రెస్ పై బురద జల్లె ప్రయత్నం
- మా నేతలపై ఆరోపణలు వస్తే నా వద్దకు రండి.. వివరణ ఇస్తాను
- ఖమ్మం సభలో టీటీడీపీ శ్రేణులకు సీఎం రేవంత్ పిలుపు

**వుదయం, ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాకుండా ఓడించి.. పాతిపెట్టడమే మాజీ సీఎం ఎన్టీఆర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ పార్టీ దిమ్మెలు, గద్దెలు కూలిస్తేనే ఎన్టీఆర్ ఆత్మకు శాంతి కలుగుతుందని టీటీడీపీ శ్రేణులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో టీడీపీ ఉండొద్దని కక్షగట్టిన గులాబీ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చాలని పిలుపునిచ్చారన్నారు. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన సీఎం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. తెలంగాణలో ఎన్టీఆర్ అభిమానులతో పాటు చంద్రబాబు సహచరులు, అనుచరులు ఉన్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో టీడీపీ ఉండకుండా ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బ తీసిన కేసీఆర్ ను, బీఆర్ఎస్ ను వంద మీటర్ల గొయ్యితీసి పాతిపెట్టినపుడే నందమూరి తారక రామారావుకు నిజమైన నివాళులు అర్పించినవాళ్లమవుతామని చెప్పారు. పేదల సంక్షే**మహబూబ్ నగర్** చేసిన సేవలను ఆయన కొనియాడారు. పేదల సంక్షేమానికి పాటుపడ్డ ఇద్దరు నాయకులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అందులో ఒకరు దివంగత ఎన్టీఆర్, మరొకరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచస్థాయికి తీసుకువెళ్లిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్.. రూ. 2 కిలో బియ్యం ఇచ్చి పేదల కడుపు నింపి చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయారన్నారు. ఈ పథకానికి అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డ్ ఇచ్చి ప్రస్తుత ప్రభుత్వంలో సన్నబియ్యం అందించనపుడే ఎన్టీఆర్ కు నిజమైన నివాళిగా రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలెవరైనా మిగిలి ఉంటే వారికి రేషన్ కార్డు ఇవ్వాల్సిందిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సీఎం సూచించారు.



మేడారంలో ఆదివారం నాడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

### ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ కుట్రలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది నుంచే.. మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి సుక్రాచార్యుడిగా పన్నాగాలు చేస్తున్నారని సీఎం ఆరోపించారు. హరీష్ రావు, కేటీఆర్, మారీచు..సుబాహుల్లా రాష్ట్రంలో తిరుగుతూ.. ప్రజా ప్రభుత్వానికి అడ్డుతగులుతున్నారని మండిపడ్డారు. ఆ సుక్రాచార్యుడి పన్నాగాల్లో మహారుషులు ఖమ్మం జిల్లాలో తిరుగుతున్నారన్నారు. వారి మాటలు నమ్మి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే.. అభివృద్ధి, ప్రాజెక్టులు ఆగిపోయే ప్రమాదం ఉందని సీఎం సూచించారు. సింగరేణి బొగ్గు గనుల టెండర్‌లో అవకతవకలపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన సీఎం... కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలకు స్థానం లేదని స్పష్టం చేశారు. మీడియా చానెళ్ల మధ్య ఉన్న పంచాయతితో తమ పార్టీ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తమ పార్టీ నేతలపై ఏవైన ఆరోపణలు ఉంటే నేరుగా తన వద్దకు రావాలని సూచించారు. కుటుంబ పెద్దగా.. తాను వివరణ ఇస్తానని చెప్పారు. సింగరేణి కోల్ మైనింగ్‌లో ఎలాంటి అవినీతికి అవకాశం లేదన్నారు. ఖమ్మంజిల్లా మంత్రుల సారథ్యంలో భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేసి.. అయోధ్య రామమందిరం తరహాలో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.



# కమలం జైత్రయాత్ర

## ఇటీవలి అన్ని ఎన్నికల్లోనూ మాదే హవా

### కాంగ్రెస్‌వి ప్రతికూల రాజకీయాలు : అస్సాం సభలో ప్రధాని మోడీ

**గువాహతి, జనవరి 18 :** కాంగ్రెస్ ప్రతికూల రాజకీయాలను తిరస్కరించి, పాలన, అభివృద్ధిని అందిస్తున్న బీజేపీని ఓటర్లు విశ్వసిస్తున్నారనే విషయాన్ని దేశవ్యాప్తంగా ఇటీవలి కాలంలో జరిగిన ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం అన్నారు. అస్సాంలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రజా తీర్పు స్థిరత్వం, అభివృద్ధి, సాంస్కృతిక ఆత్మగౌరవానికి వారు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిఫలిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. నేడు ఓటరుకు వారసత్వం పట్ల గౌరవంతో పాటు సుపరిపాలన, అభివృద్ధి కావాలని, అందుకే దేశవ్యాప్తంగా బీజేపీ ప్రజలకు తొలి ఎంపిక అయిందని ఆయన అన్నారు. ఇటీవలే జరిగిన పౌర సంస్థల ఎన్నికలను ప్రస్తావిస్తూ, మహరాష్ట్రలో, ముఖ్యంగా ముంబైలో బీజేపీ ఘన విజయాన్ని సాధించడాన్ని ప్రధాని పట్టి చూపారు. కేవలం రెండు రోజుల కిందట

మిగతా 2లో

# భట్టి.. బొగ్గు.. భగ్గు

## తెలంగాణ వనరులను ప్రజలకు అందించడం కోసమే రాజకీయాల్లోకి వచ్చా : వ్యాపార సామ్రాజ్యాల విస్తరణ కోసం రాలేదు

- కొత్త పలుకులో ఎబిఎన్ కట్టు కథనం
- సింగరేణి టెండర్ల రద్దుకు ఆదేశించా
- వైఎస్‌తో సాన్నిహిత్యం వల్లనే నాపై వార్తా కథనం
- నా జీవితం పారదర్శకం
- అధికారం హోదా కోసం రాజకీయాల్లోకి రాలేదు
- దోపిడీదారులు క్రిమినల్స్ నుంచి రాష్ట్రాన్ని, ప్రజలను రక్షిస్తాను : డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క



**వుదయం, హైదరాబాద్, జనవరి 18 :** వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించడము కోసమో, అధికారం హోదాను అనుభవించడం కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక లక్ష్యం కోసం రాజకీయాల్లోకి వచ్చానని, దారి దోపిడీదారులు, బందిపోట్ల నుంచి తెలంగాణ ఆస్తులను వనరులను రక్షించి, వాటిని ప్రజలకు అందజేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సింగరేణి బొగ్గు సంస్థలకు టెండర్లపై ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ కొత్త పలుకులో తనకు తోసింది రాశాడని విమర్శించారు. ఓ కట్టు కథనాన్ని ఎవరి ప్రయోజనం కోసమో వండి వార్చా డన్నారు . టెండర్ల నిబంధనలు సింగరేణి బోర్డ్ ఖరారు చేస్తుంది మంత్రికి సంబంధం ఉండదని తెలిపారు. ఆరోపణలు వచ్చిన వెంటనే టెండర్లు రద్దు చేయాలని సూచించినట్టు తెలిపారు. తాను సింగరేణి బోర్డు సభ్యులకు చెప్పి వెంటనే సదరు బోర్డు మాత్రం టెండర్లు పిలిచిన ఇంకా ఎవరూ రాలేదని చెప్పారని అన్నారు. అయినప్పటికీ తాను టెండర్లు రద్దు చేసి ఫ్రెష్ గా పిలవమని సూచించినట్టు తెలిపారు. తాను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో సన్నిహితంగా ఉండటంతో రాధాకృష్ణకు నచ్చక వైయస్ పై ఉన్న కోపంతో నాపై ఈ వార్త రాసినట్టుగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ వార్త వల్ల అధికారులకు, మంత్రులకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోనని స్పష్టం చేశారు. తాను ఆత్మగౌరవం కోసం బతుకుతామని, దోపిడి దారుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులమంతా రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నామని చిల్లర కథనా

మిగతా 2లో

# లాకప్ డెత్ కారకులపై చర్యలు తీసుకోండి

- ఎక్స్‌లో రాహుల్ గాంధీకి కవిత ట్వీట్
- దళిత యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని వినతి

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** కోదాడలో



జరిగిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కవిత ఎక్స్ రాహుల్ గాంధీకి ట్వీట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయ్యిందని రోహిత్ వేముల చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ఎంత సమయం పడుతుందని ప్రశ్నించారు. దళితుల పట్ల ప్రేమను మాటల ద్వారా కాదని, చర్యల ద్వారా చూపించాలన్నారు.

మిగతా 2లో

# ఏడాదిలో మున్నేరు-పాలేరు

- సీతారామ ప్రాజెక్టు పూర్తికి చర్యలు
- ఖమ్మం,మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలను పైరుపచ్చగా మారుస్తాం
- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**వుదయం, ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు వరప్రదాయనిగా మారనున్న మున్నేరు–పాలేరు లింక్ కాలువ ప్రాజెక్టును వచ్చే ఏడాది జనవరిలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా జిల్లాలకు ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్త ఆయకట్టుకు సాగునీరు అందిస్తామన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో రూ.162.54 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మున్నేరు–పాలేరు లింక్ కాలువ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. తక్కువ వ్యయంతో ఎక్కువ ప్రయోజనం పొందేలా ఈ ప్రాజెక్టు ను రూపొందించినట్లు చెప్పారు. వరదలు సంభవిస్తున్న సమయంలో వృధాగా సముద్రంలో కలుస్తున్న అదనపు నీటిని 9.6 కిలో మీటర్ల పొడవైన లింక్ కాలువ ద్వారా నేరుగా వరద రూపంలో పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడమే ప్రభుత్వ ముఖ్యోద్దేశమని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టును నిర్ణిత గడువులోగా పూర్తి చేసేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లాలోని పాలేరు దిగువ భాగంలో ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని 1.38 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి స్థిరీకరణ జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లాలోని ఎగువ భాగంలో ఉన్న మరో 40వేల వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఎస్.ఆర్.ఎస్.పి పేజ్–2 బలోపేతం అవ్వడంతో పాటు కాలానుగుణంగా 56వేల ఎకరాల నుండి 76వేల ఎకరాలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. వరద కాలువ ద్వారా నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించడం ద్వారా సీతారామ ఎత్తిపోతల పథకానికి అవుతున్న 120 కోట్ల విద్యుత్ చార్జీల భారం నుండి బయట పడతామన్నారు. పాలేరు దిగువన ఉన్న ప్రస్తుత హైడల్ ప్రాజెక్ట్ ద్వారా 2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు.

మిగతా 2లో

# రేవంత్‌ది ద్రోహ చరిత్ర

- తెలంగాణలో అరాచకాన్ని సృష్టించే కుట్ర
- బీజేపీ, టీడీపీ కూటమికి సీఎం మేలు
- మాజీ మంత్రి హరీశ్ రావు



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలోనైనా బీఆర్ఎస్ దిమ్మెలు కూలినా సీఎం రేవంత్ రెడ్డికి దిమ్మతిరిగేలా బదులిస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో ప్రజలతోనే గుణపాఠం చెప్పిస్తామన్నారు. అపలు రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా?' అని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఆదివారం ఖమ్మంలో చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని సీఎంయే బహిరంగంగా పిలుపునివ్వడం అంటే.. రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమే అన్నారు. ఇది నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి, శాంతి భద్రతలను కాపాడే హోమ్ శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా అని నిలదీశారు. రాజకీయంగా ఎదుర్కోలేక, భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి చర్యలతో రాష్ట్రంలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. రేవంత్ రెడ్డిది 'ముమ్మాటికీ ద్రోహ చరిత్రే అని హరీశ్ రావు ఆరోపించారు. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. ఆయన రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అన్నారు. ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉందన్నారు. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేలను కొనేందుకు నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ రేవంత్ అన్నారు.

మిగతా 2లో

## కాంగ్రెస్ లో చేరి

# తప్పు చేశా

- బిఆర్ ఎస్ లోనే ఉంటే బాగుండేది
- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన నేను ఆ



తర్వాత కాంగ్రెస్ చేరి పెద్ద తప్పే చేశానని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తన ముఖ్య అనుచరులతో సమావేశం అయిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి పరిస్థితుల కనుగూణంగా కాంగ్రెస్‌లో చేరాల్సి వచ్చిందని వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. పార్టీ మారినా... నియోజకవర్గానికి, ప్రజలకు ఏలాంటి లాభం చేకూర్చలేకపోయానన్నారు. మూడుసార్లు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాననీ ఇందులోనే ఉండి ఉంటే బాగుండేదన్నారు. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పురం.. ఒంటరి రణం

### కాంగ్రెస్‌కు ప్రత్నామ్నాయం ఎవరు? • బిఆర్ఎస్‌ను వెనుకకు నెట్టి ముందుకు రావాలని బిజెపి ఆరాటం

- పుర' ఎన్నికల్లో అన్ని పార్టీల ఒంటరిపోరు
- వ్యూహాత్మక ప్రచారంతో ప్రజల ముందుకు
- అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్ధతిచ్చిన సీపీఐ
- కొత్తగూడెం కార్పొరేషన్ పీఠంపై పేచీతో ఈ సారి కాంగ్రెస్ కు దూరం
- ఈ సారి వామపక్ష భావాజాలంతో సీపీఎంతో కలిసి ముందుకు..?
- ఆశించిన సీట్లు ఇస్తే బీఆర్ఎస్ తో కలిసి పని చేసేందుకు సీపీఎం సిద్ధం
- అన్ని స్థానాల్లో ఒంటరిగా బరిలో దిగుతామని ప్రకటించిన ఎంఐఎం
- కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామేనన్న బీజేపీ
- అధికార పార్టీకి చెక్ పెట్టే వ్యూహంతో బీఆర్ఎస్ ముందుకు
- జీహెచ్ఎంసీ బరిలో పోటీకి సిద్ధమైన జనసేన



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

'పుర'పోరు వేళ రాష్ట్ర రాజకీయం రసవత్తరంగా మారింది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోన్న అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఈ సారి సాధ్యమైనంత ఎక్కువగా పుర పీఠాలు దక్కించుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో అజెండాతో ముందడుగు వేస్తున్నాయి. ఇందులో భాగంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో

ఏపీ కూటమీలో భాగస్వామిగా ఉన్న జనసేన సైతం తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సిద్దమైంది.ఈ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఇదివరకే ప్రకటించిన జనసేన... ఆ దిశగా ప్రణాళికలు రచి స్తుంది. ఈ మేరకు ఎన్నికలకు కోఆర్డినేషన్ కమిటీని కూడా ప్రకటించింది. రాష్ట్రం లో పలుచోట్ల సమావేశాలు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేయడం తెలంగాణకు చెందిన జనసేన నాయకులు ప్రయత్నిస్తున్నారు. తద్వారా మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. తాజా గా నటుడు తనీష్... జనసేన తరపున యువత, మహిటలు, విద్యావంతులు ఎన్నికల బరిలో నిలవాలని పిలుపునిచ్చారు.




కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్న సీపీఐ... ఈ సారి కాంగ్రెస్ తో పోటీకి సై అంటోంది. వామపక్ష భావాజాలంతో ఉన్న సీపీఎంతో జత కలిసిపోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నది. మరోవైపు బీజేపీయేతర పార్టీలతో విభేదాలు లేని సీపీఎం తాము కోరిన సీట్లు కేటాయిస్తే కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ తో కలిసి ముందుకు సాగాలనే ఆలోచనతో ఉన్నది. అది కుదరకపో తే సీపీఐతో కలిసైనా పోటీ చేయాలని భావిస్తున్నది. త్వర లోనే ఈ విషయంపై అధికారిక నిర్ణయాన్ని ప్రకటించనున్నది.

మిగతా 2లో

# భట్టి.. బొగ్గు.. భగ్గు

మొదటి పేజీ తరువాయి..

లతో భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తాను రాజకీయాల్లోకి గాలికి రాలేదని 40 సంవత్సరాలుగా సభలో ,బయట ఉండి ప్రజల కోసం పోరాటాలు చేసి వచ్చానన్నారు. రాధాకృష్ణ తొలి పలుకును ఏం ఆశించి రాశాడో,ఎవరి మెప్పు కోసం రాశాడో బయటపడుతుందని అన్నారు. ఈ కథనంపై రాష్ట్ర ప్రజలకు నిజాలు తెలియాలని తాను స్పందించడం జరిగిందన్నారు. త్వరలో పూర్తి వివరాల తో అన్ని విషయాలు వివరిస్తానని తెలిపారు.

# చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి..

రోహిత్ వేముల చట్టాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని, రాజేష్ కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు కస్టడీలో కుమారుడిని కోల్పోయిన తల్లి రోదనను వినాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు.

# రేవంత్‌ది ద్రోహ చరిత్ర

మొదటి పేజీ తరువాయి..

ఎన్టీఆర్ జన్మపర్యంతం ద్వేషించిన కాంగ్రెస్‌లో చేరి, నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి రేవంత్ అని చెప్పారు. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహాలు చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్నారని రేవంత్ పై మండిపడ్డారు. కంచె చేను మేసినట్టు సీఎం హోదాలు కొనసాగుతూ రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టులకు కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు పని చేస్తున్నారన్నారు.

# ఏడాదిలో మున్నేరు-పాలేరు

మొదటి పేజీ తరువాయి..

అలాగే సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 6.8 లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంచనా వ్యయాన్ని రూ.13వేల కోట్ల నుండి రూ.19వేల కోట్లకు సవరించి పనులు వేగవంతం చేసిందన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే 67 టి.యం.సి ల నీటి కేటాయింపును సాధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# మహిళలకు సేఫ్టీ



మారుతున్న జీవనశైలికి మాతృత్వానికి దూరం అవుతున్న మహిళలకు జీవన్ ఉమెన్స్ అండ్ ఫెర్టిలిటీ కేర్ సెంటర్ అందరికీ అందుబాటులో ఉంటుందని , మాతృత్వానికి దూరంగా ఉంటున్న ఆడబిడ్డలకు సహాయం చేయాలని జీవన్ ఉమెన్ అండ్ సేఫ్టీ కేర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాయదుర్గం పిఎస్ పరిధిలోని నంది హిల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జీవన్ ఉమెన్ అండ్ ఫెటిలిటీ కేర్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంపీ రఘునాథన్ రావు, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ఐఏఎస్ ఆఫీసర్ మురళి పాల్గొన్నారు..

అనంతరం ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పల్లెల్లో పట్టణాల్లో మారుతున్న జీవనశైలి ఆధారంగా మహిళలు చేస్తున్న కొన్ని పనులు మిషనరీస్ చేస్తున్నాయి, అదేవిధంగా సాఫ్టేర్ ఇతరత్రా ఉద్యోగాల ద్వారా మాతృత్వానికి కొంత ఇబ్బంది కలుగుతున్నది, అలాంటి ఆడపడుచులకు మెరుగైన మరియు చౌకమైనా హాస్పిటల్స్ ఎంతగానో అవసరం ఉన్నాయని ఆయన అన్నారు.తక్కువ ప్యాకేజీతో నూతన టెక్నాలజీతో మెరుగైన వైద్యాన్ని అన్ని తరగతుల ఆడపడుచులకు జీవన్ ఉమెన్ అండ్ ఫెర్టిలిటీ కేర్ అందుబాటు లోకి వచ్చిందని అన్నారు.

# కమలం జైత్రయాత్ర

మొదటి పేజీ తరువాయి..

మహారాష్ట్రలోని ప్రధాన నగరాల మేయర్, కౌన్సిలర్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ప్రపంచంలోనే అతి పెద్ద మునిసిపల్ కార్పొరేషన్ అయిన ముంబైలో, తొలిసారి బీజేపీకి చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని ప్రధాని వెల్లడించారు.

కాంగ్రెస్ పై వ్యంగ్యాస్త్రాలను సంధిస్తూ, తాను పుట్టిన చోట కూడా ఆ పార్టీ పట్టు కోల్పోయిందని అన్నారు.

ఈ ఎన్నికల నుంచి మరొక స్పష్టమైన సందేశం వెలువడింది. కాంగ్రెస్ ప్రతికూల రాజకీయాలను దేశం వరుసగా తిరస్కరిస్తూ వస్తోందనే విషయం స్పష్టమైందని ఆయన అన్నారు.

విస్తరిస్తున్న బీజేపీ ప్రభావాన్ని పట్టి చూపేందుకు, ఇటీవలే బీహార్ సహా దేశంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను ఆయన ప్రస్తావించారు. మహారాష్ట్రలో రెండు దశాబ్దాల తర్వాత కూడా పార్టీ రికార్డు స్థాయిలో సీట్లు గెలుచుకుందని, ఇది గత ఏడాదిన్నర కాలంగా ప్రజలకు పార్టీపై ఏర్పడి న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు.

అస్సాంలోని కజిరంగాలో పర్యటించిన సమయంలో మాట్లాడుతూ, అస్సాం పట్లనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. కజిరంగా నేషనల్ పార్కులో ఒక రాత్రి గడిపే అవకాశం తనకు లభించిందని, ఏనుగుల సఫారీ సమయంలో ఆ ప్రదేశ సౌందర్యాన్ని చాలా దగ్గర నుంచి చూసి, అనుభూతి చెందానని ప్రధాని చెప్పారు. అస్సాం పర్యటన ఎప్పుడూ నాకు ప్రత్యేకమైన ఆనందాన్ని ఇస్తుందని మోడీ అన్నారు.

అంతకు ముందు, ప్రధాన మంత్రి రూ. 6,950 కోట్ల విలువైన కజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూమి పూజను నిర్వహించి, నవగాంవ్ జిల్లాలోని కలియాబోర్‌లో రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ 86 కిమీల కారిడార్ పర్యావరణ పరంగా సున్నితమైన నేషనల్ హైవే ప్రాజెక్టు. ఇందులో 35 కిమీల ఎత్తైన వన్యప్రాణి కారిడార్ కజిరంగా నేషనల్ పార్క్ గుండా వెడుతుంది. ఇది 21 కిమీల బైపాస్ పొడిగింపు, జాతీయ రహదారి 715ను రెండు నుంచి ఫోర్ లేన్ చేసేందుకు 30 కిమీల వె డల్పు చేసే ప్రాజెక్టు.

ఆ ప్రాంత సుసంపన్నమైన జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తూ అనుసంధానతను మెరుగుపరిచేలా రూపొందించిన ప్రాజెక్టు ఇది.

నాగాంవ్, కర్బి ఆంగ్లాంగ్, గోలాఘాట్ జిల్లాల వ్యాప్తంగా సాగే ఈ కారిడార్ దిబ్రూగఢ్, టిన్సుకియాతో సహా ఎగువ అస్సాంకు రవాణా సౌకర్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది.

వన్యప్రాణుల కారిడార్ వల్ల జంతువుల రాకపోకలు అంతరాయం లేకుండా ఉంటాయని, మానవ వన్యప్రాణుల సంఘర్షణ తగ్గుతుందని, రోడ్డు భద్రత మెరుగుపడి, ప్రయాణ సమయం తగ్గుతుందని అధికారులు తెలిపారు.

ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, పట్టణ రవాణాను మెరుగుపరచడానికి, స్థానిక నివాసితుల జీవన నాణ్యతను పెంచడానికి జాఖలబంధా, బోకాఖత్ వద్ద బైపాస్‌లను కూడా అభివృద్ధి చేయనున్నారు.

ఏడాదిలో మున్నేరుపాలేరు

మొదటి పేజీ తరువాయి..

అలాగే సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 6.8 లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంచనా వ్యయాన్ని రూ.13వేల కోట్ల నుండి రూ.19వేల కోట్లకు సవరించి పనులు వేగవంతం చేసిందన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే 67 టి.యం.సి ల నీటి కేటాయింపును సాధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# పురం.. ఒంటరి రణం

మొదటి పేజీ తరువాయి..




**కుదరని రాజీ**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసిన సీపీఐ పార్టీ ఈ సారి కూడా అలాగే ముందుకు వెళ్లాలని ముందుగా భావించింది. అయితే గత ఎన్నికల్లో కొత్తగూడెం అసెంబ్లీ స్థానాన్ని కేటాయించిన కాంగ్రెస్ ముందు ఈ సారి కూడా అలాంటి ప్రతిపాదన పెట్టింది. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని తమకు కేటాయించాలనే డిమాండ్ కాంగ్రెస్ పెద్దల ముందుంచింది. కానీ అధికార పార్టీ సీపీఐ డిమాండ్ ను ఒప్పుకోలేదు. దీంతో ఇరుపార్టీల మధ్య ఇంకా తకరారు జరుగుతున్నది. ఒకవేళ తమ ప్రతిపాదనను కాంగ్రెస్ పరిగణలోకి తీసుకోకపోతే ఈ ఎన్నికల్లో అధికార పార్టీతో ఉన్న స్నేహానికి తెగతెంపులు చేసుకునేందుకూ సీపీఐ సిద్ధమైంది. రెండో ప్రత్యామ్నాయంగా వామపక్ష భావాజాలంతో ఉన్న సీపీఎంతో కలిసి వెళ్లాలనే ఆలోచనతో ఉన్నది.

**కాంగ్రెస్ 'మిషన్ మున్సిపల్'**

మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్ 'మిషన్ మున్సిపల్' పేరుతో పకడ్బందీ వ్యూహాలు రచిస్తోంది. 'మిషన్ మున్సిపల్' పేరుతో క్షేత్రస్థాయి ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత, రెబల్ అభ్యర్థుల బెడద నివారణపై సీఎం, పీసీసీ అధ్యక్షుడు దృష్టి సారించారు. ఎలాగైనా మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అధికార పార్టీ భావిస్తున్నది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. ఈసారి పట్టణ పోరులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీ వ్యూహాలను రచిస్తోంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పదవుల భర్తీపై సుదీర్ఘంగా చర్చించారు. పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన కొన్ని ఇబ్బందులు, ముఖ్యంగా రెబల్ అభ్యర్థుల బెడదను మున్సిపల్ ఎన్నికల్లో తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం కాంగ్రెస్ వినూత్న ప్రయోగానికి తెరలేపింది. ఒక్కో వార్డులో కనీసం ఆరుగురు బలమైన ఆశావహులను గుర్తించి వారిపై అంతర్గతంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించనున్నారు. ప్రజాభిప్రాయం ఎవరికి అనుకూలంగా ఉందో వారిని మాత్రమే బరిలోకి దింపాలని నిర్ణయించారు. దీనివల్ల గెలుపు గుర్రాలను ఎంపిక చేయడంతో పాటు పార్టీలో జవాబుదారీతనం పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో జిల్లా కాంగ్రెస్ కమిటీలు డీసీసీ క్రియాశీల పాత్ర పోషించనున్నాయి.

**ఎంఐఎం ఒంటరిపోరుతో ఎవరికి లాభం**

ఇటీవల మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సంచలన విజయాలను నమోదు చేసుకున్న ఎంఐఎం... తెలంగాణ పుర పోరు విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నది. ఔరంగాబాద్, ముంబై, నాగ్‌పూర్ వంటి నగరాల్లో 125 మంది కార్పొరేటర్ల గెలుపుతో తన ఉనికిని చాటుకున్న ఆ పార్టీ తెలంగాణలోనూ అలాంటి ఫలితాలనే ఆశిస్తున్నది. ఇందులో భాగంగా దశాబ్దాల సాంప్రదాయానికి చెక్ పెడుతూ ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లతో పాటు అన్ని మున్సిపాలిటీల్లోనూ పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయాన్ని ఆ పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ఇటీవల ప్రకటించారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కూడా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో ఇన్నాళ్లూ బీఆర్ఎస్, కాంగ్రెస్ ల గెలుపుకు మద్దతుగా నిలిచిన ఎంఐఎం ఈ సారి ఒంటరి పోటీ చేయడం ఆయా పార్టీల గెలుపోటములపై ఎలాంటి ప్రభావితం చేస్తుందోననే ఆసక్తి నెలకొన్నది. మరోవైపు... ఎంఐఎం ఒంటరిపోరు బీజేపీ అభ్యర్థుల గెలుపునకు సహకరిస్తుందనే ప్రచారం రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**జనసేన దూకుడు...**

ఏపీ కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన సైతం తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమైంది. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఇదివరకే ప్రకటించిన జనసేన... ఆ దిశగా ప్రణాళికలు రచిస్తుంది. ఈ మేరకు ఎన్నికలకు కోఆర్డినేషన్ కమిటీని కూడా ప్రకటించింది. రాష్ట్రంలో పలుచోట్ల సమావేశాలు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేయడం తెలంగాణకు చెందిన జనసేన నాయకులు ప్రయత్నిస్తున్నారు. తద్వారా మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. తాజాగా నటుడు తనీష్... జనసేన తరపున యువత, మహిళలు, విద్యావంతులు ఎన్నికల బరిలో నిలవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు తనీష్‌కు సంబంధించిన ఓ వీడియోను జనసేన పార్టీ తెలంగాణ విభాగం విడుదల చేసింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న నేపథ్యంలో యువత, మహిళలు, విద్యావంతులు పెద్ద ఎత్తున జనసేన తరపున పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా గెలుపొంది వ్యవస్థ మార్పులో భాగం కావాలని కోరుకుంటున్నట్లు తనీశ్ పేర్కొన్నారు.

**పట్టుకోసం బీఆర్ఎస్ వ్యూహాలు**

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చిన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ పురపాలక సంఘాల్లో కూడా అత్యధిక స్థానాల్లో గెలిచి తన ప్రాతినిధ్యం నిలుపుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకువెళ్తున్నది. మున్సిపాలిటీల్లో తమ పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మున్సిపల్ పోరులో పైచేయి సాధించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపొందే బాధ్యతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన భుజ స్కందాలపై వేసుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో ఏర్పడిన ప్రజావ్యతిరేకతను తనకు అనుకూలంగా మలుచుకుని పుర పీఠాలపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

**గత ఫలితాలే స్ఫూర్తిగా..**

అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఆశించిన స్థానాలు కైవసం చేసుకున్న బీజేపీ మునిసిపల్ ఎన్నికల్లోనూ వ్యూహాత్మక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో తమకు ఆదరణ బాగా ఉందని భావిస్తున్న కమలనాథులు.. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకునే దిశగా అంతర్గత కసరత్తు చేపట్టారు. మరోవైపు వరుస వైఫల్యాలతో కొట్టిమిట్టాడుతోన్న బీఆర్ఎస్ శకం తెలంగాణలో ముగిసిందనీ ఇక అధికార పార్టీకి బీజేపీయే ప్రత్యామ్నాయమనే ప్రచారానికి తెరలేపింది. ఈ పురపోరు వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రెండో మెట్టుగా పరిగణిస్తోంది. ఇందుకు అనుగుణంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఇన్‌చార్జులను నియమించింది. కాంగ్రెస్ సర్కారు అవినీతికి, కమీషన్లకు, నేర రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్న కమలనాథులు ఈ అంశాలపై విస్తృత ప్రచారం చేయాలని భావిస్తున్నారు. బీజేపీ గెలిస్తేనే మునిసిపాలిటీల అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని క్షేత్రస్థాయికి తీసుకువెళ్లే దిశగా కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. పంచాయతీలు, మునిసిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం అందిస్తున్న నిధులతోనేనని, ఇప్పుడు బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు మంజూరవుతాయని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలకు చెప్పనున్నారు.

- రెండో వారంలో పోలింగ్
- యుద్ధప్రాతిపదకన పెండింగ్‌లో ఉన్న వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ
- శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన
- రిటైర్డ్ జడ్జితో కమిషన్... ఆరు నెలల్లోగా రిపోర్ట్
- రాష్ట్ర మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాలు

# ఫిబ్రవరిలో 'పుర'పోరు



**వుదయం, మేడారం :** ఊహించినట్టే జరిగింది. రాష్ట్రంలో గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. మున్సిపల్ ఎన్నికలు, జిల్లాల పునర్విభజనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎన్నికలకు నిర్వహణకు నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ద్వారా పాలనను మరింత చేరువ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రివర్గం అధికారులను ఆదేశించింది.మరోవైపు.. రాష్ట్ర రాజకీయాలను హీటెక్కించిన జిల్లాల పునర్విభజన విషయంలోనూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నది. గతంలో జరిగిన జిల్లాల విభజనలో కొన్ని అశాస్త్రీయతలు ఉన్నాయని భావిస్తున్న ప్రభుత్వం, వాటిని సవరించి ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లాల సరిహద్దులను మార్చాలని నిర్ణయించింది. ఈ పునర్విభజన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. జిల్లాల పునర్విభజన , ఇతర పాలనాపరమైన అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు రిటైర్డ్ జడ్జితో ఉన్నత స్థాయి కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల వినతులు , భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది. ఈ నివేదిక ఆధారంగానే జిల్లాల తుది రూపకల్పన చేయాలని సర్కార్ భావిస్తున్నది. ఆదివారం మేడారంలోని హరిత హోటల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రిమండలి భేటీ అయింది. ఇందులో మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది.

జిల్లాల పునర్వ్యస్థీకరణపై రిటైర్డ్ జడ్జి, విశ్రాంత అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కనీసం ఆరు నెలల్లోగా రిపోర్ట్ ఇవ్వాలని కోరుతామని.. వాటి ఆధారంగానే మరోసారి జిల్లాలను శాస్త్రీయ విభజన చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర సర్కార్... ఇటీవల రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీల చైర్‌పర్సన్ల పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేసింది. సామాజిక సమీకరణాలు, జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను ముందుగా నిర్ణయించింది. అనంతరం లాటరీ పద్ధతిలో మహిళలకు.. బీసీలకు స్థానాలు కేటాయించింది.

**మహాజాతర ఏర్పాట్ల పరిశీలపై సమీక్ష**

అతిపెద్ద ఆదివాసీ పండుగ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర కోసం జరిగిన ఏర్పాట్లను రేవంత్ రెడ్డి సమీక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులతో కలిసి బస్సులో జంపన్న వాగు సర్కిల్ వరకు ప్రయాణించి, జాతరకు వచ్చే లక్షలాది భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జాతరకు సంబంధించి పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల వినియోగాన్ని సీఎం పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఏఐసాంకేతిక పరిజ్ఞానంతో వాటి పనితీరును పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. దాదాపు వెయ్యేళ్ల వీరగాథ, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రాతి ప్రాకారాలు, శిలాతోరణాలతో రాష్ట్ర ప్రభుత్వం మేడారం వనదేవతల గద్దెల ప్రాంగణ పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. మూలవాసులైన కోయ తెగల ఆచార వ్యవహారాలను కట్టుదిట్టంగా ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ప్రాంగణాన్ని ఆసాంతం పరిశీలించారు. గత కొంతకాలంగా దాదాపు రూ. 250 కోట్లతో శరవేగంగా సాగిన పనులను సీఎం ఒక్కొక్కటిగా పరిశీలించారు.

**వంద రోజుల్లో రాతి కట్టడాలతో వనదేవతల ప్రాంగణం**

వంద రోజుల్లో రాతి కట్టడాలతో తల్లుల ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మేడారం జంపన్న వాగులో నిరంతరం నీరు పారిస్తామన్న సీఎం... రామప్ప, లక్నవరం నుంచి జంపన్న వాగుకు నీరు తరలిస్తామని వివరించారు. నేడు ఉదయం సమ్మక్క సారక్క ఆలయాయాన్ని ప్రారంభించుకుని భక్తులకు అంకితం చేస్తామన్నారు. అలాగే కుంభమేళా స్థాయిలో మేడారం జాతరను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ఆదివారం రాష్ట్ర మంత్రివర్గ భేటీ తర్వాత మేడారంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం.. భక్తులను ఉద్దేశించి చెప్పారు. చరిత్రలో హైదరాబాద్ బయట మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసుకున్న దాఖలలు లేవని చెప్పారు. తల్లుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ధీరత్వమే దైవత్వంగా మారిన చారిత్రక సత్యం మేడారం మహోత్సవమని చెప్పిన సీఎం.. గుడి లేని తల్లులను గుండె నిండా కొలుచుకునే తెలంగాణ అతిపెద్ద గిరిజన జాతర అని అభివర్ణించారు. మేడారం అభివృద్ధి చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. జీవితంలో ఏం చేశామని వెనక్కితిరిగి చూసుకుంటే గిరిజనుల కోసం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని గర్వంగా చెప్పుకుంటానని సీఎం అన్నారు. మేడారం అభివృద్ధి చేసి ఫిబ్రవరి 6, 2023 నమొక్కుకున్న మొక్కు తీర్చుకున్నట్లు వివరించారు.

# ఇక్కడ ఉన్నది సిబిఎన్

మొదటి పేజీ తరువాయి..

టిటిడిలో అన్నదాన కార్యక్రమాన్ని మొదలుపెట్టింది ఎన్టీఆరే. ఆయన వచ్చాకే కృష్ణా మిగులు జలాల్లో మనకూ హక్కు ఉందని చెప్పారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేశాం. రాష్ట్రంలో త్వరలో 700 అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఉగాది రోజున మరో 5లక్షల గృహప్రవేశాలు ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలను అమలు చేస్తున్నాం. మన పూర్వీకులు ఇచ్చిన భూమికి.. గత పాలకులు ఫొటోలు పెట్టుకున్నారు. ఎక్కడికి వెళ్లినా 80 శాతం ఫిర్యాదులు భూములపైనే వస్తున్నాయి. గత ప్రభుత్వంలో రూ.700 కోట్లు ఖర్చుపెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేయించుకున్నారు. ఉద్యోగుల బకాయిలు చెల్లించి నిజమైన సంక్రాంతి కానుక ఇచ్చాం. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి వచ్చాయి. ప్రధాని మోదీ నాయకత్వానికి పూర్తిగా సహకరిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నాం. తెదేపా పని అయిపోయిందన్న ప్రతి ఒక్కరి పని అయిపోయింది. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. దేశం, రాష్ట్రం బాగుండాలనే కోరుకున్నాం. నన్ను నడిపిస్తున్న తెదేపా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. గొంతుమీద కత్తిపెట్టి పార్టీని విడిచిపెట్టమంటే.. ప్రాణాలు వదిలే కార్యకర్తలు ఉన్నారు. తెదేపా పని అయిపోయిందన్న ప్రతి ఒక్కరి పని అయిపోయింది. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రం ప్రశాంతంగా ఉంటుంది. నాపై దాడి జరిగినా భయపడకుండా ప్రజలు సురక్షితంగా ఉండాలని పోరాటం చేశా. రౌడీలకు రాష్ట్రంలో చోటు లేదని చెప్పిన పార్టీ తెదేపా. కొంతమంది రాజకీయ పార్టీల ముసుగులో రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రంలో రౌడీయిజం చేస్తామంటే ఊరుకోం. ఇక్కడ ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వం.. సీబీఎన్ అని గుర్తుంచుకోవాలి. కక్ష సాధించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు. ఈ రాష్ట్రం ఏమవుతుందన్న వాళ్లకు 18 నెలల్లో సమాధానం చెప్పాం.

**ఇంగితం లేకుండా జగన్ వ్యాఖ్యలు**

అవినీతి సొమ్ముతో మీడియా సంస్థ పెట్టిన పార్టీతో పోరాడాల్సి రావడం మన దౌర్భాగ్యం. క్రెడిట్ చోరీ అంటూ గ్రీన్ కో, భోగాపురం ఎయిర్‌పోర్టుపై సొంత మీడియాలో విషం కక్కుతున్నారు. ల్యాండ్, శాండ్, వైన్ వైకాపా క్రెడిట్. సైబరాబాద్, అమరావతి, కియా, భోగాపురం ఎయిర్‌పోర్ట్ మన క్రెడిట్. రెండింటికీ పొంతనే లేనప్పుడు క్రెడిట్ చోరీకి అవకాశం ఎక్కడుంది? సీఎం ఎక్కడుంటే అక్కడ రాజధాని అంటూ ఇంగితం లేకుండా జగన్ మాట్లాడుతున్నారు. బెంగళూరు, ఇడుపులపాయలో ఉంటే అది రాజధాని అవుతుందా?మూడు ముక్కలాటను ప్రజలు నమ్మలేదు కాబట్టే మూడు ప్రాంతాల్లో విజయం అందించారు. ఏపీ రాజధాని అమరావతి అని సగర్వంగా నినదిద్దాం'' అని చంద్రబాబు అన్నారు.

# ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం చెప్పిన మహా నీయుడు ఎన్టీఆర్



గోషామహల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 30 వా వర్ధంతి సందర్భంగా బేగం బజార్ ఛత్రి లో నివాళులు అర్పిస్తూ మరణం లేని మహా మనిషి ఎన్టీఆర్ గారిని స్మరించారు, ఎన్టీఆర్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తూ 29 ఏళ్లు నుంచి ఎంతో అనాధులకి కేజీ నుంచి పీజీ, ఐ ఎస్ మరియు ఐపీఎస్ నుంచి బ్లడ్ క్యాంప్, హెల్త్ క్యాంప్ మరియు జాబ్ మేళా, స్కిల్ డెవలప్మెంట్, కోవిడ్ రిలీఫ్ యాక్టివిటీస్, ఆరో ప్లాంట్ 1000 ఎల్ పి హెచ్, మరి ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అన్నగారి కూతురు నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు, సీనియర్ నాయకుడు రామ్ నారాయణ యాదవ్ మరియు నియోజకవర్గం హడాక్కమిటి మెంబర్ కేడి దినేష్ మరియు సీనియర్ నాయకురాలు ఊర్మిల దేవి సింగ్, గోషామహల్ డివిజన్ అధ్యక్షుడు సోమశేఖర్ కుర్మా, ప్రేమ్ ప్రకాష్ శర్మ, తెలుగు యువత అమర్నాథ్ సింగ్, డి గోపాల్ రావు, శరత్ వర్మ, కిషన్ రావు, గౌతమ్, దామోదర్ శర్మ, మరియు ఆయుష్మాన్ తదితరులు పాల్గొన్నారు

# పొగమంచు తీసిన ప్రాణం



మొదటి పేజీ తరువాయి..

జరిగిన వెంటనే టెకీ తన తండ్రికి కాల్ చేశాడు. కాగా, తాను ప్రమాద స్థలికి వెళ్లిన తర్వాత కూడా తగిన సహాయాన్ని పొందలేకపోయానని తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. నీటిలో చిక్కుకుపోయిన నా కుమారుడు స్వయంగా కాల్ చేశాడు. తన కారు మురుగు కాల్వలో పడిందని, తాను చిక్కుకున్నానని చెప్పాడని, తండ్రి రాజ్ కుమార్ మెహతా వివరించారు. అనంతరం, పోలీసులు వచ్చినప్పటికీ, వారు తన కుమారుడిని అందుకోలేక పోయారని, ఈతగాళ్లు అందుబాటులో లేరని అన్నారు. అక్కడ ఎవరైనా ఈతగాడు ఉండి ఉంటే, ఎవరో ఒకరు అతడిని చేరుకోగలిగేవారని, నీరు చాలా లోతుగా ఉందని ఆయన పేర్కొన్నారు. సహాయక బృందాలు తక్షణమే స్పందించలేదని బాధితుడి స్నేహితులు పేర్కొన్నారు. బృందాలు సుమారు 2.30కు వచ్చాయని, అయినప్పటికీ 3.20 వరకూ నీటిలోకి ప్రవేశించలేదని వారన్నారు. బాధితుడు మునిగిన కారులో గంట నుంచి రెండు గంటలపాటు ఉన్నాడని, అంత సేపూ అతడు సాయం కోసం అర్థిస్తూనే ఉన్నాడని ఒక ప్రత్యక్ష సాక్షి తెలిపారు.

**టెకీ ఎలా మరణించాడు**

పోలీసుల ప్రకారం, మెహతా గ్రాండ్ విటారా కారు నడుపుతూ, టర్నింగ్ తీసుకునే సమయంలో నియంత్రణను కోల్పోయాడు. వాహనం మురుగు కాలువ సరిహద్దు గోడను కొట్టుకొని, నీటితో నిండిన బేస్‌మెంట్‌లో పడిపోయిందని వారన్నారు. సహాయక చర్యలకు కొంత సమయం పట్టిందని, తాము ప్రమాద స్థలిలో ఉదయం 5 గంటల వరకూ ఉన్నామని చీఫ్ ఫైర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ చౌబే మీడియాకు చెప్పారు. పొగ మంచు, అధిక వేగమే ఈ ప్రమాదానికి కారణాలని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు.

దాదాపు ఆరు నుంచి ఏడు అడుగుల వెడల్పైన పెద్ద మురుగు నీటి గుంతను అక్కడ తవ్వారు. మసకగా ఉండటం, వాహనాన్ని వేగంగా నడుపుతూ నియంత్రణ కోల్పోయి ఉంటాడని, పోలీసు అసిస్టెంట్ కమిషనర్ హేమంత్ ఉపాధ్యాయ తెలిపారు. సెక్టార్ 150 నిర్వాసితులు డ్రెయిన్ వద్ద బారికేడ్లను, రిఫ్లెక్టర్లను పెట్టవలసిందిగా కో రారని తన ఫిర్యాదులో మెహతా తండ్రి పేర్కొన్నారు. కొన్ని చోట్ల సరిహద్దు గోడ ధ్వంసమై ఉన్నప్పటికీ, కారు బేస్‌మెంట్లో పడి, పూర్తిగా ఎలా మునిగిపోయిందో స్పష్టం కావడం లేదని పోలీసులు అంటున్నారు.

# గోవాలో రష్యన్ మహిళ హత్య కేసులో ట్విస్టు

**గోవా, జనవరి 18:** ఒక హత్య కేసులో అరెస్టు చేసిన రష్యన్ పర్యాటకుడు విచారణ సమయంలో మరికొన్ని హత్యలు చేసినట్టు చెప్పడంతో పోలీసులు అవాక్కయ్యారు. నిందితుడి వాంగ్మూలంతో కేసు అనుకోని మలుపు తిరిగింది. కిరాయి గదిలో ఉంటున్న ఎలెనా కాస్తనోవా (37) గురువారం నాడు మరణించి ఉండటాన్ని గృహ యజమాని కనుగొన్నాడు. ఆమె చేతులు వెనక్కి కట్టేసి, గొంతు కోసినట్టుగా ఆయన పోలీసులకు చెప్పాడు. ఈ నేపథ్యంలో ఎలెనా లివిన్ పార్ట్నర్ అలెక్సీ లియోనోవ్, 37ను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. విచారణ సమయంలో రష్యన్ పర్యాటకుడు పోలీసులను తాను హత్య చేసిన మరొక మహిళ ఎలెనా వనీవా (37) మృత శరీరాన్ని మోర్జిమ్ గ్రామంలో పాతి పె ట్టిన చోటుకు తీసుకువెళ్లాడు. కాగా, ఆమెను కూడా జనవరి 14వ తేదీ రాత్రే అతడు హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. రెండవ మహిళ హత్య గురించి వివరాలు పంచుకున్న తర్వాత, తాను అస్సాంకు చెందిన 40 ఏళ్ల మరొక మహిళను హత్య చేసినట్టు నిందితుడు వెల్లడించాడు. విచారణ సమయంలో, ఆ ఇద్దరు మహిళలను మాత్రమే తాను హత్య చేయలేదని ఇంకా బాధితులు ఉన్నారని అతడు చెప్పాడని, అతను చెప్పిన మాటలలో వాస్తవాన్ని ధృవీకరిస్తున్నామని, కనుగొన్న ఆధారాలను బట్టి చర్య తీసుకుంటామని గోవా పోలీసు అధికారులు అంటున్నారు. తాను ఎలెనా వనీవాను హత్య చేశానని ఒప్పుకున్న తర్వాత లియోనోవ్ పోలీసులను కోర్గావో గ్రామానికి తీసుకువెళ్లాడు. అక్కడే మరొ క మహిళకు మత్తు మందు ఇచ్చి హత్య చేసినట్టు పేర్కొన్నాడు. జనవరి 14వ తేదీన గోవాలో పెర్నెమ్ కమ్యూనిటీ సెంటర్‌లో ఓవర్ డోస్‌తో మరణించిన కేసుకు లియోనోవ్ చెప్పిన విషయం సరిపోలుతుందా లేదా అని పోలీసులు నిర్ధారించేందుకు యత్నిస్తున్నారు.

# 'పాక్‌లో నన్ను వేధిస్తున్నారు' మహిళ ఆడియో వైరల్



**ఇస్లామాబాద్:** సర్భజీత్ కౌర్ అనే మహిళ సిక్కుల తీర్థయాత్ర కోసం పాకిస్థాన్‌కు వెళ్లి అక్కడే ఒక పాకిస్థానీని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఈ వ్యవహారం అప్పట్లో సంచలనం సృష్టించింది. అయితే తాజాగా ఆ మహిళ పేరుతో వచ్చిన ఓ ఆడియో టేపుల వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పంజాబ్ రాష్ట్రం కపుర్తలా జిల్లా ఆమ్నీపూర్ గ్రామానికి చెందిన సర్బ్‌జీత్ కౌర్.. సిక్కుల మత గురువు గురునానక్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడానికి గతేడాది నవంబర్‌లో వాఘబార్డర్ మీదుగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించింది. ఆ తీర్థయాత్రకోసం దాదాపు 2 వేల మంది భక్తులు పాకిస్థాన్ వెళ్లగా అందరూ తిరిగి వచ్చారు. అయితే సర్బ్‌జీత్ రాకపోవడంతో వారి కుటుంబసభ్యులు పోలీసులను సంప్రదించగా వారు విచారించారు. అప్పుడు ఆమె అక్కడే నశీర్ హుస్సేన్ అనే వ్యక్తిని వివాహం చేసుకుందని తెలిసింది. దీంతో అందరూ షాక్‌కు గురయ్యారు. తాజాగా ఇప్పుడు ఆమె పేరుతో ఒక ఆడియో టేప్ వైరల్ అవుతోంది.



# గ్రేటర్ హైదరాబాద్



## పద్మశాలీల క్యాలెండర్ ఆవిష్కరణ



**పాపన్నపేట, వుదయం ప్రతినిది :** పాపన్నపేట చేనేత సంఘం వద్ద,ఆదివారం రోజున పద్మశాలీల కులవంశం నూతన క్యాలెండర్ 2026 ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వళ్ళందేశి శ్రీనివాస్, పాపన్నపేట పద్మశాలి కులస్థులు కొదుపాక శివశంకర్, పడిగే కృష్ణ, దాసరి శ్రీనివాస్, బద్దాపురం సంగమేశ్వర్, బీకొండ జోగయ్య, తూర్పు రాములు, పల్లె లక్ష్మణ్,మదనాల అరవింద్, బీకొండ కిరణ్, చామంతుల నాగరాజు,పడిగే శ్రీకాంత్,బద్దాపురం రాజు, పల్లె సాయి కిరణ్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాలు



**నాగర్ కర్నూల్, వుదయం ప్రతినిధి:** జిల్లాలోని బిజినేపల్లిమండలంలోని పాలెంలోని అలువేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి యేట మాఘ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈఏడాది జనవరి 20 నుంచి జనవరి 27వ తేది వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి ఆదివారం తెలిపారు. మొదటి రోజు జనవరి 20న స్వామి వారికి అభిషేకం. కోయిల్ అళ్వార్ తిరుమంజనం, యాగశాల ప్రవేశం, రక్షాబంధనం, హంసవాహన సేవ, రెండవ రోజు 21న నిత్యారాధన, బలిహరణం, ధ్వజారోహణం గరుడ పొంగలి నివేదన, సంతానం లేని వారికీ ప్రసాద వితరణ, హనుమంత వాహన సేవ, నివేదన, పాలెం పూర్వ విద్యార్థుల సేవా సమితి, చైతన్య కల్చరల్ క్లబ్ అధ్వర్యంలో మండల స్థాయి భాగవత పద్య పఠన పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 22న నిత్య పూజ కార్యక్రమాలు, ప్రబంధ పారాయణం, లక్ష పుష్పార్చన, విద్యార్థులకు వేంకటేశ్వర స్వామి సుప్రభాత పోటీలు, గరుడ వాహన సేవ, 23న అలమేలు మంగా సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, గజ వాహన సేవ, 24న వేంకటేశ్వర స్వామి భజన మండలిచే జిల్లా స్థాయి భజన పోటీలు, హోమం, పల్లకి సేవ, 25న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, రథ హోమం, రథమునకు కుంభము, రథోత్సవం (తేరు), 26న ఉద్దాల మహోత్సవం ఆరంభం, బలహరణ. అశ్వవాహన సేవ, జనవరి 27న పూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజా అవరోహణం. పుష్పయాగు, శేషవాహన సేవ, పవళింపు సేవ, పండిత సన్మానం. ఉత్సవ పరిసమాప్తితో బ్రహ్మోత్సవాలు ముగించనున్నట్లు తెలిపారు.

## సగర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**గద్వాల , వుదయం ప్రతినిది :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం లోని గట్టు మండల కేంద్రంలో జిల్లా సగర సంఘం 2026 క్యాలెండర్ ను ఆదివారం రోజున గట్టు గ్రామ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి స్వగృహం నందు నూతన క్యాలెండర్ 2026 ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు యు. సత్యనారాయణ జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిమ్మప్ప ప్రధాన కార్యదర్శి చిన్న రాములు రిటైర్డ్ హెడ్మాస్టర్ యూసీ గోవిందప్ప క్లాస్ వన్ కాంట్రాక్టర్ యు. కృష్ణమూర్తి జక్కిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకటేష్ గట్టు సగర సంగం అధ్యక్షులు శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పర్యటన



**నాగర్‌కర్నూల్, వుదయం ప్రతినిధి:** ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో పాల్గొననున్నారు.రూ.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని మున్సిపాలిటీలలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.00 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నాగర్‌కర్నూలు చేరుకుంటారని తెలిపారు. నాగర్‌కర్నూలు పట్టణంలోని యెండబెట్ల వద్ద కేసరి సముద్రం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి,ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, నాగర్‌కర్నూలు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు (రూ.20 కోట్ల విలువైన)శంకుస్థాపనలు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నాగర్‌కర్నూలు నుండి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం చేసి సాయంత్రం 4.00 గంటలకు అక్కడికి చేరుకుంటారని పేర్కొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**నారాయణపేట టౌన్ , వుదయం ప్రతి నిధి :** యుగ పురుషుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో టీడీపీ నాయకులు ఆదివారం ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత కే.ఓం ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ యుగాలుగా తెలుగు జాతి, తెలుగు బాషా ఉన్నంత కాలం ఎన్టీ ఆర్ పేరు ప్రతిష్ట చరిత్ర పుటల్లో నిలిచి పోతుందని పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీ ఆర్ 30వర్ధంతిని ఆపార్టీ రాష్ట్ర నాయకులు ఓంప్రకాశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చౌక్ బజార్ సత్యనారాయణ చౌరస్తా లో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. అనంతరం ఆయన ఆత్మ శాంతికి 2నిమీషాలు మౌనం పాటించి జిల్లా హాస్పిటల్ లో రోగులతోపాటు పేదలకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం ఓం ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతు ఎన్టీ ఆర్ ముఖ్య మంత్రి హయాంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందించాలనే తపనతో 2రూపాయలకు కిలో బియ్యం తోపాటు కుడు గూడు గుడ్డ అందించిన మహోన్నత ముఖ్యమంత్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాఘవ చౌదరి, గోపాల్ యాదవ్, వెంకయ్య యాదవ్,భీమన్న ముదిరాజ్, వడ్డె నారాయణ,వీరన్నగౌడ్,భోజప్పగౌడ్,వీరన్న మేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు



**నారాయణపేట , వుదయం ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా భారీ బహిరంగ సభకు ఆ పార్టీ నాయకులు ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. సంతోష్ పార్టీ ఎర్రజెండా ఊపి ప్రారంభించా ప్రారంభించారు. ఎస్ .సంతోష్ మాట్లాడుతూ జనవరి 18 తారీఖున ఖమ్మంలో జరిగేటటు వంటి పార్టీ సిపిఐ 100 ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాటాల నిర్వహిస్తూ, పేద బడుగు బలహీనవర్గాల, కార్మిక కర్షకుల కొరకు వారి సమస్యల కొరకు నిరంతరం పోరాటం ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. దేశంలో మొట్ట మొదటిసారిగా వందల ఇరవై ఐదు డిసెంబర్ 26 న పుట్టిన సిపిఐ పార్టీ, భూమి కోసం వెట్టిచాకి విముక్తి కోసం, దున్నేవానికి భూమి అని నినాదంతో నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, డి చేన్నయ్య, కొడంగల్ నియోజకవర్గ నాయకులు మూతుల రాజు,దౌల్తాబాద్ మండల సహాయ కార్యదర్శి ఎండి ముస్తఫా,సిపిఐ మాజీ సర్పంచ్ నీటూరు సున్నపు, వెంకటప్ప,మద్దూర్ మండల కార్యదర్శి వెంకటేష్, సహాయ కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**నాగర్ కర్నూల్, వుదయం ప్రతినిధి:** జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వ్యవసాయ కళాశాల ముందున్న హనుమాన్ దేవాలయంలో మౌని అమావాస్య సందర్భంగా ఆదివారంనాడు హనుమాన్ దేవాలయ కమిటీ మరియు సభ్యులు భక్తుల సమక్షంలో హనుమాన్ భక్తుడు ఆర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రకృతిలో వెలిసిన బిల్వం, జమ్మి, జిల్లేడు, వేప, ఉసిరి, రాగి, మల్లె ,తులసి మొక్కలకు మిగతా ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే శాస్త్రోక్తంగా ప్రకృతి పూజలు నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తే అన్ని శుభాలు జరుగుతాయని అన్నారు.ప్రకృతి లో మొక్క లేదా వృక్షాలలో సర్వదేవతలు ఇమిడి ఉన్నారని అన్నారు.అనంతరం పరమశివునికి పంచామృత విశేష ద్రవ్య అభిషేకాలు గురుస్వామి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఆదివారము ప్రకృతి మొక్కలకు పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఖానాపూర్ ఇంద్ర వెంకట్ రాములు భక్తులకు అన్నప్రసాద పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పూజారి సురేష్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు శేఖర్, వినయ్, యశోద, కృష్ణవేణి ,నందకిషోర్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ హితానికి యజ్ఞం చేయాలి

**గద్వాల , వుదయం ప్రతినిధి :** డిసిసిబీ మాజీ డైరెక్టర్, నర్వ పీఏసిఎస్ మాజీ చైర్మన్ చుక్క లింగా రెడ్డి వర్ధంతి వేడుకలు ఆదివారం అమరచింత మండలం నంది మల్ల ఎక్స్ రోడ్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల చేత గద్వాల ఆర్య సమాజం సభ్యులు ఆధ్వర్యంలో దేవ యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యజ్ఞాన్ని ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిలో ఆచరించినట్లయితే శారీరక , మానసిక, ఆర్థిక సమస్యలు దూరమై మనిషి శాంతియుతంగా జీవిస్తాడని తెలిపారు. శరీరంలో ఓపిక ఉన్నప్పుడే భగవంతుని అనుగ్రహం పొందాలని అన్నారు. నేడు శరీరంలో ఓపిక ఉన్నప్పుడే సంపాదించుకోవాలన్న ఆలోచన ప్రజల్లో ఉండటం బాధాకరమని అన్నారు. ఈసంపాదన జీవితాన్ని సార్ధకత చేయదని వివరించారు. ప్రతివ్యక్తి ధ్యానం, యజ్ఞం, తపస్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామి కోనేరు శుభ్రం చేసిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



**నారాయణపేట టౌన్, వుదయం ప్రతినిధి :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎక్లాస్పూర్ గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్పస్వామి) జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల ఫిబ్రవరి 1 వ తేదీ న స్వామివారి రథోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యం కొరకు ఆదివారం ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు శ్రమదానం చేసి స్వామి వారి కోనేరు ను శుభ్రం చేశారు. భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి తర్వాత ఎంతో భక్తిశ్రద్ధలతో కోనేరులో స్నానం చేయడం అనాదికాలం నుండి వస్తున్నసాంప్రదాయ ఆచారం.కనుక భక్తుల కోసం గ్రామం లోని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్తలు ప్రతి సంవత్సరం రథము మాదిరిగానే కోనేరు లో ఉన్నటువంటి కంప చెట్లను, బురదను, పిచ్చి మొక్కలను, తొలగించి శుభ్రము చేసి భక్తులు స్నానాలు చేయుటకు సౌకర్యాన్ని కల్పించారు.ఈ స్వామి వారి కార్యక్రమంలో దాదాపు 80 మంది స్వయం సేవకులు పాల్గొనడం జరిగింది. ఆదేవిధంగా గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, ఉప్ప రమేష్ వార్డు మెంబర్,అక్బర్ మెంబర్ రామకృష్ణారెడ్డి, సంఘ పెద్దలు వేమూల మధుసూదన్ రెడ్డి, పిల్లి వెంకటేష్, కమ్మరి అంజ పూజారు వెంకటేష్, దేశాయి హరికృష్ణ, , దేశాయి జనదీశ్వర్, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామ యువకులు, స్వయంసేవకులు పాల్గొని ఇట్టి శ్రమదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీ రామారావు సేవలు చిరస్మరణీయం



తెలుగు ప్రజలకు దేవుడు ఎలా ఉంటాడో తెలియదు.. కానీ తెలుగు తెరకు నిజమైన దేవుడు వారి దృష్టిలో ఒక్క ఎన్టీ రామారావు మాత్రమే.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.. రాజకీయ నాయకుడుగా కూడా జనం మెచ్చిన అద్భుతమైన నేత ఎన్టీఆర్ అని ప్రశంసించారు.. పట్టణ శివారులోని బివి రావు నగర్ లో కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు జయంతి వేడుకలలో భాగంగా ఆయనకు నివాళులు అర్పించడంతోపాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సినీతెరపై ఎలాంటి పాత్రలోనైనా ఇమిడిపోయే అద్భుతమైన నటుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు, పట్టుదల, క్రమశిక్షణ, నిజాయితీ నేటికీ నేతలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఆయన చేసిన ఎన్నో కార్యక్రమాల వల్లనే బలహీనవర్గాలు ఈరోజు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ప్రశంసించారు. బీసీల రాజకీయ సామాజిక ఎదుగుదల ఆయనతో పాటే మొదలైందని అన్నారు. ఆదర్శప్రాయుడుగా ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉంటారని ప్రశంసించారు.

**సీసీ రోడ్డు ప్రారంభం..**

పట్టణ పరిధిలోని బివి రావు నగర్ లో సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌల్ట్రీ ఫారాల ద్వారా ఉపాధి పొందుతున్న ఇక్కడి రైతులకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగునూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చేగోరి రాఘవేందర్ రెడ్డి, అందేమోహన్, బాలరాజ్, కృష్ణారెడ్డి, గడ్డమీద రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**యువకుల రక్తదానం..**

ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 35 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం అంటే మనిషికి ప్రాణం పోయడమేనని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కమ్మ సమైక్య వేదిక సభ్యులు అభినందనీయులని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. కమ్మ సమైక్యవేదిక అధ్యక్షులు మనవ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకటనారాయణ, కోశాధికారి కాప్రా వెంకటేశ్వరరావు, మదమంచి ఆనందరావు, కాపారామారావు, వైకుంఠ సాంబశివరావు, పాములపాటి మల్లికార్జునరావు, మక్కపాటి మల్లేశ్వరరావు, సింగారావు, కాటూరి సీతారామారావు, కిలారు కుప్పు స్వామి, ధనాల బాలయ్య చౌదరి, అమర్నాథ్, బండ్ల శివ నాగమల్లేశ్వరరావు, నువ్వుల శ్రీనివాసరావు, నంబూరి ప్రసాద్, మండవ విజయ్, హనుమంతరావు, కూకట్ల శివ నాగేశ్వరరావు, బండారి సతీష్, మండవ వెంకటరమణ, నాగరాజు, వైకుంఠ మధు, కోపా కోటేశ్వరరావు, ఈదర సత్యనారాయణ, వైకుంఠ శరత్ బాబు, బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి , వు దయం ప్రతినిధి:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు మైసిగండి, కర్తాల్, ఆమనగల్, వెల్దండ, మండలాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం ముందు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బస్సు రామకృష్ణలు ఎమ్మెల్యేకు గజమాలవేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా తయారు చేసిన కేకు ను ఎమ్మెల్యే చేత కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని హెల్త్ క్యాంపు నిర్వహించారు అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు తదుపరి కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే కసిరెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికి క్రేన్ ద్వారా గజమాల వేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, మోతిలాల్ నాయక్, గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉచిత హోమియోపతి వైద్య శిబిరం విజయవంతం




**నారాయణపేట టౌన్ , వుదయం ప్రతిని ధి :** విశ్వ మానవతా సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా యోగ సమితి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సౌజన్యంతో ఆదివారం నారాయణపేట సిటిజెన్ క్లబ్ యోగా సెంటర్ ఆవరణలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి హోమియోపతి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపకులు శ్రీ అల్లూరి శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యోగ సమితి అధ్యక్షులు సురేష్‌కుమార్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, విశ్వ మానవతా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కొత్త కోట వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**కుత్బుల్లాపూర్, వుదయం ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్, ప్రగతి నగర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, కోలన్ వీరేందర్ రెడ్డి, విజయలక్ష్మి, రాఘవేంద్ర రావు అభిమానులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్పెద్ది రెడ్డి సుజాత, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సాంబా శివారెడ్డి, మేకల మధుసూదన్, బొబ్బ శ్రీనివాస్, జలగం చంద్రయ్య, ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

### ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ రాజు



**కుత్బుల్లాపూర్, వుదయం ప్రతినిధి:** చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమన్వయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై ఎన్నికల్లో పాటించవలసిన వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికై పనిచేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని, అబద్ధపు హామీలతో గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన తీరును ప్రజలు గుర్తించారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పాక్స్ డైరెక్టర్లు, పార్టీ మున్సిపాలిటి డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE**
**CITY CIVIL COURTS, AT HYDERABAD**

**O.S. No. 5371 OF 2025**

**BETWEEN:**
Sri. SUDARSANA KUMAR KONALA & OTHERS
PLAINTIFFS
AND
THE TAHSILDAR, KHAIRATABAD MANDAL & OTHERS
DEFENDANTS

To
ALL CONCERNED

Please take notice that the above mentioned plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of deceased **Smt. KALYANI VELPULA**, against The **Tahsildar, Khairatabad Mandal, Hyderabad**, and All Concerned. The above matter is posted on **03-02-2026** for calling objection from concern person/s and their written statements if any, hence the concern person/s if any are hereby required to appear before the Hon'ble court on **03-02-2026 at 10.30 A.M**. either in person or through an Advocate, duly instructed by you concern failing which the matter will be decided exparte.

**By order of the court**

Sd/-
**B. RATHNAKAR RAO**
**ADVOCATE**
24-22, SIVAPURI, MALKAJGIRI
HYDERABAD-500 047
Ph. No. 9247483014

# ఉష
## ఉదయం సాహిత్యం

### నీలోని నువ్వు

కొన్నిసార్లు నీకు తెలుసు, నువ్వు అడుగు వేస్తున్నది ఊబిలో అని. కానీ మనసు ఇచ్చే మాయా సంకేతాలు నిన్ను లోపలికి లాగేస్తుంటాయి. ఆ ఊబిలో కూరుకుపోయినప్పుడు కలిగే వేదనను భరించలేక, నిజాన్ని ఒప్పుకోలేక నిన్ను నువ్వు కాపాడుకోవడానికి పక్కవారిపై నిందలు వేస్తుంటావు. ఇది నీ బలహీనత కాదు, నీలోని మనిషి పడే సంఘర్షణ.

ప్రేమలో పడటం అంటే అది ఒక పునర్జన్మ వంటిది. అక్షరాలు కవిత్వమై మెరవడం, మట్టి వాసనతో వసంతం వికసించడం... ఇవన్నీ హృదయం చేసే ఉత్సవాలు. కొన్ని భావాలు మాటల్లో చెప్పలేని మధురానుభూతిని మిగిలిస్తుంటాయి. తూర్పున ఉదయించే సూర్యుడిలా, హృదయం ప్రతిసారీ కొత్త ఆశతో పుష్పిస్తూనే ఉంటుంది.



కందిమళ్ల లక్ష్మి
9849368808

# పెద్దాయనతో 'ఉప్మా'నందం

## ఆర్వాచీన సత్యనాథుడు

మహాకవి విశ్వనాథ సత్యనారాయణ గారితో నాకు ఓ మధురమైన స్మృతి ఉంది!
"చెలియలికట్ట" నవల వారిదగ్గర దొరుకుతుందేమోనని 1975 చివర్లో వారి ఇంటికి వెళ్ళాను!
పైనుంచి కిందికి, నా టక్ అదీ చూసి, ఓ చిరునవ్వు నవ్వి, "స్ఫురద్రూపివోయ్" అన్నారు.
నేనేమో ఇలా మోడర్న్ గా ఉన్నాను, ఎలాంటి ట్రీట్మెంట్ ఎదురౌతుందో ఏమో అనుకొంటూ మనసులోపల కొంచెం బితుకు బితుకుమంటూ ఉంటే భయం భయంగా లోపలికి



వెళ్ళాను. సాదరంగా లోపలికి ఆహ్వానించారు.
"లోయోలైట్ వి కదా!" అంటూ నాతో impeccable diction లో ఇంగ్లీష్ లో మాట్లాడారు! నాకు పరమాశ్చర్యం కలిగింది, ఇంగ్లీష్ పై ఇంత ప్రభుత్వమా అని!
పైకే అనేశాను.
"ఒక భాషపైన మాస్టరీ ఉంటే మిగతా వాటిపైనా వస్తుంది" అన్నారు నవ్వుతూ!
అక్కడితో ఆగకుండా,
"హిందీలో కూడా మాట్లాదూకుందాం ఏమిటి?!" అన్నారు.
" చిన్నపిల్లల్లో ఉండే కవ్వింపు కనిపించింది ఆ ముఖంలో! నిజం చెప్పొద్దూ! అది ఆముఖమే అనిపించింది ఆ క్షణం నాకు.
"నేను సెకండ్ లాంగ్వేజ్ గా హిందీ చదువుకోలేదు, తెలుగు, సంస్కృతం చదువుకున్నాను మాస్టారు" అన్నాను, వినయంగా.
షేక్ హ్యాండ్ ఇచ్చారు!
వారిలో ఉన్న అర్వాచీన పోకడలు నాకొక్కడికే దర్శనమిచ్చాయా అని ఎంతో అబ్బురపడ్డాను.
"ఏమన్నా తిన్నావా? నాకు ఆకలిగా ఉంది.... ఏమోయ్ ఏమన్నా చేసిపెడతావా మాయిద్దరికి?" అని లోపలికి కేక వేశారు.
"అలాగే"
ఒక స్త్రీ గొంతు వినిపించింది!
అది కొంచెం యువ స్వరమే అనిపించింది!
"ఏమిటో ఆలోచిస్తున్నావ్!?" అన్నారు, ఆరాగా చూస్తూ.
అందులో చిలిపితనం తొంగి చూసింది.
"సరే, కొంచెం ఉండు" అంటూ లోపలికి వెళ్ళి పుస్తకం తెచ్చి శుభాశీస్సులతో అని రాసి పూర్తిపేరు సంతకం చేసి ఇచ్చారు.
ఫ్రెష్ అప్ అయి వచ్చారు.
మొహంలోకి చూస్తూ వినమ్రంగా పుచ్చుకొని, గుండెలకు హత్తుకొని ఆయన సంతకం వైపు చూస్తూ పేజీలు తిప్పుతున్నాను.
"పుస్తకం తర్వాతయినా చదవవచ్చు"
అన్నారు! ఏదైనా మాట్లాడమన్నట్టు!
నాకేం మాట్లాడాలో అర్థం కాలేదు. ఒప్పేసుకున్నాను.
"పోనీ ఇజ్రాయెల్ దుందుడుకుతనం గురించి మాట్లాడుకుందామా?"
అడిగారు.
నేను అయోమయంగా చూశాను, ఈ పెద్దాయన జికె తో కూడా దాడి చేస్తాడా? అని అప్రతిభుడిని కావడం చూసి,
"తెలుగు చదువుతుంటే ఏమిటి? అన్నిట్లో ప్రతిభ కనబరిచేలా ఉండాలి" అన్నారు కళ్ళెగరేస్తూ!
పొడవాటి మొహం ఇంకా పొడవుగా అగుపించింది! తగ్గకూడదు అనే ధైర్యం నాలో ప్రవేశించి, "నేను లయోలాలో స్టూడెంట్స్ యూనియన్ లిటరరీ అండ్ కల్చరల్ అసోసియేషన్ సెక్రెటరీ గా డిబేటర్స్ క్లబ్ ను కూడా నిర్వహించాను" అన్నాను.
"ఇంప్రెస్డ్" అన్నారు ముక్తసరిగా, హాల్లోనుంచి లోపలికి చూస్తూ!
పాపం ఆకలివేస్తున్నది అనుకుంటాను అనిపించింది.
అప్పుడు పొట్ట సవరదీసుకుంటూ, "అన్నట్టు ఎలావున్నాడు మా జోగారావ్"
అడిగారు, సంభాషణ కొనసాగిస్తూ!
ఈ లోపల పొగలుకక్కే జీడిపప్పు ఉప్మా వచ్చింది.
ఒక మధ్యవయసులోకి ప్రవేశిస్తున్న ఊరిమనిషి తెచ్చి ఇద్దరికీ ఇచ్చాడు. తింటున్నంతసేపూ
ఇద్దరం ఏమీ మాట్లాడుకోలేదు.
తర్వాత,
"శనగన తో పెద్దగా మాటలుండవ్. ఎలావున్నాడు?
" కొత్తలోకం" రాస్తున్నాడటగా!" అడిగారు. శనగన అంటే మా గురువుగారు శనగన
నరసింహ స్వామిగారు. నా దస్తూరితో ఫెయిర్ కాపీ వారి ఇంట్లోనే వారాంతాల్లో తయారు చేయడంలో తోడ్పడుతున్నట్టు చెప్పాను. తర్వాత ఆ మాటా ఈ మాటా మాట్లాడి
వంగి కాళ్లకు నమస్కరిస్తోంటే,
"టక్ చేసుకొని టిప్ టాప్ గా ఉన్న నీ షోకుకు ఇది సరిపడదు" అని జోక్ చేస్తూనే
"చిరంజీవ" అని ఆశీర్వదించారు.
ఇంతటి అదృష్టం నాకు తెలిసి, నా మిత్రులెవ్వరికీ పట్టలేదు, నాకు తప్ప! అదీ చాలా అరుదైన అదృష్టం!
అదీ ఆయనతో కలిసి అల్పాహారం చేసి, పిసరంత చేదు (స్ట్రాంగ్) కాఫీ కూడా సేవించే అదృష్టమైతే అంత చిన్న వయసువాళ్లలో (అప్పుడు నా వయసు 19 +) ఇంకెవరికీ దక్కివుండే అవకాశం లేదు అనుకుంటాను. ఫుల్ హ్యాపీస్ ఫరెవర్ అనుకుంటాను, ఆ అనుభవం స్మృతిపథంలో మెదిలినప్పుడల్లా! నాకే జ్ఞాపకాలూ, నా మనస్సులో ఇంత లైవ్లీ గా రికార్డ్ కాలేదు అనడం అతిశయోక్తి కాదు! గ్రేట్ పర్సనాలిటీ!



విజయ్ జి సారథి
7090970339

# హరిత బుగ్గల మీద హైకుహూలు



నాలుగు వందల యేళ్ళ పైబడి చరిత్ర కల జపనీయ హైకూ తెలుగు నేలమీద కాలిడి రెండు దశాబ్దాలు కావొస్తోంది. మార్చి1990లో "ఆంధ్రభూమి" పత్రికలో శ్రీ గాలి నాసరరెడ్డి గారి హైకూలతో తెలుగువారికి పరిచయం అయిన ఈ హైకూలు తెలుగు కవుల్ని అచిరకాలంలోనే ఆకట్టుకున్నాయి. రూపంలో ప్రపంచంలోనే అతి చిన్న కవితా ప్రక్రియ కావడంతో ఎంతోమంది కవులు ఇబ్బడిముబ్బడిగా హైకూలు వ్రాశారు. పత్రికలూ ప్రోత్సాహించాయి. అయితే, చాలామంది తెలుగు హైకు మూల తత్త్వం ఆకళింపు చేసుకోక కృత్రిమ భావావేశంతో హైకుల్ని సృష్టించడానికి ప్రయత్నించారు. తదాత్మ్య భావనలో నుంచి హైకు చెప్పడం అలవాటు కాక అభాసుపాలయ్యారు. దీనివల్ల హైకు ఆంధ్రరాష్ట్రంలో ఎంతగా విస్తరించిందో..అంతకు మించి విమర్శలకు గురయ్యింది. హైకుని, దాని వెనుకున్న ఇంద్రియ చేతనత్వాన్ని, ధ్యాన స్థితిని, ప్రాకృతిక తత్త్వ ఏకత్వస్థితిని ఎంతమంది తెలుగు హైకు కవులు అందుకున్నారన్నది ప్రశ్నార్థకమైతే, ఎంతమంది తెలుగు విమర్శకులు 'నాలుగాకులు' ఎక్కువగా ఈ స్థితిని అవగాహన చేసుకున్నారన్నది ఇంకా పెద్ద ప్రశ్న. ఇస్మాయిల్ గారు,గాలి నాసరరెడ్డి గారు, డా.అద్దేపల్లి రామమోహనరావు గారు,పెన్నా శివరామకృష్ణ గారు,డా.రెంటాల శ్రీవెంకటేశ్వర రావు గారు, మాకినీడి సూర్యభాస్కర్,లలితానంద్ గారు, బి.వి.వి.ప్రసాద్ గారు మొదలగు వారు హైకు గురించి కొన్ని వ్యాసాలు, పీఠికలు వ్రాసి హైకు పట్ల అవగాహన కలిగించేందుకు కృషి చేసారు. అయినా ఆ తర్వాత వెలువడిన హైకుల్ని గమనిస్తే తెలుగు హైకు కవులు ఆ వ్యాసాలు, పీఠికల నుంచి సక్రమమైన, సమగ్రమైన, సరళమైన రీతిలో అవగాహన పొందలేకపోయారని అర్థం అవుతుంది. కొంత వరకు పొందినా ఆ అవగాహనతో మెరుగైన హైకులు వ్రాయలేకపోయారు.హైకుకు వస్తు,రూప పరిమితులుండటం,తాత్త్విక గాఢతను జోడించి చెప్పవలసి రావడంతో.. చాలామంది తెలుగు హైకు కవులు కలం కదపలేకపోయారు.ఒక వేళ కదిలినా అవి పేలవంగా వుండి తేలిపోతూ వుండడంతో ఎక్కువ మంది కవులు తేలికగా వుండే ఇతర ప్రక్రియలోకి జారుకున్నారు. దీనికి కారణమేమంటే– హైకును గురించిన సర్వసమగ్రమైన విషయాల్ని,అది ప్రతిపాదిస్తున్న అంశాల్నీ సంపూర్ణంగా హృదయంలోకి తీసుకోకపోవడం.. అందులో పూర్తిగా లీనం కాకపోవడం..!
అయితే– ఒక మంచి హైకు వ్రాయడానికి ఏం సాధన చేయాలి ? వేటిని ఆకళింపు చేసుకోవాలి? ఏమి స్వీకరించాలి? వేటిని పరిత్యజించాలి? చూద్దాం..!

1. హైకు రూపసారాల్లోనే కాక నిర్మాణంలో కూడా కొన్ని నియమాలు వున్నాయి.అందులో మొదటిది
మూడు పాదాలు : జపనీయభాషలో ఏకపంక్తిగా వున్న హైకు..19వ శతాబ్దం ఆరంభం నుండి ఇతర దేశాల్లోనూ వ్యాప్తి చెందడం ప్రారంభించింది. ఆయా దేశాల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేర్పులకు గురయిన హైకు జపనీయ భాషలోని విరామ పదాలు, విభజన పదము (కిరెజి) ఆధారంగా మూడు పాదాలుగా అవతరించింది. అలాగే మూడు పాదాలు రెండు యూనిట్లుగా ఏర్పడింది. "మూడు పాదాల విభజనలో హేతుబద్ధత ఏది వున్నట్లు కనిపించదు" అని ఒక విమర్శకుడు అన్నాడు గానీ, హైకు అభివ్యక్తిని బట్టి పాద విభజన, నిర్మాణశైలిబట్టి విరామపదము(కిరెజి) మొదటి పాదాంతానికిగానీ, రెండవ పాదాంతానికి గానీ జరుగుతుంది. కవి అందించే హైకులో పాదవిభజన,విరామ పదాన్నిబట్టి కూడా హైకు దృశ్యావిష్కరణలో మార్పు లుండొచ్చు.అంటే హైకుని చదివినప్పుడు పఠిత తన మనసులో ఒక్కో పాదానికి ఒక్కో దర్శన భంగిమలో పదచిత్రాన్ని అనుభూతమవచ్చు.

సుదూర పర్వతాలు– ప్రతిఫలించాయి, తూనీగ కంట్లో – ఇస్సా
మొదటి పాదంలో పర్వతాలు సుదూరంగా (Long distance image) వున్నాయి. కానీ, తూనీగ కంట్లో (Zoomed in close-up).ఈ హైకులో ఇస్సా Long-Medium-close వంటి వివిధ భంగిమలలో దృశ్యానుభూతిని ఆవిష్కరించాడు.చివరి పాదాంతంలో జ్ఞాన సంచయాన్ని కలిగించే పాదం వాడినట్టు అర్థమవుతుంది. అన్ని హైకులలో ఈ వరుస వుండనవసరం లేదు గానీ, దూరం నుంచి దగ్గరగా ( Distance to close view ) కదిలే దృశ్యాలు మనసులో గాఢంగా ముద్ర వేస్తాయి.తద్వారా హైకు మనసులో పదచిత్రాన్ని పదిలం చేస్తుంది.

చావు ఇంట్లో అంతా బావురుమంటున్నారు– పసిది ఆడుకుంటోంది. – జి.రాజశేఖర్
చలిరాత్రి కీచురాళ్ల చప్పుడు– నిశ్శబ్దం మరీ వినిపిస్తోంది -- డా.ఎన్.శైలజ
ఈ రెండు హైకుల్లో విరామ పదం ( కిరెజి ) రెండో పాదం చివరికి చేరి,హైకు తాత్త్వికతను ప్రతిధ్వనిస్తున్నాయి.

2. హైకు మూడు పాదాలు 5-7-5 మాత్రా ఛందస్సులో వుండాలి. 5-7-5 మాత్రా ఛందస్సు విషయంలో భిన్నాభిప్రాయాలు వున్నాయి.5-7-5 నియమాన్ని పాటించకపోతే హైకుకు, త్రిపదకు లేదా మూడు పాదాల్లో రాసే కవితలకు తేడా ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంగా ప్రముఖ హైకు కవయిత్రి Jane Reichhold ఇలా అంటున్నారు..
" The culprit is the difference between the two languages using the common word 'Haiku'.For the Japanese writer of haiku, the rule of using five or seven sound units in a phrase works perfectly and has for over four hundred years.The problem is that there are several difference in our language that prevent us, English and other European languages, from following their rule for our Haiku.The first conflict is the fact that a Japanese sound unit what is being counted on their fingers as the Haiku is read, is must shorter than when written or spoken than most of our syllabus. In Japanese, each vowel is counted as a unit. Sometime the vowel will stands alone and other times it is combined with one or two consonants."
దీర్ఘాక్షరాలు లేని, బహువచనాలు లేని, ఏక వర్ణ పదాలైన జపాన్ భాష వర్ణమాలకు; సంయుక్తసక్షరాలు, ఉభయాక్షరాలు,బహువర్ణ పదాలతో, అక్షరాలే మాత్రలు ( Sound units )గా ఏర్పడి వున్న తెలుగు వర్ణమాలకు అసలు పొంతన లేదు." 17 వర్ణాల నియమం తెలుగులో పాటించడం అసాధ్యం. జపనీయ భాషలో ఏకవర్ణ పదాలెక్కువ. తెలుగులో బహువర్ణ పదాలు జాస్తి. కనుక జపనీయ భాషను అనుకరించడం తెలివి తక్కువ" అన్నారు ఇస్మాయిల్. జపనీయులు పదిహేడు మాత్రలు చెప్పగలిగితే, ఆంగ్లంలో 13 లేదా 14 మాత్రలలోనే హైకు చెప్పగలుగుతారు. మొదట్లో 5-7-5 నియమాన్ని పాటించిన గాలి నాసరరెడ్డి గారు ఆ తర్వాత ఈ నియమాన్ని పక్కన పెట్టి హైకులు రాస్తున్నారు. ఇస్మాయిల్ గారు మొదటి నుండి ఈ నియమాన్ని పాటించలేదు. చాలామంది హైకు కవులు నియమం కోసమే 5-7-5 మాత్రల నిర్మాణంలో వ్రాసినా, అవి ఎక్కువగా కృతకంగా వున్నాయని చెప్పక తప్పదు. హైకు intuitive గా 5-7-5 నిర్మాణంలో వస్తే మంచిదే..!కానీ, నియమం కోసమని హైకు మౌలిక అంశాలైన సరళ పద ప్రయోగాన్ని, తాత్త్విక అనుభూతిని బలి పెట్టకూడదు కదా! అసంబద్ధ సంయుక్తాక్షరాల్ని హైకులో వాడడం వల్ల ప్రశాంతంగా వున్న సరస్సును కలిచినట్టు అవుతుంది. ప్రాచీన జపనీయ సాహిత్యాన్ని చూసినా, భారతీయ హైకుల్ని గమనించినా, ఒక మాత్ర ఎక్కువయినా, తక్కువయినా పెద్దగా పట్టించుకోలేదని అర్థం అవుతుంది. ఇంగ్లీషు, యురోపియన్, ఆసియా భాషల్లోనూ 5-7-5 హైకు ఛత్రాన్ని నిర్బంధంగా ఆచరించినట్లు కనపడదు.
Simply Haiku, World Haiku Review,May fly,Tiny Words వంటి అనేక హైకు e- magazines లోనూ ఈ నియమాన్ని విధిగా పాటించడం లేదు.హైకు అంటే కేవలం 5-7-5 అనుకునేవారు, హైకు లోని మిగతా అన్ని ముఖ్యాంశాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. 5-7-5 నియమం పాటిస్తూ వ్రాసిన తెలుగు హైకులలో మచ్చుకు రెండు :
కడలి హోరు – దూరంగా గగనంలో తారల మౌనం -- గాలి నాసరరెడ్డి
వర్షారంభము – మొన్నటి గొంగళులు రెక్కలిప్పాయి --- డా.తలతోటి పృథ్వీరాజ్

3. హైకు మూడు పాదాలుగా, రెండు విభాగాలుగా వుంటుంది కదా! ఒకటి సందర్భం లేదా సంఘటన లేదా దృశ్యం అయితే, రెండోది ఆ సందర్భం,సంఘటన, దృశ్యం నుండి ఉద్భవించే జ్ఞాన సంచయం.దీనికి ఉదాహరణగా ఈ హైకులు తీసుకోవచ్చు.
రాలిన పువ్వు కొమ్మను చేరుకుంది – ఓహ్..సీతాకోక. --- మొరిటకె
కాల్లడానికి కుప్పవేసిన చిరుపొదలు – చిగురించనారంభించాయి. --- బొంచో

4. జపనీయ హైకులలో సాంప్రదాయిక విధిగా, ఖచ్చితంగా పాటించే మరో నియమం – కాలాన్ని లేదా ఋతువును సూచించే పదం ( కిగొ ). కానీ హైకు సమాంతర రూపమైన సెన్ – ర్యూ ( వ్యంగ హైకు ) లో కిగొను విధిగా పాటించలేదు. నేటి ఆధునిక హైకు కవులు కూడా దీనిని విధిగా పాటించడం లేదు. తెలుగు హైకు విషయానికి వస్తే తెలుగు హైకు కవులు ఎక్కువ శాతం దీన్ని అర్థం చేసుకున్నట్టే కనపడుతుంది.
శీతాకాలం– పచ్చిక నిండా మంచుగూళ్లు -- రత్నమాల యడవల్లి
శిశిరం– చెట్టుకు ఆకుల్లేవు బదులుగా పక్షులు --- కె.రామచంద్రారెడ్డి
కిగొ ను నేరుగా కాకుండా అన్యాపదేశంగా కూడా చెప్పొచ్చు.
అర్థరాత్రి వేళ– కప్పల నిశ్శబ్దానికి హఠాత్తుగా మెలకువొచ్చింది. -- ఇస్మాయిల్
అరుదుగా కనిపించే కోయిల – ఇవాళ రెండుసార్లు వచ్చింది. – -- కితొ
కప్పలు వర్షాకాలానికి, కోయిల వసంత ఋతువుకి ప్రతీకలని మనకు తెలిసిందే.

5. హైకు చదువుకుంటూ పోయే వాక్యంలా వుండకూడదు. విభజన పదము ( కిరెజి ) వుండాలి.
ఈ నత్త చనిపోయేలోగా తన గమ్యం చేరుతుందా..? -- డా.రెంటాల
ఉదయాన్ని సృష్టించడానికి ఆకాశం ఎన్ని కవితలు రాస్తుందో --- ఇస్మాయిల్

6. హైకు కవి తన మనసులో కలిగిన ఇంద్రియ సంవేదనలను పాఠకుని మనసులో కూడా రేకెత్తించాలి. ఆ దృశ్యాన్ని పదాలతో బొమ్మ కట్టాలి. అప్పుడు ఆ హైకు చదివిన పఠిత మనసులో అదే దృశ్యానుభూతి కలుగుతుంది.
రంగురంగుల సీతాకోకలు ఎగురుతున్నాయి– ఒకే రంగు నీడతో -- మాకినీడి సూర్యభాస్కర్
వాటి నీడనే నిలుచుంటాయి చెట్లు – మిట్ట మధ్యాహ్నం --- డా.తలతోటి పృథ్వీరాజ్
సీతాకోక చిలుకలతో పాటు ఎగురుతూ పోతున్న నీడలు మన కళ్లలో మదలకపోతే పైన మొదటి హైకు విఫలమైనట్టే..! పదాల కుంచెలతో మనసు కాన్వాసు మీద దృశ్యాన్ని చిత్రిస్తాడు హైకు కవి.

7. కళ్ల ముందు జరుగుతున్న దృశ్యాన్ని సరళంగా, పదచిత్రంగా అనువదిస్తే అది హైకు అవుతుంది.లేదంటే గతంలో జరిగి, ఇప్పటికీ జరుగుతున్నదన్నా అయి వుండాలి. భూత, భవిష్యత్ కాలాల కంటే వర్తమాన కాలంలో, అదీ తక్షణం జరుగుతున్న విషయాలకే హైకు ప్రాధాన్యం. " నిన్న, రేపుల గురించిన ఆలోచనల్లో చిక్కుకుపోవడం కన్నా ఈ రోజు గురించి ఆలోచించు.ఈ రోజులోనే జీవించు. నువ్వెక్కడున్నా, ఏం చేస్తున్నా, నీ చుట్టూ ఈ క్షణాన లయిస్తూ వున్న అందమైన విషయాలు అన్నింటినీ అనుభూతిస్తూ..ఆనందిస్తూ వుండు. ఈ క్షణంలో జీవించు. చేతిలో వున్న ఈ క్షణమే శాశ్వతం."అంటుంది జెన్ బౌద్ధం.
కప్ప అరుపుల మధ్య తప్పించుకు తిరుగుతోంది – మిణుగురు – గోపిరెడ్డి రామకృష్ణారావు
తన దారిలో పరిమళం పంచుతూ – పూలకుర్రాడు – మంత్రి కృష్ణమోహన్

8.హైకు ఊహల్లోంచి పుట్టదు.మన దైనందిన జీవితంలో మనకు ఎదురయ్యే, అనుభవమయ్యే చిన్న చిన్న దృశ్యశకలాల నుంచి పుడుతుంది. హైకు కల్పనా జగత్తు కాదు.వాస్తవ చిత్రణ.అయితే హైకు పఠిత ఊహాలోక ద్వారాలు తెరుస్తుంది. అందుకే
" Haiku is not a creation, but an invention" అంటారు.
పర్వత ప్రయాణం – ప్రతి మలుపుకీ కాస్తంత ఏకాంతం. --- బి.వి.వి.ప్రసాద్
పాముని నేనూ నన్నదీ ఏం చేయలేదు – ఎటోళ్లం అటు. --- డా. తలతోటి పృథ్వీరాజ్

9. హైకు సున్నితమైన భావ స్పందనల, అనుభూతి ప్రకంపనల ద్వారా ఏర్పడే చైతన్యం లోంచి పుడుతుంది. ఈ చైతన్యానికి అంతరాయాన్ని కలిగించే పదబంధాలు, అలంకారాలు, సంస్కృత సమాసములు, వర్ణనలు, పదాడంబరాలకు హైకులో స్థానం లేదు. సరళంగా, సంక్షిప్తంగా వ్యక్తమయ్యే హైకు మోతాదు మించిన కవిత్వాన్ని భరించలేదు.
తెల్ల కాగితం చూస్తే జాలి – కవిత్వమెక్కుతుందో కిరాణాలిస్టెక్కుతుందో --- ఇస్మాయిల్
వానదెబ్బకు నినాదాలు కరిగిపోయాయి – గోడ మిగిలింది. – --- డా.పెన్నా శివరామకృష్ణ

10. హైకు కవి ప్రమేయం హైకులో అతి తక్కువగా వుంటుంది. వైయక్తిక, ఆత్మాశ్రయతను వీలైనంతగా పరిహరించాలి. హైకు కవికి ప్రకృతి పట్ల అనంతమైన ప్రేమ వుంటుంది. అదే సమయంలో ' ప్రతిదీ నశ్వరమ 'న్న స్పృహ వుంటుంది. హైకు కవి అంతర్ముఖీనమై, అసంగత్వ స్థితిలో జాగరూకుడై వుంటాడు. హైకు కవి తన స్వీయానుభవాన్ని వ్యక్తం చేస్తాడు.కానీ, తాను దర్శించే,అనుభవించే ప్రతి విషయం నుండి తనను తాను విడదీసికొని, నిరాపేక్షగా వ్యాఖ్యానించవలసి వుంటుంది. Attachment with detachment సాధన చేయవలసి వుంటుంది. కానీ,నేటి సంక్లిష్ట జీవన పరిస్థితులలో సగటు మనిషి జీవన మూలాలు అన్నీ తెగిపోయి, కులవృత్తులు ధ్వంసమయి పోతున్న ఈ ప్రపంచీకరణ దుమారంలో హైకు కవి అనివార్యంగా ఈ అసంగత్వ స్థితి నుండి బయటకు వచ్చి తన ఆవేదనలని, తన మూలాల అస్తిత్వ పోరాటాల్ని పలకాల్సి వస్తుంది. ఇలాంటి సందర్భాల్లో జపనీయులు సమర్థవంతంగా హైకులు వ్రాసారు. రెండో ప్రపంచ యుద్ధం వ్యతిరేకంగా హిరోషిమా – నాగసాకి నగరాలపై అణు బాంబుల దాడిని నిరసిస్తూ అక్కడి హైకు కవులు అనేక అద్భుత హైకులు వ్రాసారు. సామాజిక వైరుధ్యాలను, వేదనలని ప్రతిఫలించడానికి హైకుకు సమాంతరంగా ' సెన్-ర్యూ ' ను కూడా డా.తలతోటి పృథ్వీరాజ్, పి.శ్రీనివాస్ గౌడ్, బొబ్బిలి జోసఫ్,మాధవీ సనారా,బొల్లిముంత వెంకట రమణారావు, జి.రాజశేఖర్ లాంటి కవులు రాస్తున్నారు.

11.ఇదివరకే చెప్పినట్లు హైకు సృష్టి కాదు. హైకుని వాస్తవిక ప్రకృతిలో మనం కనుగొంటాం.' హైకు క్షణం ' మనకు ఎదురయినపుడు – ఆ దృశ్యంలో మనం అదృశ్యమయినపుడు, ఐక్యమైనపుడు, లీనమైనపుడు మన కళ్లు ' ఆహా ' అన్నట్టు ఆశ్చర్యానందాలతో తెరుచుకుంటాయి. హృదయం ప్రఫుల్లితమై రసావిష్కరణ జరుగుతుంది. ఇంద్రియ నాడులు చైతన్యంతో కంపిస్తాయి.అనిర్వచనీయమైన అనుభూతి, అమూర్తమైన భావతరంగాలతో మనసు పులకిస్తుంది. ఎవరితోనైనా ఈ అద్భుతమైన క్షణం పంచుకోవాలని అనిపిస్తుంది. ప్రకృతికి సర్వదా కృతజ్ఞతలు చెప్పాలనిపిస్తుంది.



పి.శ్రీనివాస్ గౌడ్
99494 29449

## తడలు

1) మబ్బులు నిండు చూలాళ్లు
సెలకల్ల ప్రసవిస్తయి
ఫలాలుగా ఏరుకుంటమ్

2) వాన వాసన
సెల్క అదను వాసన
ఎడ్ల మెడ గంటలకు ఎలా తెలుస్తదో
కాడి పక్కన గన గనమంటయి

3) విత్తనం దుక్కిల వేసి
తనూ అందుల మునుగుతడు
అది మారాకు వేస్తే పైకి లేస్తడు

4) చమట నింపి వరి లుంగలు పంచిన
పాటను నింపి పోసపోసగా నాటిన్ను
నెలలు నిండి
ఎవరికి ఏమిస్తయో?

5) నాగటి సాల్లల్ల అంటిన భూసుగంధం

ఇప్పటికీ కలం సిరా అదే

6) వాన తన చినుకుకు తానే జడిసి
మబ్బు కిందికి పోతున్నది
మబ్బు చాటు నుంచి
బయట పడడానికి ఎండ భయపడు
తున్నది
ఆకుల గుబురుల నుంచి
బయలు పడడానికి చలి వణుకుతున్నది
రైతు మాత్రం అనాచ్ఛాదితంగా
తన ధర్మంలో తాను ఉంటడు త్రికాలమై

7) కంకి మీద పొడిచిన పొద్దు
పొద్దంతా కంటితో సావాసం చేసింది.
అతని కనురెప్పలను శాశ్వతంగా
మూసేసింది,
రాత్రి కురిసిన రాతి వాన



సుంకిరెడ్డి
నారాయణరెడ్డి
9885682572
<sunare1954@gmail.com>

## హద్దులు మీరిన విధ్వంసం

" నువ్వు చెయ్యగలిగినది మాత్రమే చేస్తూండటం ఆపి, నువ్వు నిజంగా చెయ్యాలనుకున్నది ఎప్పుడు చేస్తావు?"
ఈ ప్రశ్న ఎందరు వేసుకుంటారో తెలియదు కానీ, ఇది ఎదురయిన వాళ్ళ జీవితం అర్థవంతమవుతుంది. అందుకు చక్కని ఉదాహరణ ఆరతీ కుమార్ రావ్. తన లోపలి అన్వేషణ, అశాంతి నిర్దేశించిన పని కోసం భద్రమైన కార్పొరేట్ జీవితాన్ని వదిలి ఎడారుల్లోకి, నదీ తీరాల్లోకి బయల్దేరింది ఆమె. అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని స్వయంగా చూసి, వెల్లడించే ప్రయత్నంలో ఆమె రాసిన అతి విలువైన డాక్యుమెంట్, " మార్జిన్ లాండ్స్".
ఈ పుస్తకం మనల్ని ఒక కొత్త ఆవరణం లోకి ప్రవేశపెడుతుంది. అద్భుతమైన వ్యక్తులను, ఎన్నడూ చూసివుండని సంస్కృతిని మనకు పరిచయం చేస్తుంది.

★ ★ ★

నాగరికుల దృష్టిలో ఎడారులంటే ఉత్తి ఊసరక్షేత్రాలు కదా! అక్కడ వందలాది సంవత్సరాలుగా నీటిని నిలవచేసుకున్న ఊటబావులు ఉంటాయని మనకు తెలుసా?
అక్కడి జనం గొర్రెల పోషణతో, వ్యవసాయంతో స్వయం సమృద్ధమైన ఒక జీవన విధానాన్ని రూపొందించుకున్నారని విన్నామా?
అక్కడి సమాజంలోనూ కులం ఉంది. కానీ కుల వివక్షకు తావులేని వనరుల పంపిణీ అమలవుతుందని వినటం ఎంత ఆశ్చర్యకరం!

★ ★ ★

తీవ్రమైన నిరాశలో మునిగిన మనుషుల్లో జీవితేచ్ఛను నింపాలంటే మార్పు వైపుకు నడిచే దారి చూపాలే తప్ప, " వాళ్ళ పని నేను చెయ్యడం వల్ల నిలబడదు. లోపల్నించి రావాలి. ఏదైనా సాధించాలంటే ఉచితాలు, సహాయాలు తీసుకునే పద్ధతి మారాలి", అనే ఛత్తర్ సింగ్ ఈ పుస్తకంలో ఎదురవుతాడు. ఆయన ఒక గొర్రెలకాపరి అని తెలిశాక, అసలైన తాత్వికత పుట్టేది జీవితానుభవాల్లోంచి మాత్రమేనని మనకు చక్కగా బోధపడుతుంది.
అందుకే, ఆయన వంటి వారిని " పర్యావరణ వేత్తలు", " శాస్త్రజ్ఞులు" , అని వినమ్రంగా పేర్కొంటారు ఆరతీ కుమార్ రావ్.

★ ★ ★





వివిధ రుతువుల్లో కనబడే మేఘాలనూ, వేర్వేరు స్థాయిల్లో కురిసే వర్షధారలనూ దేనికదిగా గుర్తించి వాటికి ముద్దుపేర్లు పెట్టుకుంటారట ఎడారి వాసులు. ఎంత సౌందర్యదృష్టి! అరుదుగా లభించేది ఎప్పుడూ అపురూపంగానే ఉంటుందని ఆరతితోబాటు మనకూ ఎరుకలోకి వస్తుంది ఇది వింటుంటే. లేహ్ ప్రాంతంలో నదులు గడ్డగట్టే కాలంలో మంచు స్థూపాలను రూపొందించి, జనానికి తాగునీటినీ, వ్యవసాయాన్నీ అందించిన శాస్త్రవేత్త, సోనమ్ వాంగ్ చుక్ కు ప్రజలపై ఎంత ప్రేమ ఉండాలి!

★ ★ ★

ఒకే వస్తువుకు ఒకవైపున సాంస్కృతికంగా పవిత్రతను ఆపాదిస్తూ, మరోవైపున నిస్సంకోచంగా దాన్ని కలుషితం చెయ్యగల వైరుధ్యం ఎలా సాధ్య పడుతుందో తెలుసుకోవాలంటే గంగానది విషాద చరిత్రను చదవాల్సిందే.

★ ★ ★

ముందుచూపు లేని అభివృద్ధి ప్రణాళికలు, జీవావరణంపై అవగాహన లోపించిన ప్రాజెక్టులు, గనుల తవ్వకాలు ఎంతటి విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయో, ప్రజల జీవితాలను ఎంత కాలుష్యంలోకి నెడుతున్నాయో గొప్ప బాధ్యతతో రికార్డు చేశారు ఆరతీ రావ్. పర్యావరణ పరిరక్షణ రంగంలో సుదీర్ఘమైన అనుభవమున్న తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి అనువాదం ఈ పుస్తకానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. ఆయన రాసిన ముందుమాట దానికదే ఒక విలువైన చేర్పు. భవిష్యత్తులో భారతదేశంలో ఏర్పడబోతున్న పర్యావరణ ప్రమాదాలను ఎదుర్కోటానికి సన్నద్ధం కావాలంటే ముందుగా దానిపై లోతైన అవగాహనను పొందాలి. అందుకోసం చదివి తీరాల్సిన పుస్తకం " చెరిగిపోతున్న చివరి సరిహద్దులు".
"ఛాయ" ప్రచురణలో వెలువడిన ఈ పుస్తకాన్ని chaayabooks.com నుండి పొందవచ్చు.



ఎస్ కాత్యాయని
6303805727
s.kathyayani1@gmail.com



# జాతీయం-అంతర్జాతీయం



## ఆపరేషన్ పాపారావు?

### టార్గెట్ మావోయిస్ట్ అగ్రనేత



ఆపరేషన్ పాపారావు..? మావోయిస్టు నేత పాపారావును లక్ష్యంగా చేసుకుని జరిగిన ఆపరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ అటవీ ప్రాంతంలో 'మావోయిస్ట్ అగ్రనేత పాపారావు' లక్ష్యంగా భారీ ఆపరేషన్ జరుగుతోంది. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ లీడర్ పాపారావుపై పోలీసుల పంజా! ఎన్నో ఏళ్లుగా పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్న పాపారావు చుట్టూ ఉచ్చు బిగుసుకుందా? 'ఆపరేషన్ పాపారావు' వెనుక అసలు కథ ఏంటి..? దీనికి సంబంధించిన కీలక విషయాలు ఈ వీడియోలో చూడండి.

## అజెండా లేనందువల్లే

### కాంగ్రెస్‌పై ప్రధాని విమర్శలు



కాంగ్రెస్ ప్రతికూల రాజకీయాలను దేశ ప్రజలు తిరస్కరిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ వ్యాప్తంగా భాజపాకు ప్రజల్లో మద్దతు పెరుగుతోందన్నారు. ప్రజల మొదటి ఎంపికగా తమ పార్టీ మారిందన్నారు. ఓటర్లు సుపరిపాలన, అభివృద్ధిని కోరుకుంటున్నారని.. బిహార్ ఎన్నికలు, తిరువనంతపురం, ముంబయి స్థానిక ఎన్నికల్లో ఈ విషయం స్పష్టమయ్యిందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మోదీ పర్యటించారు. కలియాబోర్ ప్రాంతంలో నిర్వహించిన సభలో మాట్లాడారు.
"దేశాన్ని ఎన్నో ఏళ్లు పాలించినప్పటికీ కాంగ్రెస్‌కు అభివృద్ధి అజెండా లేదు. అందువల్లే ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది. చొరబాటుదారుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం ఎన్నో ఏళ్లు కాంగ్రెస్ అస్సాంలో వారికి ఆశ్రయమిచ్చింది. ఆ పార్టీ హయాంలో పెద్ద మొత్తంలో చొరబాటుదారులు రాష్ట్రంలోకి వచ్చారు. కాంగ్రెస్ పెంచి, పోషించిన అక్రమ వలసదారులు ప్రజల భూములు ఆక్రమించుకుంటున్నారు. వారి సంస్కృతిపై దాడి చేస్తున్నారు. దీని వల్ల అస్సాం ప్రజల అస్తిత్వం ప్రమాదంలో పడింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం రాష్ట్రంలో ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మరిన్ని చర్యలు తీసుకుంటాం" అని మోదీ పేర్కొన్నారు.

## నా భార్య అలాంటిది అందుకే చంపేశా

### హత్య చేసి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన భర్త



యూపీలోని కాన్పూర్ లో దారుణం జరిగింది. అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఓ భర్త భార్యను హత్య చేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. వివరాల్లోకి వెళితే.. ఫతేపూర్ జిల్లాలోని మోహన్ పూర్ గ్రామానికి చెందిన సచిన్ శ్వేత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్న ఈ జంట కాన్పూర్ లోని ఓ అద్దె ఇంట్లో నివసిస్తోంది. సచిన్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా శ్వేత ఇంట్లోనే ఉంటుంది. అయితే భర్త వేరేవాళ్లతో అక్రమసంబంధం పెట్టుకుంది అనే అనుమానం రావడంతో సచిన్ ఆమెను హత్య చేశాడు. అనంతరం దుప్పటిలో డెడ్ బాడీని చుట్టు నాలుగు గంటల పాటు నగరంలోనే తిరిగాడు. చివరికి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు.
తన భార్య ఇంటికి దగ్గరగా నివసిస్తున్న విద్యార్థులతో అక్రమ సంబంధం పెట్టుకుందని నిందితుడు పోలీసుల ఎదుట చెప్పుకొచ్చాడు. ఆమె ఖాతాలోకి డబ్బులు వస్తున్నాయని అవి ఎక్కడ నుండి వచ్చాయని అడిగితే మా అమ్మమ్మ పంపిందని అబద్దాలు చెబుతుందన్నాడు. అంతే కాకుండా ఓ రోజు తాను ఇంటికి రావడంలేదని చెప్పగా ఆమె మరో వ్యక్తిని ఇంటికి పిలిచిందని ఇద్దరూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారని చెప్పాడు. ఈ విషయంలో భార్యతో గొడవ జరగ్గా చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నాడు. పోలీసులు వచ్చి కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం కూడా తన భార్య వేరే వ్యక్తితో ఉంటానని బెదిరింపులకు పాల్పడిందన్నాడు. ఆ కోపంలో ఆమెను హత్య చేశానని మొదట పారిపోవాలని అనుకున్నా భయంతో పోలీస్ స్టేషన్‌కు వచ్చానన్నాడు. ప్రస్తుతం నిందితుడి వీడియో వైరల్ అవుతోంది.

## చైనా, రష్యాలు పండగ చేసుకుంటున్నాయి

### ట్రంప్ సుంకాలపై ఈయూ ఖండన



గ్రీన్‌లాండ్ విషయంలో తమ విధానాన్ని వ్యతిరేకిస్తున్న 8 ఐరోపా దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీన్ని ఐరోపా దేశాలు తీవ్రంగా ఖండించాయి. తప్పుడు చర్యగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ స్పందిస్తూ.. ట్రంప్ నిర్ణయం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. మరోవైపు.. అమెరికా తీరుకు వ్యతిరేకంగా గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లలో వేలాది మంది నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.
"నాటో సభ్యదేశాలుగా గ్రీన్‌లాండ్ భద్రత కోసం చర్యలు తీసుకుంటే.. సుంకాలు విధిస్తామని హెచ్చరించడం పూర్తిగా తప్పు. ఈ విషయాన్ని నేరుగా అమెరికా యంత్రాంగంతో తేల్చుకుంటాం" అని కీర్ స్టార్మర్ అన్నారు. "సుంకాల బెదిరింపులు ఆమోదయోగ్యం కాదు. ఎటువంటి బెదిరింపులకు లొంగేది లేదు" అని మెక్రాన్ వ్యాఖ్యానించారు. "చైనా, రష్యా పండగ చేసుకుంటున్నాయి. మిత్రదేశాల మధ్య విభేదాల వల్ల ప్రయోజనం పొందేది ఆ దేశాలే" నని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ పేర్కొన్నారు. తమను బ్లాక్‌మెయిల్ చేయలేరంటూ స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాన్ని కాపాడుకునే విషయంలో ఈయూ ఎల్లప్పుడూ దృఢంగా ఉంటుందని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా అన్నారు. ట్రంప్ ప్రకటన ఆశ్చర్యకరమని డెన్మార్క్ విదేశాంగ మంత్రి లార్స్ లోకే రాస్‌ముస్సేన్ తెలిపారు.
తమ దేశ భద్రత విషయంలో గ్రీన్‌లాండ్ ఎంతో ముఖ్యమని, దాన్ని స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఈ ప్రాంతం డెన్మార్క్ నియంత్రణలో ఉంది. ఈ నేపథ్యంలో ఐరోపా దేశాలు డెన్మార్క్‌కు మద్దతుగా నిలిచాయి. గ్రీన్‌లాండ్ భద్రత 'నాటో' ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, బ్రిటన్‌లు అక్కడికి బలగాలను తరలించాయి. ఈ పరిణామాల నడుమే డెన్మార్క్‌తోపాటు ఈ ఏడు దేశాలపై ట్రంప్ 10 శాతం అదనపు సుంకం ప్రకటించారు.

## భారత్ విశ్వగురువుగా నిలవాలంటే ధర్మమే మార్గం

**ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్**



భారత్ 'విశ్వగురువు'గా నిలవాలంటే ధర్మమే మార్గమని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ (RSS Chief Mohan Bhagwat) చెప్పుకొచ్చారు. ఈ రోజు ఉదయం ముంబైలో జరిగిన 'విహార్ సేవక్ ఊర్జా మిలన్'లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ధర్మం అనేది మనందరినీ నడిపించే చోదక శక్తి అని, ధర్మం అనే 'వాహనం'లో ప్రయాణిస్తే మనకు ఎన్నటికీ 'ప్రమాదం' జరగదని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. ఈ విశ్వమంతా ధర్మంపైనే ఆధారపడి నడుస్తుంది.. ఒక రాజ్యం లౌకిక రాజ్యం గా ఉండవచ్చు కానీ, ఏ జీవి లేదా నిర్జీవ వస్తువు ధర్మం లేకుండా మనుగడ సాగించలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రవహించడం నీటి ధర్మం అయినట్లే, ప్రతిదానికీ ఒక ధర్మం ఉంటుందని, ఆధ్యాత్మిక జ్ఞానం లోపించిన ప్రస్తుత ప్రపంచానికి ధర్మం ద్వారానే భారత్ 'విశ్వగురువు'గా దిశానిర్దేశం చేయగలదని ఆయన వెల్లడించారు.
సమాజంలో సాధువుల గౌరవ మర్యాదలను కాపాడటం మనందరి బాధ్యత అని భాగవత్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాధువుల పట్ల గౌరవం కారణంగానే స్వయంగా ప్రధానమంత్రి కూడా వారికి 'కాదు' అని చెప్పడానికి సంకోచిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. మనం చేసేది దైవకార్యమని గుర్తుంచుకోవాలని, అయితే మనం దేవుళ్లం కాదనే స్పృహతో సేవ చేయాలని ఆయన స్వయంసేవకులకు సూచించారు. సనాతన ధర్మం, ఆధ్యాత్మికతతోనే భారతదేశం తన ఉనికిని చాటుకుంటూ ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తుందని మోహన్ భాగవత్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఆఫ్రికా దక్షిణ దేశాల్లో కుండపోత వర్షాలు

### 100 మందికి పైగా మృతి



**కొమాజీ:** ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలోని మొజాంబిక్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా దేశాలలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 100 మందికి పైగా మృతి చెందారు. లక్షల మంది నిరాశ్రయులయ్యారు. రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా వర్షాలు కురవొచ్చన్న వాతావరణ శాఖ హెచ్చరికలు వారిని మరింతగా కలవరపెడుతున్నాయి. మొజాంబిక్‌లో వర్షాలు, వరదల కారణంగా 2 లక్షల మందికి పైగా ప్రభావితులయ్యారు. వేల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. జింబాబ్వేలో వర్షాల వల్ల 70 మంది మరణించగా.. 1000కి పైగా ఇళ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి. పాఠశాలలు, రోడ్లు, వంతెనలు దెబ్బ తిన్నాయి. దక్షిణ ఆఫ్రికాలో మృతుల సంఖ్య 30 చేరింది. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. హెలికాప్టర్లను రంగంలోకి దించి, బాధితుల్ని రక్షిస్తున్నారు.
ప్రఖ్యాత క్రుగార్ నేషనల్ పార్క్‌ను కూడా ఈ వరదలు ప్రభావితం చేశాయి. అందులో చిక్కుకున్న 600 మంది పర్యాటకులు, పార్కు సిబ్బందిని సహాయక బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. లా నినా వల్ల వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల ఆఫ్రికాలోని ఏడు దేశాలను వర్షాలు ముంచెత్తుతున్నాయని అమెరికా వాతావరణ హెచ్చరికల వ్యవస్థ తెలిపింది.

## ఇండిగో విమాన సర్వీసుల అంతరాయంపై డీజీసీఏ కీలక ఆదేశాలు



గత ఏడాది డిసెంబర్ మొదటి వారంలో ఇండిగో విమాన సర్వీసుల్లో తలెత్తిన భారీ అంతరాయంపై భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను అందుకున్నట్లు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ (ఇండిగో) బోర్డు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. నియంత్రణ సంస్థ సూచించిన నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, సంబంధిత అంశాలపై త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని సంస్థ చైర్మన్, డైరెక్టర్ల బోర్డు ఈ సందర్భంగా వాటాదారులకు, ప్రయాణికులకు హామీ ఇచ్చారు. సర్వీసుల వైఫల్యానికి దారితీసిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తమ అంతర్గత వ్యవస్థల సామర్థ్యాన్ని, పటిష్టతను పెంచేందుకు సమగ్ర సమీక్షను ఇప్పటికే ప్రారంభించినట్లు ఇండిగో పేర్కొంది. సుమారు 19 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన తమ సంస్థ, ఈ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పటిష్టంగా ఎదగాలని భావిస్తోంది. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా మార్చడంలో తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని యాజమాన్యం ఈ సందర్భంగా తమ ప్రకటనలో స్పష్టం చేసింది.

## ట్రంప్ ఓ నేరస్థుడు ఖమేనీ స్పష్టీకరణ



**దుబాయ్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఓ నేరస్థుడని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ధ్వజమెత్తారు. ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలకు ఆయన మద్దతిస్తున్నారని విమర్శించారు. దేశంలో వేల మంది చనిపోవడానికి ఆందోళనకారులే కారణమని ఆరోపించారు. ప్రభుత్వ టీవీ ఛానల్‌ద్వారా శనివారం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ తిరుగుబాటుకు అమెరికా అధ్యక్షుడు స్వయంగా ఆజ్యం పోశారు. విద్రోహ శక్తులకు మద్దతిచ్చారు. సైనికపరంగా సాయం చేస్తామని ప్రకటించారు. తద్వారా ఇరాన్‌పై రాజకీయంగా, ఆర్థికంగా పెత్తనం చేయాలని చూశారు. అందుకే ఆయనను నేరస్థుడిగా చూస్తున్నాం. అనేక మంది మరణానికి, విధ్వంసానికి ఆయన కారకుడు. ఇరాన్‌కు వ్యతిరేకంగా ఆయన వ్యవహరించారు. ఆందోళనకారులు అమెరికా కాలికింద చెప్పుల్లాంటివారు. వారు మసీదులను, విద్యా సంస్థలను ధ్వంసం చేశారు. ప్రజలను ఇబ్బందిపెడుతూ వేల మంది మరణానికి కారకులయ్యారు' అని ఖమేనీ ధ్వజమెత్తారు. మరోవైపు తన వ్యాఖ్యల ద్వారా ఆందోళనల్లో వేల మంది మరణించిన విషయాన్ని ఆయన అంగీకరించారు. విదేశాల నుంచి అందిన ఆయుధాలతో ఆందోళనకారులు విధ్వంసానికి పాల్పడ్డారని ఖమేనీ ఆరోపించారు. అయితే ఏ దేశాల నుంచి వచ్చాయనే వివరాలను వెల్లడించలేదు.

**ఆందోళనకారులను వదలిపెట్టం**

'మేమేమీ ప్రణాళిక రచించుకోలేదు. దేశాన్ని యుద్ధం దిశగా తీసుకెళ్లబోం. అయితే దేశంలోని విధ్వంసక శక్తులను వదిలిపెట్టం. అధికారులు వారి కేసులను పరిశీలిస్తున్నారు. దేశంలోని వీరికంటే విదేశీ విధ్వంసకారులే అత్యంత ప్రమాదకరంగా ఉన్నారు' అని ఖమేనీ స్పష్టం చేశారు. ఇరాన్‌పై సానుకూల స్వరంతో ట్రంప్ మాట్లాడిన మరుసటి రోజే ఆయనపై ఖమేనీ విరుచుకుపడటం గమనార్హం. 800 మందికి విధించిన మరణ శిక్షలను ఆ దేశం రద్దు చేసిందని శుక్రవారం ట్రంప్ ప్రకటించారు. అంతేకాదు.. ఆ దేశంపై దాడి చేసే ఆలోచన ఇప్పట్లో లేదని వెల్లడించారు. అయితే తాను ఇరాన్‌లోని ఏ నేతతో మాట్లాడిందీ ఆయన వెల్లడించలేదు.

## ఖమేనీ గద్దె దిగాల్సిన సమయం వచ్చింది: ట్రంప్



ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఇరాన్ ప్రజలపై దాడులు జరుగుతున్నాయన్నారు. అక్కడ కొనసాగుతోన్న హింసకు ఖమేనీనే కారణమని ఆరోపించారు. నాయకుడి స్థానంలో ఉన్న ఖమేనీ వేలాది మంది ప్రజలను చంపుతూ.. తన దేశాన్ని తనే నాశనం చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలు ఆయనకు నాయకత్వం కట్టబెట్టింది ఇటువంటి భయాలు, మరణాలు సృష్టించడానికి కాదని అన్నారు. ఇంతమంది ప్రాణాలు తీసిన సుప్రీం లీడర్ ఇరాన్ ను పాలించడానికి అనర్హుడని పేర్కొన్నారు. ఇక ఆయన అధికారం నుంచి దిగిపోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇరాన్‌కు కొత్త నాయకుడిని ఎన్నుకోవాలని ఆ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.
ఇరాన్‌లో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఖమేనీ ఆరోపించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. శనివారం ఖమేనీ మాట్లాడుతూ.. దేశంలో నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్‌ను నేరస్థుడిగా పరిగణిస్తున్నామన్నారు. నిరసనల్లో పాల్గొన్నవారు అమెరికా కోసం పనిచేసిన వారేనని తెలిపారు. ఇరాన్‌ను అణచివేయడం, ఆధిపత్యం చలాయించడమే లక్ష్యంగా ఈ కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు.

**ఆందోళనలు కొనసాగించండి: యువరాజు రెజా పహ్లవి**

ఇరాన్‌లో కొనసాగుతోన్న నిరసనలు మరింత తీవ్రం చేయాలని ప్రవాసంలో తలదాచుకున్న ఆ దేశ యువరాజు రెజా పహ్లవి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలంతా వీధుల్లోకి వచ్చి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయాలన్నారు. ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అండగా ఉంటారని పేర్కొన్నారు. మరోవైపు ఆ దేశంలో కొనసాగుతోన్న హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకు 3వేలకు పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి.

## భారత్ నుంచే అమెరికాకు సంపద



ప్రస్తుతం పాకిస్తాన్ అమెరికా సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంతగా బలపడ్డాయి. డొనాల్డ్ ట్రంప్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో భేటీ అవ్వడం పలుమార్లు ఆ దేశానికి మద్దతుగా మాట్లాడడం జరిగింది. దీంతో భారత్ యూఎస్‌తో కొంత డిస్టెన్స్ పెంచింది. ఈ నేపథ్యంలో అమెరికా రిపబ్లికన్ ఎంపీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు ఇండియాతోనే స్నేహం బాగుంటుందని అక్కడి నుండే భారత్‌కు సంపద, శాంతి లభించాయన్నారు.
భారత్ అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ఆ దేశ రిపబ్లికన్ పార్టీ ఎంపీ మెక్ కార్మిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు పాకిస్థాన్‌తో కంటే భారత్‌తోనే రిలేషన్ బాగుంటుందన్నారు. అమెరికాకు పెట్టుబడులు వచ్చేవి భారత్ నుంచి తప్ప.. పాక్ నుంచి కాదని 'సెంటర్ ఫర్ స్ట్రాటజీస్‌అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్' నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
భారతదేశంలో అత్యధిక ప్రజలు మధ్య తరగతి కుటుంబానికి చెందినవారని ప్రపంచంలోని మిడిల్ క్లాస్ మార్కెట్‌ని భారత్ డామినేట్ చేస్తుందని తెలిపారు. ఇండియాలోని ప్రతిభావంతులైన యువత అమెరికాకు వచ్చి దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నారని మెక్ కార్మిక్ అన్నారు. అయితే ఇటీవల భారత్‌లోని యుఎస్ రాయబారి సైతం భారత్‌కు అనుకూలంగా మాట్లాడారు.

## 'పాక్‌లో నన్ను వేధిస్తున్నారు' మహిళ ఆడియో వైరల్



**ఇస్లామాబాద్:** సర్‌భ్‌జిత్ కౌర్ అనే మహిళ సిక్కుల తీర్థయాత్ర కోసం పాకిస్థాన్‌కు వెళ్లి అక్కడే ఒక పాకిస్థానీని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఈ వ్యవహారం అప్పట్లో సంచలనం సృష్టించింది. అయితే తాజాగా ఆ మహిళ పేరుతో వచ్చిన ఓ ఆడియో టేపుల వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పంజాబ్ రాష్ట్రం కపుర్తలా జిల్లా ఆమీన్పూర్ గ్రామానికి చెందిన సర్‌బ్‌జిత్ కౌర్.. సిక్కుల మత గురువు గురునానక్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడానికి గతేడాది నవంబర్‌లో వాఘబార్డర్ మీదుగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించింది. ఆ తీర్థయాత్రకోసం దాదాపు 2 వేల మంది భక్తులు పాకిస్థాన్ వెళ్లగా అందరూ తిరిగి వచ్చారు. అయితే సర్‌బ్‌జిత్ రాకపోవడంతో వారి కుటుంబసభ్యులు పోలీసులను సంప్రదించగా వారు విచారించారు. అప్పుడు ఆమె అక్కడే నశీర్ హుస్సేన్ అనే వ్యక్తిని వివాహం చేసుకుందని తెలిసింది. దీంతో అందరూ షాక్‌కు గురయ్యారు. తాజాగా ఇప్పుడు ఆమె పేరుతో ఒక ఆడియో టేప్ వైరల్ అవుతోంది.
అందులో అక్కడ తాను అస్సలు బాగాలేనని తాను పెళ్లి చేసుకున్న వ్యక్తితో పాటు అతని కుటుంబం తనను చిత్రహింసలకు గురిచేస్తోందని అన్నట్లు ఉంది. దయచేసి తనను తిరిగి ఇండియా తీసుకెళ్లాలని తన భారత్‌లో ఎటువంటి హాని చేయనని ఆమె అందులో అన్నారు. తన పిల్లలను చూడాలని ఉందని ఎంతో మందికి లక్షల రుపాయలు దానంగా ఇచ్చిన తను ఇప్పుడు డబ్బుల కోసం వేడుకోవాల్సి వస్తోందని ఆడియోలో పేర్కొన్నారు. అయితే ఈ ఆడియో క్లిప్ సర్‌బ్‌జిత్ కౌర్‌కు చెందిందా కాదా అనే విషయం పోలీసులు అధికారికంగా ధృవీకరించలేదు.

## మరో హిందువు దారుణ హత్య

**ఢాకా:** బంగ్లాదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లాలో మరో హిందువు దారుణ హత్య చోటుచేసుకుంది. తన దుకాణంలోని ఉద్యోగికి.. కస్టమర్లకు మధ్య జరుగుతున్న గొడవను ఆపడానికి ప్రయత్నించిన ఒక హిందూ వ్యాపారిని దుండగులు కొట్టి చంపారు. ఈ హత్య అక్కడి మైనారిటీ వర్గాలలో తీవ్ర భయాందోళనలను నింపింది. మృతుడిని 55 ఏళ్ల లిటన్ చంద్ర ఘోష్‌గా గుర్తించారు. ఇతను వైశాఖి పేరుతో స్థానికంగా ఓ స్వీట్ షాపును నడుపుతున్నాడు.

## మౌని అమావాస్య వేళ 3.15 కోట్ల మంది పుణ్యస్నానాలు



మౌని అమావాస్య సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పరిసరాలు భక్తజనంతో సందడిగా మారాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచి త్రివేణి సంగమంలో 3.15 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు అధికారులు వెల్లడించారు. మాఘమేళా పవిత్ర స్నానాల కోసం మొత్తం 12,100 అడుగుల పొడవైన స్నానపు ఘాట్‌లను నిర్మించామని, ప్రజలకు అవసరమైన అన్ని ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సాధారణ, ట్రాఫిక్ పోలీసులతో పాటు ఏదైనా అత్యవసర కేసుల్లో సాయం అందించేందుకు వైద్య నిపుణుల బృందాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. భద్రతా నియమాలు పాటిస్తూ, అధికారులకు సహకరించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు

# లింక్ కాలువ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

- ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ముద్దులపల్లి గ్రామం నుండి వచ్చే జనవరి నాటికి మున్నేరు-పాలేరు లింక్ కాలువ ప్రాజెక్టును పూర్తి చేస్తాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**ఖమ్మం ,వుదయం బ్యూరో**

జనవరి,2027 నాటికి మున్నేరు–పాలేరు లింక్ కాలువ ప్రాజెక్టును పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును ప్రారంభించి మూడు జిల్లాలకు ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్త ఆయకట్టుకు నీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.
ఆదివారం రోజున ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధి లోని మద్దులపల్లి గ్రామంలో 162.54 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మున్నేరు–పాలేరు లింక్ కాలువ పనులకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ వ్యయంతో ఎక్కువ ప్రయోజనం పొందేలా రూపొందించిన ఈ ప్రాజెక్టు ఖమ్మం,మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు వరప్రదాయనిగా మరనుందన్నారు.వరదలు సంభవిస్తున్న సమయంలో వృధాగా సముద్రంలో కలుస్తున్న అదనపు నీటిని 9.6 కిలోమీటర్ల పొడవైన లింక్ కాలువ ద్వారా నేరుగా వరద రూపంలో పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడమే ప్రభుత్వ ముఖ్యోద్దేశమని ఆయన తెలిపారు.అటువంటి ప్రాజెక్టుకు ఈ రోజు శంకుస్థాపన చేయడం చారిత్రక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. అటువంటి ఈ ప్రాజెక్టును నీర్ణిత గడువు జనవరి,2027 నాటికి పూర్తి చేసేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు.167 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు బహుళప్రయోజనాలతో కూడు కున్నదని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలిగిలే దీనిని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఖమ్మం జిల్లాలోని పాలేరు దిగువ భాగంలో ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని 1.38 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి స్థిరీకరణ జరుగుతుందని,సూర్యాపేట జిల్లాలోని ఎగువ భాగంలో ఉన్న మరో 40,000 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.అంతేగాకుండా ఎస్.ఆర్.ఎస్.పి పేజ్–2 బలోపేతం అవ్వడంతో పాటు కాలానుగుణంగా 56000 ఎకరాల నుండి 76000 ఎకరాలకు లబ్ది చేకూరుతుందని ఆయన చెప్పారు.వరద కాలువ ద్వారా నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించడం ద్వారా సీతారామ ఎత్తిపోతల పథకానికి అవుతున్న 120 కోట్ల విద్యుత్ చార్జీల భారం నుండి బయట పడతామన్నారు.అంతేగాకుండా పాలేరు దిగువన ఉన్న ప్రస్తుత హైడల్ ప్రాజెక్ట్ ద్వారా 2 మేఘవాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు.పైగా వరదల సీజన్ లో ఖమ్మం, సూర్యాపేట,మహబూబాబాద్ జిల్లాలో సంభవించే ముప్పు నుండి బయటపడతమని ఆయన చెప్పారు.దీనికి తోడు మిషన్ భగీరదకు సంవత్సరానికి 4.7 టి.యం.సి ల నీటిని తరలించడం ద్వారా ఖమ్మం, మహబూబాద్, సూర్యాపేట జిల్లాలలకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా మెరుగు పడుతుందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 6.8 లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రాజెక్టును పూర్తి చేసేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంచనా వ్యయాన్ని 13000 కోట్ల నుండి 19,000 కోట్లకు సవరించి పనులు వేగవంతం చేయడంతో పాటు ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే 67 టి.యం.సి ల నీటి కేటాయింపును సాధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు పంప్ హౌజ్ లను ప్రారంభించిందని నాలుగో పంప్ హౌజ్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.బి.ఆర్ ఎస్ పాలనలో జరిగిన నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన మండిపడ్డారు.ప్రాజెక్టుల పూర్తికి ప్రజాప్రతినిధులు, ప్రజలు,పార్టీ యంత్రాంగాగాన్ని భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన ఉద్బోధించారు.ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరుల సహకారంతో ఖమ్మం,
మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల రైతాంగం జీవితాల్లో వెలుగులు నింపనున్న మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ ను త్వరితగతిన పూర్తి చేయడమే ప్రభుత్వం ముందున్న కర్తవ్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ధర్మపురిలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి



ఘనంగా నివాళులర్పించిన డా. వుప్పుల రామకిష్టయ్య

**ధర్మపురి, వుదయం:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి ఆరాధ్య దైవం,ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మం త్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్య క్రమం ధర్మపురి పట్టణ కేంద్రంలోని నంది చౌక్ వద్ద ఘనంగా నిర్వహించబడింది
.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొ న్న టీడీపి మండల అధ్యక్షులు డా. వుప్పుల రామకిష్టయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించ దగ్గ గొప్ప నాయకు డు ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు.
పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి,ఎన్టీఆర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు తీర్మాందాస్ శ్రీనివాస్,గుడారపు రాజశేఖర్, వొజ్జల పుల్లయ్య శాస్త్రి, అయ్యోరు శంకరయ్య, జిల్లపెల్లి భీమయ్య,పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి



**సత్తుపల్లి, వుదయం:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని సత్తుపల్లి పట్టణం మెయిన్ రోడ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ప్రజాసేవా తపనను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు చల్లగుళ్ళ కృష్ణయ్య దొడ్డాకుల గోపాలరావు వేంసూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ బంజర సర్పంచ్ రంగారెడ్డి వేంసూర్ సర్పంచ్ ఎండి ఫక్రుద్దీన్ నాగులు మొహమ్మద్ షరీఫ్ తెలుగుదేశం పార్టీ నాయకులు,

పార్టీ అభిమానులు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## సంచార కుటుంబాలకు దుస్తులు పంపిణి



**మధిర, వుదయం :**

మధిర పట్టణంలో ఆదివారం నాడు అజాద్ రోడ్డులో సంఘ సేవకులు లంకా కొండయ్య మానవ సేవే మాధవ సేవ గా భావించి స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టలకేంద్రం ద్వారా వివిధ ప్రాంతాల్లో ఉన్న సంచార కుటుంబాలకు ఉచితంగా పాత బట్టలు పంపిణీ చేసినారు.ఇందులో భాగంగా శివాలయం ప్రాంగణం సమీపములో చింతచెట్టు క్రింద నివసిస్తున్న మక్కపేట జంగాల సహోదరుల కుటుంబాలకు వారికి కావలసిన బట్టలు అందజేసినారు. ఈ బట్టలను మధిర నియోజకవర్గ పరిధిలో ని దాతలు స్వయంగా తెచ్చి కొండయ్య గృహం వద్ద ఇవ్వగా వాటిని సైజులుగా సమకూర్చి పేదలకు,అనారోగ్య బాధితుల కు పంచి పెడుతున్నట్లు కొండయ్య తెలిపినారు.ఈ కార్యక్రమంలో మానవతా దృక్పథంతో పాల్గొని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## దైవాంశ సంభూతుడు యన్ టి ఆర్ దొంతగాని అప్పారావు



**కోదాడ ,వుదయం:**

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దైవాంశ సంభూతుడు అని కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు అన్నారు.ఆదివారం యన్ టి ఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యన్ టి ఆర్ కుల మతాలకు అతీతంగా పాలన చేశారని నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డ మహానాయకుడని కొనియాడారు.

## చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు

12 కేసులు నమోదు
తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్



**అశ్వరావుపేట ,వుదయం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు.
ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు.
ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు.భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు,
గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

## అక్కమ్మ మృతి బాధాకరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కోదాడ ,వుదయం:**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రిటైర్డ్ ప్రొఫెసర్ అక్కమ్మ మృతి బాధాకరమని స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ అక్కమ్మ శనివారం మృతి చెందారు.ఆమె అంత్యక్రియలు ఆదివారం నిర్వహించగా స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధనలో ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ (చిన్ని), పందిరి నాగిరెడ్డి అక్కమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఎస్ఎఫ్–2026 కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఈనెల 19న ప్రారంభానికి సిద్ధమైన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్–2026. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, కొల్లూరు :**

దక్షిణ భారతదేశంలో విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్–2026 కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.ఈనెల 19 నుంచి 23 వరకు రామచంద్రపురం మండలం కొల్లూరు లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఈ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి ఎంపికైన 210 నూతన శాస్త్రీయ ఆవిష్కరణలు ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.బాల శాస్త్రవేత్తలు తమ ప్రతిభను చాటిచెప్పేలా 210 ఎగ్జిబిట్స్, సైన్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు
పేర్కొన్నారు.నూతన ఆలోచనలు, పరిశోధనలతో రూపొందిన ఈఆవిష్కరణలు శాస్త్ర సాంకేతికతకు చేయూతనిస్తూ, విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సైన్స్ ఫెయిర్‌ను జనవరి 19న (సోమవారం) ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులు అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.సైన్స్ ఫెయిర్‌ను పకడ్బందీ ఏర్పాట్లతో, భద్రత, వసతులు, సందర్శకుల సౌకర్యాల పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పించనున్నట్లు వెల్లడించారు. సైన్స్ ఫెయిర్‌నుఅధికారులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు, బాల మేధావులు, శాస్త్ర సాంకేతిక అభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా తిలకించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## చిలుకూరులో అరైవ్ అలైవ్ అవగాహన




**కోదాడ చిలుకూరు ,వుదయం:**

కోదాడ నియోజకవర్గ పరిధి చిలుకూరు పోలీసులు వాహనదారులకు అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై హనుమా నాయక్ మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని అన్నారు.
సెల్ ఫోన్ మాట్లాడుతూ రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదాలభారిన పడి కుటుంబాలకు దూరం కావొద్దన్నారు.

## కోదాడలో షాడో ఎమ్మెల్యేల పాలన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ ,వుదయం:**

కోదాడలో పోలీసుల పహారాలో షాడో ఎమ్మెల్యేల పాలన నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. కోదాడ పట్టణంలో ఆయన ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.
టూరిస్టులాగా వచ్చే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులు అన్ని గద్దె నెక్కిన ఎమ్మెల్యే కనీసం ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు.దళితుడు కర్ల రాజేష్ మృతి చెందితే కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.పోలీసు అధికారులు యూనిఫామ్ వేసుకున్న గుండాలాగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు.మామూళ్ల మత్తులో ఉన్న పోలీస్ అధికారులుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయీమ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు,
సంగిశెట్టి గోపాల్, మాజీ సర్పంచ్ పైడిమరి సత్యబాబు, మాజీ కౌన్సిలర్ మేదరమెట్ల లలిత, పిట్టల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా దినోత్సవ శిబిరం

మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు,అర్హు లకు చికిత్సలు..
డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్..



**నాగర్ కర్నూల్ వుదయం :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఈనెల 20న మంగళవారం నాడు మహిళల ఆరోగ్య దినోత్సవ ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి డిప్యూటీ మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ జిల్లాలోని మహిళలు ఆరోగ్యంగా ఉండుటకు వివిధ ప్రాణాంతక వ్యాధుల భారి నుండి తప్పించుకొనుటకు ముందు జాగ్రత్తగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రి లోని గది నెంబరు 24 లో మంగళ వారం నాడు మధ్యాహ్నం12 గంటల వరకు స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ,డాక్టర్ సుప్రియ వారి వైద్య బృందం ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.రుతుక్రమ సమస్యలు,గర్భాశయ సమస్యలు,గర్భాశయంలో గడ్డలు, ఫైబ్రాయిడ్స్,సిస్టులు, రక్త హీనత, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు.గతంలో ఉన్న రిపోర్టులు,స్కానింగ్, ఇతర చికిత్స రిపోర్టులు, ఆధార్ కార్డు వెంబడి తెచ్చుకోవాలన్నారు.ఆసుపత్రిలో అన్ని రకాల మూత్ర రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు ఆసుపత్రి హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి సెల్ నెంబర్ 9014932408 లో సంప్రదించాలన్నారు.

## హోరాహోరీగా సాగుతున్న పోటీలు!



**దమ్మపేట ,వుదయం:**



దమ్మపేట మండలం గోపాలపురం గ్రామంలో గోపాలపురం, గుర్వాయిగూడెం, జమీదార్ బంజర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు జిల్లాల స్థాయి భారీ వాలీబాల్ టోర్నమెంట్
ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, క్రీడలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు , మాజీ వైస్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ , నియోజకవర్గం నాయకులు కొయ్యల అచ్యుత రావు , పర్వతనేని ప్రసాద్ , సోయం వీరభద్రం , , ధారా రాము , మన్యం అప్పారావు , ఈశ్వరప్రగడ నాగభూషణం మరియు ఇతర ముఖ్య నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్య కుటుంబానికి అండగా స్వర్ణభారతి ట్రస్ట్

పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కోదాడ ,వుదయం:**




ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే పరమావధిగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ తన ఉదారతను చాటుకుంది. ఇటీవల మృతి చెందిన టీ అమ్ముకునే నిరుపేద కుటుంబానికి చెందిన రావికింది సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ట్రస్ట్ సభ్యులు ముందుకొచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక వాసవి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడి కుటుంబానికి 30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖుల సహకారంతో ఈ మొత్తాన్ని సేకరించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఉపాధ్యక్షులు యాదా శ్రీనివాసరావు,యధా సుధాకర్, ట్రస్ట్ సభ్యులు వెంపటి వెంకటరమణ,కొత్తూరి శ్రీనివాసరావు,వంగవేటి రంగారావు ,చిట్టిపోలు నారాయణ ,దేవరశెట్టి శంకర్,బండారు శ్రీనివాసరావు,పైడిమర్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ఎన్టీఆర్ 30 వర్ధంతి



**దమ్మపేట ,వుదయం :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గ 30 వర్ధంతి సందర్భంగా దమ్మపేటలో టిడిపి పార్టీ ఆఫీసు ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, రావు గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు, కె,వి,సత్యనారాయణ, పోతినేని శ్రీ రామ వెంకటరావు,బొల్ల మోహన్ రావు , కొంక శ్రీనివాసరావు, నాయుడు బాబురావు అల్లాడ అప్పారావు, పెరికలపాడు నాయుడు, కిషోర్ కుమార్, మల్లెల గాంధీ, కొండపల్లి కృష్ణమూర్తి, భోగి సత్యం, అబ్బూరి కృష్ణమూర్తి, పైడి వెంకటేశ్వరరావు, చరమల శీను, పర్వతనేని ప్రసాద్, మండలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, బంధం శ్రీను, పారుపల్లి భద్రం,
చింతలపాటి మురళి, కూకలకుంట కోనేశ్వరరావు , సంద్రసుబ్బారావు, సుబ్బారావు, పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

# క్రీడా స్ఫూర్తితో జీవితంలో రాణించాలి

**లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ రమేష్**

**వుదయం, సిద్ధిపేట :**



క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని లక్ష్మీదేవి పల్లి గ్రామ నూతన సర్పంచ్ రమేష్ అన్నారు. శనివారం గ్రామంలో కీర్తిశేషులు పాతూరి రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించిన క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమితో నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో ముందుకు సాగాలని యువకులకు సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్తు సాధించవచ్చని పేర్కొన్నారు.యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. "మత్తు వద్దు - మైదానమే ముద్దు" అనే నినాదాన్ని ప్రతి యువకుడు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామ యువత క్రీడల్లో మరింతగా రాణించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి గ్రామ ప్రతినిధులు, వార్డు మెంబర్లు, యువకులు తదితరులు పాల్గొన్నారు. క్రీడా పోటీలను ఉత్సాహంగా నిర్వహించడంతో గ్రామంలో క్రీడా వాతావరణం నెలకొంది.

# ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు

**మంథని ,వుదయం :**

మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కేవలం దుద్దిళ్ల కుటుంబానికే పరిమితమైందని, ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో అసంపూర్తిగా ఉన్న వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి ఆయన పరిశీలించారు.

హామీలు ఇచ్చి మర్చిపోవడం పరిపాటేఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ 2.0 పథకం కింద విశ్వబ్రాహ్మణవాడ, పోచమ్మవాడ ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టారని గుర్తు చేశారు. 2024 జూలై 15న దీనికి శంఖుస్థాపన చేసిన సమయంలో, ఆరు నెలల్లోనే పూర్తి చేసి నీళ్లు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, కానీ ఏడాదిన్నర గడిచినా నేటికీ నిర్మాణ పనులు పూర్తి కాలేదని ఎద్దేవా చేశారు. శంఖుస్థాపనలు చేసి మర్చిపోవడం ఎమ్మెల్యేకు అలవాటుగా మారిందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనపై విమర్శలు"కాంగ్రెస్ అంటేనే మోసం అని ప్రజలకు అర్థమైతే ఓట్లు పడవనే భయంతో మాయమాటలు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో నోట్ల సంచులతో వచ్చి ప్రజలను మభ్యపెట్టవచ్చనే అహంకారం ఎమ్మెల్యేలో కనిపిస్తోంది" అని మధూకర్ మండిపడ్డారు. కేంద్రం 50 శాతం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వ వాటా అందక కాంట్రాక్టర్‌కు బిల్లులు రావడం లేదని, అందుకే పనులు నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు.పేదల పక్షాన పోరాడుతాంనియోజకవర్గంలోని 80 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల ఆకలి, కన్నీళ్లు చూసిన బిడ్డగా తాను ప్రతి విషయంలోనూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. "బీసీ వాదాన్ని అణచివేసేందుకు జరుగుతున్న కుట్రలను బయటపెడతాం. ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే వాటర్ ట్యాంక్ పూర్తి చేసి నీళ్లు అందించాలి" అని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం





**హనుమకొండ టౌన్, వుదయం:**

హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్‌లో, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇవి. శ్రీనివాస్ రావు 57వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించడంతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. విజయచందర్ రెడ్డి హాజరై పుష్పగుచ్ఛం, షాల్‌తో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇవి. శ్రీనివాస్ రావు తన చిన్ననాటి మిత్రుడని, పట్టుదలతో చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే వ్యక్తిగా తనకున్న గుర్తింపును ప్రశంసించారు.కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలలో జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సేవలందిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ అధ్యక్షురాలు ఓ. లైలా పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తలసీమియా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ఇ.వి. శ్రీనివాస్ రావును అభినందిస్తూ, పేదలకు సేవ చేసే కార్యక్రమాలలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వంటి శుభసందర్భాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించి, రక్తం కొరత లేకుండా చూసి, అవసరమైన వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జీవితకాల సభ్యులు సోదా రామకృష్ణ, బంక సంపత్, బంక సరళ, బొల్లం శివ, మానుపాటి శ్రీను, నేహాల్, రెడ్ క్రాస్ సిబ్బంది, అధిక సంఖ్యలో స్నేహితులు, ఆప్తులు, అభిమానులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# శివశక్తుల కోలాహలం

# డప్పుల మోతతో మార్మోగిన కొమురవెల్లి

**వుదయం , సిద్దిపేట:**





సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ఆదివా రం అమావాస్యను పురస్కరించుకుని నిర్వహించిన ప్రసిద్ధ జాతర అత్యంత వైభవంగా కొనసాగుతోంది. జాతరలో భాగంగా చేపట్టిన శోభాయాత్రకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో కిటకిటలాడాయి.జిల్లా నలుమూలలతో పాటు పొరుగు జిల్లాలైన వరంగల్, జనగాం, కరీంనగర్, హన్మకొండ తదితర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు కొమురవెల్లికి చేరుకున్నారు. డప్పుల మోతలు, శివశక్తుల నృత్యాలు, "హర హర మహాదేవ" నినాదాలతో ఆలయ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. పూనకంతో ఊగిసలాడుతూ శివశక్తులు నిర్వహించిన కోలాటాలు, నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శోభాయాత్ర సందర్భంగా సంప్రదాయ వేషధారణలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అమావాస్య రోజున స్వామివారిని దర్శించుకుంటే శుభఫలితాలు కలుగుతాయన్న బలమైన నమ్మకంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మల్లికార్జున స్వామి పల్లకి ఊరేగింపు కనువిందు చేయగా, మహిళలు సంప్రదాయంగా ఆడంబరాలు నిర్వహించారు. జోగి శ్యామల బోనం ఎత్తుకొని చేసిన నృత్యాలు, పూజా కార్యక్రమాలు అక్కడున్న అశేష జనాన్ని మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు.దర్శనార్థుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లను సక్రమంగా నిర్వహించడంతో పాటు తాగునీరు, వైద్య సదుపాయాలు, విశ్రాంతి కేంద్రాలను అందుబాటులోకి తెచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నారు.భక్తుల భద్రత కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.కొమురవెల్లి జాతర మరికొన్ని రోజులు కొనసాగనున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# రామన్నపాలెంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి



**వేంసూరు,వుదయం :**

మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో వైస్ సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగుల మీరా, వెలగపూడి శ్రీనివాసరావు, పమ్మి వెంకటాచారి, బిసి జేఏసీ కో కన్వీనర్ తెలంగాణ నూనె హరిబాబు యాదవ్, నూనె శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పదిలం సాయిబాబు, పులగం ప్రభాకర్ రెడ్డి, బెల్లం కోటయ్య ధర్మరాజుల కృష్ణయ్య, షేక్ హుస్సేన్, నక్క సత్యం, పల్లెబోయిన చిన్న వెంకటి, నక్క రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా శిబిరం జయప్రదం చెయ్యండి



◆ మిరియాల వెంకట రమణ గుప్తా.

**మధిర,వుదయం :**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రేరణతో భట్టి విక్రమార్క, నందిని భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య ఆధ్వర్యంలో,మధిర నియోజకవర్గం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో ఉచిత షుగర్ (డయాబెటిక్ ఫుట్) వైద్య చికిత్స శిబిరంను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జనవరి 20 మంగళ వారం శ్రీరస్తూ ఫంక్షన్ హాల్ దెందుకూరు.ఈ శిబిరంలో డయాబెటిస్ పరీక్షలు,మందులు ఉచితంగా అందిస్తారు.అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చుఅత్యాధునిక వైద్య పద్ధతులతో ఉచిత చికిత్స అందించబడుతుంది రిజిస్ట్రేషన్ల కోసం సంప్రదించవలసిన రామకృష్ణ 9440838385,మహేష్ 9642844362 మధిర నియోజకవర్గం ప్రతి మండలం కేంద్రం నుంచి ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయబడింది కావున షుగర్ వ్యాధిగ్రస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఎన్నికల కోసం కాదు ప్రజల కోసం పని చేయండి

◆ పోతినేని సుదర్శన్,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

**మధిర ,వుదయం :**



సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోడెపుడి భవన్ నందు పాపినేని రామ నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ మధిర పట్టణ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన ఇబ్బందులతో సతమతమవుతుంటే పరిష్కరించాల్సిన నాయకులు పట్టనట్లుండి నేడు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలపై ఎక్కడి లేని ప్రేమను పలకబోస్తూ హడావిడి చేయడం మరలా ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలను గాలికి వదిలేయడం పరిపాటిగా మారిందని అన్నారు.నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఇంతకాలం సమయం ఎందుకు పట్టిందో సరైన సమాధానం బట్టి విక్రమార్క చెప్పగలరా పట్టణంలో సందు గొందులలో ధ్వంసమైన రోడ్లకు నేడు తాత్కాలికంగా చేసిన మరమ్మత్తులను ఇంతకాలం వరకు ఎందుకు చేయలేదు చెప్పగలరాఎన్నికల ముందు మధిర పట్టణంలో మీరు ఇచ్చిన హామీలు రైతుల సాదా బైనామాలు,

కూలీలకు వంద రోజుల పని,మధిర పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డులు,కొత్త పెన్షన్లు,మహిళలకు నెలకు 2500,విలేకరులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇతర సదుపాయాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అన్ని నీటి మీద రాసిన రాతల మాయమైపోయాయి. నేడు మళ్లీ మధిర మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రజలను ప్రసన్నం చేసుకోవడం కొరకు ఇచ్చిన హామీలను మరిపించే విధంగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టడం ఎన్నికలు అయిపోయిన వెంటనే పనులను అటక ఎక్కించడం ప్రజలు తమ అనుభవం ద్వారా గుర్తించారు. కాబట్టి పదేపదే ఉచిత హామీలను ప్రజలు నమ్మరని గమనించిన అధికార పార్టీ నాయకులు ఆగ మేఘాల మీద సిపిఎం చేసిన ఆందోళనలకు స్పందించి దిగిరాక తప్పలేదని అన్నారు. మధిర పట్టణంలో ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని దశల వారి ఆందోళనలు నిర్వహించడం జరిగింది. రైతుల రుణమాఫీ చేయాలని సాదా బయినామాలు సమస్య పరిష్కరించాలని. చిల్లర వర్తకుల సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వం వారిని గుర్తించాలని ఆందోళన నిర్వహించడం జరిగిందన్నారు

. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే సిపిఎం పార్టీని రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మధిర మున్సిపాలిటీ ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు శీలం నరసింహారావు, మందా సైదులు,దొండపాటి నాగేశ్వరరావు,బట్టు పురుషోత్తం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి ,జానకి రాములు బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**మధిర,వుదయం :**

మధిర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మధిర పట్టణం లోని రైల్వే గేట్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు రాష్ట్ర టిడిపి నాయకులు చేకూరి శేఖర్ బాబు,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, సీనియా టిడిపి వంకాయలపాటి నాగేశ్వరరావు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కారణజన్ముడు,యుగ పురుషుడు, పేదల పెన్నిధి,అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నానని పేర్కొన్నారు.సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన అన్న ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని అభివర్ణించారు.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడన్నారు.కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు,పక్కా ఇళ్ల నిర్మాణం ,రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన,ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని టిడిపి నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మర్నీడు పుల్లారావు,మేడ వెంకటేశ్వరరావు, గడ్డం రమేష్,గడ్డం మల్లికార్జున్, వాసిరెడ్డి శివాజీ,చేకూరి కృష్ణారావు, యడవల్లి శ్రీధర్,మైనీడి జగన్మోహన్రావు పుట్టి భాస్కర్, ములకలపల్లి వినయ్,పత్తిపాటి కృష్ణారావు,సటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కాజీపేట, వుదయం :**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా క్యాలెండర్ ను ఆదివారం కాజీపేట మండల కేంద్రంలోని కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్ హాజరై జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాలు తక్షణమే చెల్లించి, గీత వృత్తికి ఆధునీకరణత చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర సుధాకర్ గౌడ్, వల్లాల గంగాధర్ గౌడ్, మోటపోతుల రాజు గౌడ్, కారెంగుల రవి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల కుమారస్వామి గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు బుర్ర రాజన్ బాబుగౌడ్, కోటగిరి రాజు గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గట్టు కార్తీక్ గౌడ్, హసన్పర్తి, ఐనవోలు, ధర్మసాగర్ మండల ప్రధాన కార్యదర్శులు ముంజ సంతోష్ గౌడ్, మడ్డి రవితేజ గౌడ్, ముంజ విజేందర్ గౌడ్, మోడెం పూర్ణ చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం నూతన క్యాలెండర్ ను ఎస్ఐ ఆవిష్కరణ



◆ మండల అధ్యక్షుడు గాదరి మల్లయ్య,

**ఖానాపురం, వుదయం :**

తెలంగాణ రాష్ట్ర బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం నూతన క్యాలెండర్ ను స్థానిక ఎస్ఐ రఘుపతి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించినట్లు బ్యాండు వాయిద్య కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదరి మల్లయ్య తెలిపారు. అనంతరం స్థానిక ఎస్ఐ ని బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, రాష్ట్ర కమిటీ సభ్యుడు మడిపెద్ది వెంకన్న,

జిల్లా బ్యాండ్ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి పోడేటి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి జను జంపయ్య, బ్యాండ్ మాస్టర్లు ఎండి యాకూబ్, మాసాని సంపత్, కాసర్ల గట్టుమల్లు, జెర్రిపోతుల అజయ్, గుగ్గిళ్ళ రాజు, కందికట్ల వినోద్, కానిస్టేబుల్ రమేష్, హోంగార్డు ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**తెలుగు జాతికే గర్వకారణం ఎన్టీఆర్**

**కోదాడ,వుదయం:**

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని శనివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడా హాక్ కమిటీ సభ్యులు ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో రాజ్యాధికారానికి పెద్ద పీట వేసి పేద ప్రజలకు అనేక సంక్షేమ ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషియాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు, సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, మోతే మండల పార్టీ అధ్యక్షులు కోడె వాసు, ఏటుకూరి సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, సైదయ్య గౌడ్, కొదటి గురవయ్య, గంధం రామకృష్ణ, ముంద్ర రవికుమార్, షేక్ హబీబ్, ఏడుకొండలు, బాబా షర్ఫుద్దీన్, సజ్జ రామ్మోహన్, వనపర్తి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, చావ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



◆ తెలుగు జాతికే గర్వకారణంఎన్టీఆర్

**కోదాడ , వుదయం:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని ఆదివారం కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా

నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎన్టీఆర్ తెలుగుజాతికే గర్వకారణం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు, తెలుగు ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ తో పోటీ పడే వ్యక్తి చరిత్రలోనే లేరని అన్నారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో కాకతీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, గంటా సత్యనారాయణ, ఎటుకూరి రామారావు, డాక్టర్ మల్లెల సుబ్బారావు,

గుళ్ళపల్లి సురేష్, కొత్త రాంబాబు, కాకర్ల వెంకటేశ్వర్ రావు, ముంద్ర రవి కుమార్ తదితరులు పాల్గున్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయాలి

**ధర్మసాగర్ ,వుదయం:**



ఎన్ హెచ్ ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉదయం వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తుల కలిసి సమస్యల గురించి మాట్లాడడం జరిగినది. పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 78 క్యాడర్లలో 17వేల ఎంప్లాయిస్ పని చేస్తున్నారని గుర్తుచేస్తూ వారి అందరిని రెగ్యులరైజ్ చేయాలని కోరడం జరిగినది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వచ్చే నెలలో సీఎం తోనే మాట్లాడి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు డాక్టర్ మహేందర్ రావు పుట్ట, మహమ్మద్ రుక్మిద్దీన్ ,మొగిలి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడకు చేరుకున్న జీబు జాత



**కోదాడ ,వుదయం:**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కనిపిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్నంలో సిఐటియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘాల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సూర్యాపేట జిల్లాలో బయలుదేరిన జీవు జాతకు కోదాడ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేంద్రం తీసుకు వచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని జి రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలని విద్యుత్ విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుండి 19 వరకు జీవ జాతాను నిర్వహిస్తామని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని తీసుకురావడం కేవలం మహాత్మా గాంధీ పేరు తొలగించేందుకే అని అన్నారు. పలకడానికి వీలు లేనటువంటి వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా అండ్ అజీవి కమిషన్ అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంధాల శంకర్ రెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వెంకన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

*మంత్రి పొన్నం ప్రభాకర్*

**హుస్నాబాద్ ,వుదయం:**

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత సిద్దిపేట రోడ్డులోని పట్టణ ప్రవేశద్వారం వద్ద 'నమస్తే' విగ్రహాన్ని ఆవిష్కరించగా, అనంతరం జాతీయ రహదారిపై ఏర్పాటు చేస్తున్న క్రీడాకారుల విగ్రహాల పనులను పరిశీలించారు.పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు వివిధ సంక్షేమ ఫలాలను మంత్రి పంపిణీ చేశారు. ఒకే రోజు 372 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో పేదలకు ఇళ్ల మంజూరు జరగలేదని, తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు.ఇల్లు నిర్మించుకునే వారికి ఎనిమిది ట్రిప్పుల ఇసుకను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. అలాగే 3,520 మంది మహిళా



సంఘాల సభ్యులకు రూ.1.13 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులు, 57 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

హుస్నాబాద్ పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. వైద్య, విద్య రంగాల అభివృద్ధిలో భాగంగా 250 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటు జరుగుతోందన్నారు. నాలుగు లేన్ల రహదారి, బస్టాండ్ అభివృద్ధి, రింగ్ రోడ్డు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, అర్బన్ ఫారెస్ట్ పార్క్, సర్వాయి పాపన్న కోటల అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు.హుస్నాబాద్‌ను గతంలో బలవంతంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని, ప్రజల ఆకాంక్ష మేరకు రిటైర్డ్ జడ్జి నివేదిక ఆధారంగా తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని మంత్రి పునరుద్ఘాటించారు. ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు.మున్సిపల్ పన్నుల విషయంలో ప్రజలపై భారం పడకుండా సమీక్ష చేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల నేపథ్యంలో స్థానిక నాయకుల పనితీరుపై రాష్ట్రస్థాయిలో సర్వేలు జరుగుతున్నాయని, గెలుపు అవకాశాలు ఉన్నవారికే టికెట్లు కేటాయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయమే తుది అని

, అభ్యర్థులు వార్డుల్లో తిరుగుతూ ప్రజల మద్దతు కూడగట్టాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కె హైమావతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడమ్ లింగమూర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, తహసీల్దారు లక్ష్మారెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు,నాయకులు చిత్తరి రవీందర్, వద్దేపల్లి వెంకటరమణ, వెన్నె రాజు, గట్టు రామకృష్ణ, మైదంశెట్టి వీరన్న, భూక్య రమేష్ నాయక్, లావుడియా బిక్యా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరు శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి బండ జాతర



**వుదయం, సిద్దిపేట :**

సిద్దిపేట జిల్లా, రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో ఉన్న శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక బండ జాతర అశేష భక్తజనవాహినితో అత్యంత ఘనంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ, బండమీద వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అత్యంత మహిమగల దేవుడని, భక్తుల కోరికలు నెరవేర్చే కల్పవృక్షమని కొనియాడారు. స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తిశ్రద్ధలతో మారుమోగాయి.జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి బండ ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. బండ ఊరేగింపును తిలకించేందుకు భక్తులు పోటెత్తడంతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పుల్లూరు గ్రామ సర్పంచ్ లత – వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించామని తెలిపారు. తమ పాలనలో ఆలయ స్నానాల కోనేరులో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట చేపట్టామని, కోనేరులో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ విజ్ఞానం విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు.భక్తుల కోసం తీర్థ



ప్రసాదాల పంపిణీ, తాగునీటి సౌకర్యం, ప్రాథమిక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామ యువకులు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో సేవలు అందించారని వెల్లడించారు.భక్తుల కిటకిటల మధ్య శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో బండ జాతర విజయవంతంగా ముగిసిందని గ్రామ పెద్దలు తెలిపారు.

ఈ జాతరతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## తెలంగాణ పల్లెల్లో కనుమరుగవుతున్న సాంస్కృతిక వృత్తులు

*బయటి రాష్ట్రాల కూలీలతోనే సాగుతున్న వ్యవసాయ పనులు*

**వుదయం, సిద్దిపేట:**

సిద్దిపేట రూరల్ మండలంలోని గాడి చర్లపల్లి గ్రామంలో ఒకప్పుడు తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన వ్యవసాయ పనులు నేడు పూర్తిగా మారిపోయిన దృశ్యాన్ని చూపిస్తున్నాయి. పల్లెల్లో మహిళలు పాటలు పాడుకుంటూ వరి నాట్లు వేస్తూ కనిపించే సంప్రదాయం కనుమరుగవుతోంది. ఆ స్థానంలో బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన పురుష కూలీలే వరి నాట్ల పనుల్లో నిమగ్నమవుతున్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావించినా, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఒకప్పుడు చేతివృత్తులు, కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగించిన తెలంగాణ ప్రజలు ఇప్పుడు ఇతర రంగాల వైపు మొగ్గు చూపుతున్నారు

. వ్యవసాయ పనులపై ఆసక్తి తగ్గడంతో పెద్ద సంఖ్యలో స్థానికులు పట్టణాలకు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు.దీంతో గ్రామాల్లో సాగు పనుల కోసం రైతులు తప్పనిసరిగా బయటి రాష్ట్రాల కూలీలపై ఆధారపడాల్సి వస్తోంది.



వరి నాట్లు, కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో తెలంగాణ ప్రజలకంటే ఇతర రాష్ట్రాలవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా పల్లెల్లో మహిళలు పాటలు పాడుకుంటూ, సమూహంగా వరి నాట్లు వేయడం ఒక ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. ఆ దృశ్యం ఇప్పుడు అరుదుగా మారింది. తెలంగాణ సంస్కృతి పేరుతో పండుగలు, ఉత్సవాలు జరుపుకుంటున్నా, భూమిపై కనిపించే వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.ప్రభుత్వం స్థానికులకు వ్యవసాయ పనులపై ఆసక్తి పెంచేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి కార్యక్రమాలను మరింత బలోపేతం

చేయాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో తెలంగాణ పల్లెల్లో సాంస్కృతిక వృత్తులు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## ధర్మపురిలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం



*రిబ్బన్ కట్ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్*

**ధర్మపురి వుదయం :**

ధర్మపురి పట్టణ కేంద్రంలో ఒకటో వార్డులో మైనారిటీ వర్గానికి చెందిన ఓసిమా భర్త ఫయాజ్ కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్ రిబ్బన్ కట్ చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, పేదలు, మైనారిటీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్,ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ రఫీయుద్దీన్, అక్కపెల్లి రాజరాజే శ్వర స్వామి దేవస్థానం చైర్మన్ సీపతి సత్యనారాయణ,శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త స్తంభం కాడి గణేష్, మాజీ కౌన్సిలర్ అయ్యోరి.వేణు, షేక్ సమీర్, ఎండి సంయోద్దీన్, సంగి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువకుడు అడవిలో ఆత్మహత్య



*సారంగాపూర్ సమీపంలో మృతదేహం లభ్యం*

**ధర్మపురి, వుదయం:**

అదృశ్యమైన యువకుడు చివరకు విగతజీవిగా కనిపించిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ధర్మపురి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన మంద శంకరమ్మ, సత్తన్నల చిన్న కుమా రుడు మంద నరేష్ (35) తన కుటుంబంతో కలిసి గ్రామంలోనే నివ సిస్తున్నాడు. ఈ నెల 10వ తేదీన మ ధ్యాహ ్నం సమయంలో కిరాణా షాపుకు వెళ్లి వస్తాను అని భార్యకు చెప్పి నరేష్ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతసేపటికీ అతను తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధుమిత్రుల ఇళ్లలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో గాలించారు.ఫలితం లేకపోవడంతో మృతు డి తల్లి శంకరమ్మ ఈ నెల 11న ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించా రు.

పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా,ఆదివారం సారంగాపూర్ మండలం బట్టపల్లి గ్రామ శివారు లోని చెలిమెల లొద్దిగుట్ట ప్రాంతం లో ఒక వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు లకు సమాచారం అందింది.ఘట నా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా, అది అదృశ్యమైన మంద నరేష్ దిగా గుర్తించారు.మృతుడి వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేసిన పోలీసులు,పంచనామా అనంత రం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నరేష్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ జి. మహేష్ తెలిపారు.

## యువతకు శ్రమతో పాటు క్రీడలు అవసరం: బల్విర్ సింగ్




**వుదయం సిద్దిపేట, నంగునూరు, :**

యువతకు శ్రమతో పాటు ఆటలు కూడా ఎంతో అవసరమని డి ఎక్స్ ఎన్ కంపెనీ యాజమాన్యం బల్విర్ సింగ్ అన్నారు. నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలో డి ఎక్స్ ఎన్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గ్రామ సర్పంచ్ ఆవిదొడ్డి చామంతి వెంకటేశంతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా బల్విర్ సింగ్ మాట్లాడుతూ యువత శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

పనితో పాటు ఆటలలో పాల్గొనడం వల్ల యువకుల్లో ఉత్సాహం, క్రమశిక్షణ పెరిగి మరింత సమర్థవంతంగా పని చేయగలుగుతారని పేర్కొన్నారు. డి ఎక్స్ ఎన్ సంస్థలో పని చేసే యువతకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తాయని ఆయన అన్నారు.అలాగే డి ఎక్స్ ఎన్ కంపెనీలో తయారయ్యే నాణ్యమైన ఉత్పత్తులు ప్రజలకు మరింతగా పరిచయం కావాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో కూడా యువతను ప్రోత్సహించే క్రీడా, సామాజిక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డా. సలీమ్, డా. సవేరా, చంద్రకాంత్, ఆనంద్ విజయ్, రామస్వామి,

డి ఎక్స్ ఎన్ కంపెనీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

## సిద్దిపేట పట్టణంలో రోడ్డుపై ఎండ్రికాయ ... స్థానికుల్లో ఆశ్చర్యం



**వుదయం , సిద్దిపేట :**

సిద్దిపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమీపంలోని ప్రధాన రోడ్డుపై ఆదివారం ఎండ్రికాయ ( క్రాబ్ ) కనిపించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. సాధారణంగా పొలాలు, పొలాల గట్ల వద్ద, వాగులు లేదా నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే దర్శనమిచ్చే ఎండ్రకాయ పట్టణంలోని జనసంచారం అధికంగా ఉండే రోడ్డుపై కనిపించడం అందరినీ విస్మయానికి గురి చేసింది.రోడ్డుపై నెమ్మదిగా కదులుతున్న ఎండ్రకాయను ( క్రాబ్ ) గమనించిన వాహనదారులు, పాదచారులు కొంతసేపు అక్కడే నిలబడి ఆసక్తిగా వీక్షించారు. కొందరు తమ మొబైల్ ఫోన్లలో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించారు. ఈ ఘటనతో కొద్దిసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్ కూడా మందగించింది.పట్టణ పరిసరాల్లో సహజావాసాలు తగ్గిపోవడం, చెరువులు, వాగులు ఎండిపోవడం, అలాగే వాతావరణ మార్పుల ప్రభావం వల్ల అడవి జీవులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవలి కాలంలో పట్టణాలకు సమీపంలోని ప్రాంతాల్లో వివిధ రకాల అడవి జంతువులు కనిపిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.ఎండ్రకాయకు ( క్రాబ్ ),ఎలాంటి హాని కలగకుండా అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోకి వచ్చిన అడవి జీవులను సురక్షితంగా సహజావాసాలకు తరలించడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సింగరాయ జాతరలో అపశృతి వాగులో మునిగి యువకుడు మృతి

**హుస్నాబాద్ కోహెడ వుదయం:**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సింగరాయ జాతరలో అపశృతి చోటు చేసుకుంది. సింగరాయ వాగులో స్నేహితులతో కలిసి స్నానం చేస్తూ యువకుడు శివ సాయి లోతైన ప్రదేశంలో మునిగి పోయాడు. వాగులో స్నానం చేస్తున్న వారు గమనించి బయటికి తీసే లోపే మృతి చెందాడు. మృతుడు శివ సాయి హుస్నాబాద్ పట్టణానికి చెందిన వాడిగా గుర్తించారు. హైదరాబాద్ లో చదువుతున్న శివ సంక్రాంతి సెలవుల నిమిత్తం హుస్నాబాద్ లో నానమ్మ వాళ్ళ ఇంటికి వచ్చాడు. నేడు స్నేహితులతో కలిసి జాతరకు వెళ్లి వాగులో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందాడు. శివ మృతితో కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. మృతదేహం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆసుపత్రి వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అభివృద్ధిలో ఓబిసి ఉద్యోగుల పాత్ర అమోఘం

*సంఘటిత శక్తి ద్వారానే*
*సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం*
*ఓబిసి ఉద్యోగుల సంఘం*
*రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శంకర్*

కరీంనగర్,వుదయం : సంఘటితంగా ఉండడం ద్వారానే సమస్యల పరిష్కార సాధనకు మార్గం సులభతరం అవుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శంకర్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అత్యధిక శాఖలతో రాష్ట్రంలోనే అతిపెద్ద రెండవ బ్యాంకుగా అవతరించిందని,గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందించడంలో ముందువరసలో నిలిచిందని తెలిపారు. బ్యాంకు సాధిస్తున్న విజయాలలో ఓబీసీ ఉద్యోగుల పాత్ర మరువరానిదని ఆయన చెప్పారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్,జగిత్యాల రీజియన్ల ఉద్యోగుల సమావేశం ఆదివారం స్థానిక భగత్ నగర్ లోని వారాహి బాంకెట్ హాల్ లో సంగం ప్రాంతీయ కార్యదర్శి ఆలేటి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో బ్యాంక్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి దేవేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొండపల్కల వేణుమాధవ్, బండారి శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శులు వై నవీన్ కుమార్, బాదినేని సుధాకర్, వ్యవహారాల కార్యదర్శి డి శ్రీనివాస్, ప్రాంతీయ కార్యదర్శులు ఆలేటి రమేష్, వానరాస వెంకటేష్, కోశాధికారి రాజేష్ ఖన్నా, కార్యవర్గ సభ్యుడు కిరణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్, జగిత్యాల రీజియన్ల పరిధిలోని బ్యాంకు శాఖలలో వివిధ హోదాలలో పని చేస్తున్న ఓబీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఓబీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ సంఘం ఒక వారధిలా పనిచేస్తున్నదని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు

.ఉద్యోగులు, వివిధ విభాగాల సిబ్బంది బదిలీలు,పదోన్నతులు, బ్యాంక్ రోజువారి వ్యవహారాలలో ఎదురవుతున్న ఇబ్బందులు వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు, బ్యాంకు యాజమాన్యంతో వివిధ అంశాలపై జరపాల్సిన సంప్రదింపుల గురించి ఈ సమావేశంలో చర్చించారు.యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు రావుల సంతోష్ కుమార్, రవికుమార్,పి దేవేందర్,కే కోటయ్య, బి సుధాకర్, డి శ్రీనివాస్,తాళ్ల కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల్లో గౌడలకు 4 సీట్లు కేటాయించాలి




*– పెద్దపల్లి గౌడ జేఏసీ డిమాండ్*

**పెద్దపల్లి, వుదయం :**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గౌడ సంఘం జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు బాలసాని వెంకటేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్,పడాల కొమరయ్య గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్,పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో తమ సామాజిక వర్గానికి 5 వేల నుండి 10 వేల వరకు ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగా మరియు జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని,ఈ వివక్షను ఇకపై భరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు.పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డులలో కనీసం 3 నుండి 4 వార్డులను గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ సహా అన్ని రాజకీయ పార్టీలను వారు డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో,ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణంగా మద్దతు తెలుపుతాయని ప్రకటించారు. గతంలో బాలసాని సురేష్ గౌడ్ వంటి నాయకులను భారీ మెజారిటీతో గెలిపించుకున్న చరిత్ర తమకు ఉందని గుర్తు చేస్తూ,రాజకీయ పార్టీలు తమ చిన్నచూపును వీడాలని కోరారు.ఒకవేళ తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే,రాబోయే ఎన్నికల్లో గౌడల ఐక్యతను మరియు తమ సత్తా ఏంటో రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు.

ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్, బండారి సునీల్ గౌడ్,బండారి సుమన్ గౌడ్, బండి నరేందర్ గౌడ్,అడ్డిగుంట శ్రీనివాస్ గౌడ్,సతీష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**వుదయం , సిద్దిపేట :**

మాఘ అమావాస్య సందర్భంగా సిద్దిపేట వాసవి క్లబ్ వారి అధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వాసవి మిత్ర మండలి సభ్యుల సహకారంతో పట్టణంలోని వైశ్యభవన్ వద్ద బాటసారులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో బాటసారులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా గోశాలలోని గోవులకు ఆహారంగా ఆకుకూరలు, కూరగాయలను అందజేసి గోసేవ నిర్వహించారు. గోవులకు ఆహారం అందించడం ద్వారా మానవతా విలువలు, ధార్మిక భావనలు పెంపొందుతాయని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, రీజియన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్, డీఎస్ఓ చకిలం రవి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కూర శ్రీనివాస్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, సమాజంలో సేవా భావనను మరింత విస్తరించాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్ గా కటుకం తిరుపతి



కరీంనగర్, వుదయం (ప్రతినిధి);గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్ గా కటుకం తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎల్ఎం డీ కాలనీలో ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయం లో జరిగిన సర్పంచుల సమావేశంలో యాస్వాడ గ్రామ సర్పంచ్ కటుకం తిరుపతిని ఫోరం మండల చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో చొక్కారావుపల్లె సర్పంచ్ ఏ.గోపాల్ రెడ్డి, కాసింపేట సర్పంచ్ కర్నే చంద్రయ్య, హన్మాజీపల్లి సర్పంచ్ నందికొండ అంజిరెడ్డి, గోపాల్పూర్ సర్పంచ్ ఆకుల కవిత–సంతోష్, చీమలకుంటపల్లి సర్పంచ్ జంగిటి ప్రకాష్ , గుండ్లపల్లి సర్పంచ్ కాల్వ పద్మ–కొమురయ్య, గుండ్లపల్లి క్రాస్ రోడ్డు సర్పంచ్ చింతల అనితా ఉమారాణి, సాంబయ్యపల్లి సర్పంచ్ గడ్డం రమ్య ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.ఫోరం చైర్మన్ ను సన్మానించిన ఎమ్మెల్యేగన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్ గా ఏకగ్రీవంగా న్నికైన కటుకం తిరుపతిని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి తో పాటు జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య**

**పెద్దపల్లి (వుదయం :**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య వెల్లడించారు.ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా మంథని,పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లోని అన్ని కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు బీఎస్పీ అభ్యర్థులను రంగంలోకి దించుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను వంచించాయని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ బీసీలను దారుణంగా మోసం చేసిందని దుయ్యబట్టారు.

## హెచ్‌సీఎల్ నందు ఆర్టీయూ జెండా ఆవిష్కరణ

### ఆర్పీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



**కడప, జనవరి 18, (వుదయం ప్రతినిధి)** హెచ్‌సీఎల్ డ్రైవర్ అండ్ హెల్పర్లకు రాయలసీమ ట్రేడ్ యూనియన్ ఆర్టీయూ అండగా ఉంటుందని, కార్మికుల సమస్యలపై వారి హక్కుల కోసం వారి పక్షాన పోరాటాలు చేస్తుందని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం హెచ్‌సీఎల్ డిపో నందు హెడ్ గార్డ్ స కలిసి రేపు జరుగు ఆర్‌టీయూ జెండా ఆవిష్కరణ, ప్లాంట్ సిబ్బంది రావాలని, ప్లాంట్ లో ఉన్న సిబ్బంది అంతా యూనియన్ కు సహకరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దవటం మండలం, కడప చెన్నై జాతీయ రహదారిపై భాకరాపేటలో ఉన్న హెచ్‌సీఎల్ ప్లాంట్ నందు కార్మికులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, అవన్నీ ఒక్కొక్కటిగా చర్చల ద్వారా, అవసరమైతే! పోరాటాల ద్వారా పరిష్కరిస్తామని, కార్మికులకు అన్నివేళల ఆర్టీయూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో, ఆర్టీయు నగర కార్యదర్శి మదనలం ప్రసాద్, దస్తగిరి, మహమ్మద్ అలీ రజాక్, వెంకటేష్, రెహమాన్, శివ, రాజా, కమలి, లింగారెడ్డి, కులయప్ప, రామకృష్ణ, విజయ్, ముని రెడ్డి, గంగన్న, కమల్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## సెల్యులోయిడ్స్ కొత్త మూవీ ఆఫీస్ ప్రారంభం



**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో:** - సనాతన సెల్యులాయిడ్స్ సంస్థ తన కొత్త మూవీ ఆఫీసును విజయవాడలో ఘనంగా ప్రారంభించింది. కార్యక్రమాన్ని గుంటూరు వెంకటరామారావుఅధికారికంగా ప్రారంభించి, సంస్థకు తన ఆశీర్వాదాలు అందించారు. ప్రముఖ నటుడు చిట్టిబాబు (చంద్రకాంత్) ముఖ్య అతిథిగా హాజరై, సనాతన సెల్యులాయిడ్స్ టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆఫీస్ ప్రారంభోత్సవంలో సినీప్రముఖులు,శ్రేయోభిలాషులు, అభిమానులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శకుడు కిరణ్ కొరారు మాట్లాడుతూ, తమ రాబోయే సినిమా సైకో రొమాంటిక్ థ్రిల్లర్ జానర్‌లో ఉంటుందని తెలిపారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుందని, వినోదంతో పాటు భావోద్వేగాలు, సస్పెన్స్, ప్రేమకథ అన్నీ కలగలిసి ఉంటాయని హామీ ఇచ్చారు. నిర్మాత నాగ కుమారి పోలిశెట్టి మాట్లాడుతూ, సనాతన సెల్యులాయిడ్స్ సంస్థ కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని చెప్పారు. త్వరలోనే తమ కొత్త ఆఫీస్‌లో ఆడిషన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీనివాస్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ సినిమాలో కొత్త ముఖాలతో పాటు సీనియర్ నటులు కూడా ఉంటారని చెప్పారు. షూటింగ్ మొత్తం తెలుగు రాష్ట్రాల్లోనే జరగనుందని, ఇందుకు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరం అని కోరారు. కార్యక్రమంలో దర్శకుడు కిరణ్ కొర్రారు నిర్మాత నాగకుమారి పోలిశెట్టి మరియు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వివేక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బుచ్చికోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన కనపర్తి

**అవనిగడ్డ జనవరి18 (వుదయం ప్రతినిధి):** అవనిగడ్డ మండలం అశ్వరావు పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చెన్ను మోహనరావు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.. ఆదివారం ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ,అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు బుచ్చికోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, దాసినేని శ్రీనివాసరావు, కొండవీటి మధు, మేడికొండ విజయ్, పుల్లగోరు రాజేంద్ర, దాసినేని సాంబయ్య, రేపల్లె నాగబాబు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో 'బల్లల పండుగ'

- ఉత్సవాల్లో పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్
- పర్యాటక కేంద్రంగా రాజమహేంద్రవరం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ



**రాజమహేంద్రవరం జనవరి 18 వుదయం ప్రతినిధి:** చారిత్రక రాజమహేంద్రవరంలోని శేషయ్య మెట్ట రజక కళ్యాణ మండపం నందు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'బల్లల పండుగ' మహోత్సవంలో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ఆయన గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానికులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటేనే కళలు, సంస్కృతి, ఆత్మీయతలకు నిలయమని కొనియాడారు. "తరతరాలుగా వస్తున్న 'బల్లల పండుగ' వంటి విశిష్ట సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయి. వృత్తిదారులు కాపాడుకుంటూ వచ్చిన ఇలాంటి స్థానిక ఉత్సవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన పేర్కొన్నారు. రజకులు ఆర్థికంగా నిలదొక్కుకొని మరింత ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అధునాతన సౌకర్యాలతో ధోబీఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.సాంస్కృతిక నగరమైన రాజమహేంద్రవరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. గోదావరి తీర ప్రాంతాన్ని,ఇలాంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అంతకు ముందు శేషయ్య మెట్ట ప్రాంత ప్రజలు మంత్రి దుర్గేష్ కి ఘనస్వాగతం పలికారు. ఈ పండుగలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్థానిక ప్రజలతో ముచ్చటించిన మంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## రహదారుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

- కానూరు – ఉసులుమర్రు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్
- గోదావరి పుష్కరాల నాటికి నియోజకవర్గంలో గతుకులు లేని రహదారులు

**నిడదవోలు జనవరి 18 వుదయం ప్రతినిధి** నిడదవోలు నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన కానూరు – ఉసులు మర్రు ఆర్ అండ్ బీ ప్రధాన రహదారి పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి నిర్మాణంలో పాటించిన నాణ్యతా ప్రమాణాలను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. పనుల నాణ్యత బాగుందని సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఈ రహదారిని త్వరితగతిన పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "రానున్న పుష్కరాలు నాటికి నియోజకవర్గంలో గతుకుల్లేని రోడ్లు ఉండాలన్నదే మా సంకల్పం. ప్రతి రహదారిని పూర్తిస్థాయిలో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ప్రస్తుతం ఉసులుమర్రు నుండి పెరవలికి వెళ్లే ప్రధాన రహదారి పనులు టెండర్ ప్రక్రియ దశలో ఉన్నాయి. అతి త్వరలోనే ఆ పనులను కూడా ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వశాంతి దినం

**ప్రొద్దుటూరు, జనవరి 18, (వుదయం ప్రతినిధి)** ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయపు వ్యవస్థాపకుడు పితాశ్రీ బ్రహ్మ బాబా గారి 57వ పుణ్య స్మృతి దినము సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అన్ని ఓం శాంతి సేవాకేంద్రాలలో జనవరి 18వ తేదిని విశ్వశాంతి దినంగా జరుపుకుంటున్నట్లు ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బ్రహ్మకుమారి శాంతా తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విజయనగరం వీధిలోని ఓంశాంతి భవనంలో మహిళలు శ్వేత వస్త్ర ధారులై బ్రహ్మముహూర్తసమయం లో విశ్వశాంతి కై ప్రత్యేక యోగ దాన కార్యక్రమం నిర్వహించి, బ్రహ్మ బాబా గారి స్మృతి చిహ్నం అయినా శాంతి స్థూపానికి బ్రహ్మ కుమారీలు పుష్పాలతో, జ్యోతులతో నివాళులు అర్పించారు. కార్యక్రమములో జీవనాజ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్రామిరెడ్డి, ఐసిఎల్ ఆర్టిడి మేనేజర్ బాస్కరరెడ్డి, బి.కె. శాంత, సౌజన్యాలు శాంతిస్తూపానికి పుష్పాంజలి సమర్పించారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**పెద్దవంగర, జనవరి 18 (వుదయం ప్రతినిధి):** మండల కేంద్రానికి చెందిన దంతాలపల్లి సోమయ్య (56) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సోమయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని, ఆపదలో వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట బీసీస్పీ మండల అధ్యక్షుడు రాంపాక కిరణ్, జలగం వీరస్వామి, జలగం సతీష్ , జలగం శేఖర్, చిలుక శ్రీహరి, ప్రకాష్, ఈదురు ప్రశాంత్, జలగం విగ్నేష్, వెంకన్న, సాయి తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ధర్మారెడ్డి

**పరకాల జనవరి 18 (వుదయం ప్రతినిధి):** కుంటపల్లి గ్రామ సర్పంచ్ పెంతల సువర్ణ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాస్పిటల్ కి వెళ్ళి ఆమెను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకన్నారు.సువర్ణ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయం ఏదైనా ఉంటే తనవంతు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ
- ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్
- ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437
- డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, జనవరి18, (వుదయం ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పీజీఆర్ఎస్ నిర్వహణ :**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును."ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ :**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు.

ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా!



**ఖమ్మం వుదయం బ్యూరో జనవరి 18** అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులు...ఆత్మీయ ఆతిథ్యం...సంప్రదాయ పరిమళం... ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డి ఫిదా

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. “భోజనం అదిరింది... ఆతిథ్యం మెరిసింది” అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసు...నోరూరించే రొయ్యల ఇగురు...చేపల కూర... అదిరిపోయే మటన్ ఫ్రై...ప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు. దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు. – వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు. మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్–కొబ్బరి ఇగురు, పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి. భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, చేనేత పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేతలు



**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:** మండలం ఇల్లంద గ్రామంలో ఇటీవల మృతి చెందిన తక్కలపెల్లి రంగారావు,తక్కలపెల్లి నరసింహారావు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే రాజేశ్వర రావు,వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు . వీరి వెంట వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం కుమారస్వామి,మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,ఇల్లంద కాంటెస్టడ్ సర్పంచ్ అడుప రాజు,వార్డు సభ్యులు వెంకటస్వామి,దుర్గయ్య, సట్ల అనిల్,మూల రాము, దుస్స ఎల్లస్వామి, బొల్లా అజెయ్ తదితరులు పాల్గొన్నారు.



### పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో

## బీజేపీ విజయానికి ఏకతాటిపై నిలవాలి

### బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. కాళీ ప్రసాద్ రావు

**పరకాల జనవరి 18 (వుదయం ప్రతినిధి):** పరకాల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులంతా ఏకతాటిపై నిలబడి పనిచేయాలని బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరకాల పట్టణంలో బీజేపీకి పూర్వం నుంచే బలమైన ప్రాబల్యం ఉందని, “పరకాల అంటేనే బీజేపీ” అనే స్థాయిలో పార్టీకి గుర్తింపు ఉందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త తానే అభ్యర్థినన్న భావనతో పని చేయాలని సూచించారు. బీజేపీఅభ్యర్థి గెలిస్తే అది ఒక్కరి విజయం కాదని, కార్యకర్తలందరి విజయమేనని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో బీజేపీ విధానాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాచం గురు ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం మాజీ ప్రజా ప్రతినిధులు చందుపట్ల రాజేందర్ రెడ్డి కొలనుపాక భద్రయ్య బెజ్జంకి పూర్ణ చారి సిరంగి సతీష్ కుమార్ మార్త రాజభద్రయ్య ధర్నా నారాయణ దాసు బండి రవి దగ్గు విజేందర్ రావు ఎర్ర రామన్న పాలకుర్తి తిరుపతి బాసాని సోమరాజు మేకల రాజవీరు మిడిదొడ్డి నరేష్ ఆకుల రాంబాబు దంచనాల కిరణ్ వేముల సదారాణి వెలిశెట్టి శారద ఆకుల రాంబాబు కానుగుల గోపీనాథ్ మెంతుల సురేష్ పాలకుర్తి ప్రతాప్ పైండ్ల రంజిత్ గాజుల రంజిత్ బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ్ ఆకుల శ్రీధర్ ముత్యాల దేవేందర్ దాసరి వెంకన్న తడక విక్రం వెనిశెట్టి రాజేష్ తడక విక్రమ్ ఉడుత చిరంజీవి దామ సతీష్ వెల్దండి హేమంత్ సారంగ నరేష్ సంగా నరేష్ పల్లె బోయిన భద్రయ్య సాదా మధుకర్ కృపెందర్ రెడ్డి మేకల ప్రవీణ్ బీరం రాజిరెడ్డి సారంగా నరేష్ వేముల అశోక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**రాయపర్తి వుదయం ప్రతినిధి:** సిఐటియు,రైతు వ్యవసాయ కార్మిక,సంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధిహామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని, విబిజి రాంజీ చట్టంను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరు కుమార్ అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వరంగల్ బహిరంగ సభను నిర్వహిస్తున్న జీవ జాతరలో వారు మాట్లాడుతూ విత్తన సవరణ బిల్లు విద్యుత్ సవరణ2025 బిల్లు ఉపసంహరించాలని నాలుగు ప్రధాన డిమాండ్లతో దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తున్నామన్నారు. వరంగల్ జిల్లావ్యాప్తంగా రెండు రోజులపాటు జీపు యాత్ర నిర్వహించి కేంద్ర ప్రభుత్వ మోసాలను కుట్రలను ప్రజలలో చర్చ పెట్టి చైతన్యం చేసేందుకు ఈ యాత్ర ఉపయోగపడుతుందనన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చాగంటి వెంకటయ్య, కార్యదర్శి తుమ్మల సాంబయ్య, జిల్లా రమేష్, పిరని బిక్షపతి గద్దల జయకృష్ణ, శేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర లేని వారు దేశభక్తులా..

- ప్రజల కోసం మరో వందేళ్లు పోరాటానికి సిద్ధం
- ట్రంప్ తీరును ఎర్ర జెండా అడ్డుకుంటుంది
- అమెరికాను ప్రశ్నించే శక్తిని మోడీ కోల్పోయారు
- సిపిఐ శతాబ్ది ఉత్సవ సభలో డి. రాజా



**ఖమ్మం వుదయం బ్యూరో జనవరి 18** చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభా స్థలి కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజా మాట్లాడుతూ వందేళ్ళ త్యాగాలతోనే గడిచిపోయిందని అనేక మంది తమ త్యాగాలతో ఈ నేలను పునితం చేశారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించిందని అంతకు ముందు 1985లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే ఒక రాజకీయ చరిత్ర ఉందని వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న ఆర్ఎస్ఎస్కు అసలు చరిత్ర లేదన్నారు. దేశ స్వాతంత్ర్యం లోనూ ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమిటని రాజా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కంటే ముందే సిపిఐ సంపూర్ణ స్వాతంత్యానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని రాజా అభివర్ణించారు. స్వాతంత్ర్య అనంతరం అనేక పరిణామాలలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నాడని మరో హిట్లర్ కావాలనుకుంటున్నాడని ట్రంపు ఎర్ర జెండాలు ఎదుర్కొంటాయని రాజా స్పష్టం చేశారు. సామ్రాజ్యవాద ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మెక్సికో, కోలంబియా, క్యూబా వంటి దేశాలకు బెదిరింపులు చేయడం అనుచితమన్నారు. రష్యా, ఉక్రేన్ యుద్ధాన్ని సాకుగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తున్న ట్రంపు ప్రశ్నించే శక్తి భారత ప్రధాని మోడీకి లేదన్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందని దీనిని నిలిపివేయాలంటూ అమెరికా ఒత్తిడి తీసుకు రావడం శోచనీయమన్నారు. పాలస్తీనా అంశాన్ని ప్రస్థావిస్తూ పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండే హక్కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మద్దతు ఉన్న ద్విరాష్ట్ర పరిష్కారానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకున్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింబిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, వాకాటి శ్రీహరి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్జిత్ కౌర్, గిరిశర్మ, అనిరాజా, ప్రకాష్ బాబు, సందోష్ బాబు, పల్లా వెంకటరెడ్డి, బినయ్ విశ్వం, రామకృష్ణ పాండా, కె. రామకృష్ణ, కుల్దేవ్, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తకెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్ పాషా, వనజా, నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఎంఎల్సి ఎన్. సత్యం, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రేవంత్.. అసహనం ఎందుకు?

- పాలన చేతకాకే విపక్షాలపై విషం సీపీఐ వేదికపై చిల్లర రాజకీయాలా?
- మీ ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయో చెప్పండి?
- కమ్యూనిస్టులవి 'కమర్షియల్' రాజకీయాలే
- ధ్వజమెత్తిన బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి



**ఖమ్మం వుదయం బ్యూరో/హైదరాబాద్, జనవరి 18** రాష్ట్రంలో పాలన గాడి తప్పడం, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజా వ్యతిరేకత పెరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో అసహనం పతాక స్థాయికి చేరిందని బీజేపీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్‌చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన సీఎం తీరుపై నిప్పులు చెరిగారు. సీపీఐ శతవార్షికోత్సవ వేదికను కూడా తన రాజకీయ ఆక్రోశాన్ని వెళ్లగక్కడానికి వాడుకోవడం రేవంత్ రెడ్డి దివాలాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

### అడ్రస్ లేని గ్యారెంటీలు.. జనం ప్రశ్నల వర్షం

"అధికారంలోకి వచ్చేందుకు ఆనాడు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఇప్పుడెక్కడ?" అని పొంగులేటి సూటిగా ప్రశ్నించారు. "రైతులకు భరోసా లేదు, యువతకు ఉపాధి లేదు, మహిళలకు రక్షణ లేదు. అన్ని వర్గాలను కాంగ్రెస్ నిలువునా మోసం చేసింది. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. ముఖ్యమంత్రి బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని ఆయన దుయ్యబట్టారు.

### సిద్ధాంతాలు లేవు.. అంతా 'వ్యాపారమే'

కమ్యూనిస్టు పార్టీలపై పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒకప్పుడు వర్గ పోరాటాలు, సిద్ధాంతాల గురించి మాట్లాడిన కమ్యూనిస్టులు.. నేడు కేవలం ఒకటి రెండు సీట్ల కోసం, ఉనికిని కాపాడుకోవడం కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలు నేడు 'పొలిటికల్ కమర్షియల్ అవుట్‌ఫిట్లు' (రాజకీయ వ్యాపార సంస్థలు)గా మారిపోయాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీలతో జతకట్టి కాంగ్రెస్ నాటకాలాడుతోందని ఎద్దేవా చేశారు.

### మోదీ పాలనను చూసి ఓర్వలేకనే..

సర్దార్ పటేల్ లాంటి మహనీయుడిని విస్మరించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని, ఆ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పొంగులేటి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో డీబీటీ, పీఎం కిసాన్ వంటి పథకాలతో అవినీతి లేని పాలన అందుతోందని, ఇది చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు విమర్శలకు దిగుతున్నారని అన్నారు. ప్రజలు బీజేపీ వెంటే ఉన్నారని ఇటీవలి ఎన్నికల ఫలితాలే నిరూపించాయని, రేవంత్ ఇకనైనా చిల్లర విమర్శలు మాని పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్

- రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి
- చిత్రపటానికి, విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు
- సేవా కార్యక్రమాలు, రక్తదానాలు








## అవనిగడ్డలో ఎన్టీఆర్ వర్ధంతి, ఎంవీ కృష్ణారావు శత జయంతి

**అవనిగడ్డ జనవరి18 (వుదయం ప్రతినిధి):** తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్ – తెలుగు భాష పరిరక్షకుడు కృష్ణారావు అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఎంవీకే శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులు మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్, ఎంవీ కృష్ణారావు విగ్రహాలకు మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర రావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, రాజశేఖరస్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయ వాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివపార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మాజీ డైరెక్టర్ విశ్వనాధపల్లి పాప, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల హరినాధబాబు, అడపా వెంకటేశ్వరరావు, ముళ్లపూడి శ్రీను, ఆకుల సీతామహాలక్ష్మి, బాలమ్మ, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రామ్మోహనరావు, భోగాది బాలకృష్ణ, లింగం బాబూరావు, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సేవా కేంద్రంలో..

**కడప, జనవరి 18, (వుదయం ప్రతినిధి)** స్థానిక శ్రీరాముల పేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో తెలుగు ప్రజల సినీ ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పంజగల మధుసూదన్ బాబు, భోగా గంగాధర్, కోట ఓబుల్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో..

**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో :** – పేదవాళ్లకి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో తెలుగు దేశంపార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించాడు. ఎన్టీఆర్ రాష్ట్రానికే కాదు దేశానికే సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనీకుడని, ప్రైడ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అంటూ విజయవాడ కనకదుర్గ ఆలయం చైర్మన్ బొర్రా గాంధీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న) కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, తెలుగు దేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమంతరావు, చలసాని రమణ, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, మాజీ వుడా చైర్మన్ తూమాటి ప్రేమనాథ్, మాజీ మేయర్ తాడి శకుంతల, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో ఆర్డినేటర్ నరసింహాచౌదరి, 11వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ నాదెండ్ల రాజేష్, 7వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ పటమట సతీష్, 7వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు శివ లక్ష్మి, ఖాదీ బోర్డ్ డైరెక్టర్ దయ్యాల శిరీష గాంధీ, విజయవాడ అర్బన్ మాజీ ప్రచార కార్యదర్శి కిలారి చంద్రశేఖర్, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జి.వి.నరసింహారావు, విజయవాడ అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఇర్ఫాన్, టిడిపి నాయకులు యెర్నేని వేద వ్యాస్, సూరపనేని సురేష్, మాదిగాని గురునాథం, ఆంజనేయ కోడూరు ఆంజనేయ వాసు, గుమ్మడి కృష్ణ రావు, జాస్తి సురేష్, పామర్తి కిషోర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ క్యాంప్ కార్యాలయంలో..

**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో :** –పశ్చిమ నియోజకవర్గం గణపతి రావు రోడ్ లో గల తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయం నందు ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల కమిటీ నాయకులు, సభ్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

## కావలిలో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

**కావలి, జనవరి18, వుదయం న్యూస్:** కావలి నియోజకవర్గంలోని అన్ని మండలాలు పట్టణ ప్రాంతంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకను ఆదివారం టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు రక రకాల పూలతో అలంకరించి, నూతన హంగులతో నింపారు. కావలి అర్బన్ లోని మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్, సెల్ఫీ పాయింట్ వద్ద ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి, కావలి పట్టణం వైకుంటపురం ప్రాంతం లోని ఎన్టీఆర్ విగ్రహానికి, కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో ఎన్టీఆర్ విగ్రహానికి, అలాగే బోగోలు, అల్లూరు, దగదర్తి మండల కేంద్రాలలోపార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కావలి ట్రంక్ రోడ్డు, పట్టణంలోని వైకుంఠపురం, కావలి రూరల్ మండలం తుమ్మలపెంట ప్రాంతాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో..

**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో:** – ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో పెనమలూరు నియోజకవర్గం పోరంకిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, తెదేపా కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఘన నివాళులర్పించి, రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో బోడె ప్రసాద్ తనయుడు బోడే వెంకట్రామ్ రక్తదానం చేశారు. మరియు బోడే హేమా ప్రసాద్ పర్యవేక్షించగా, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వారు రక్త దాతల నుండి రక్తాన్ని సేకరించారు.

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 18, (వుదయం ప్రతినిధి)** తెలుగు జాతి గౌరవాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన మహానేత, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, కొండారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో:** – రజక అభ్యుదయ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వల్లూరు మధుసూదన రావు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి గాంధీనగర్ ఐనాక్స్ థియేటర్ ఎదురుగా గల రజక అభ్యుదయ సంఘం ఆఫీసులో జరిగినది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు పొలిట్ బ్యూరో మెంబర్ బోండా ఉమామహేశ్వరరావు విచ్చేశారు. వారి చేతుల మీదగా నందమూరి తారక రామారావు విగ్రహానికి హృదయపూర్వక నివాళులర్పించి తదనంతరం ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమంలో గుండ వరపువెంకటేశ్వర రావు, కాటూరి వీర్రాజు, బాలగౌడవల సత్యనారాయణ, కొండూరు శ్రీనివాసరావు, ఎస్ వి వి నాగసాయి, చర్ల మల్లేశ్వరరావు, వల్లూరు ఈశ్వరరావు, ఆవులు మంద మారుతి, రొంపవలస అప్పారావు, మాన్ రాజుల సత్యనారాయణ, సూది కొండ ఆదినారాయణ, అల్లూరి శేషగిరి రావు, 31 డివిజన్ అధ్యక్షులు సుబ్రమణ్యం, సెక్రటరీ లక్ష్మణ్ సింగ్, బోను సుందరం, 30 డివిజన్ నాయకులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..

**అవనిగడ్డ జనవరి18 (వుదయం ప్రతినిధి):** అవనిగడ్డ ప్రధాన సెంటర్లో అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, విశ్వ విఖ్యాత నటసార భౌమ, అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి 30వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వర రావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బండే కనకదుర్గ, బండే రాఘవ, పరుచూరిదుర్గాప్రసాద్, మండలి రామ్మోహన్ రావు, విశ్వనాథపల్లి పాప, అన్నపురెడ్డి వెంకటేశ్వరమ్మ, దాసరి శ్రీనివాసరావు, అడపా శ్రీను, సైకం శ్రీనివాసరావు, బచ్చు మల్లికార్జునరావు, బచ్చు రమణ, మెరుగు సోమిరెడ్డి, మెగావత్ గోపి, కొల్లూరు ఇమ్మానియేల్, మేడికొండ విజయ్, షేక్ బాబావాలి, చెన్ను గురుమూర్తి గాలం శ్రీను, బట్టు నరసింహారావు, చెన్ను రాంబాబు, ముళ్ళపూడి శ్రీనివాసరావు, కొండవీటి గోవిందు, కొల్లూరు వాసు, నలుకుర్తి వెంకటరావు, కమ్మిలి సుబ్రమణ్యం, కమ్మిలి రమేష్, నాయుడు రాంబాబు, జాటోత్తు శ్రీను, గోసాల బాలకోటేశ్వరరావు, చెన్ను బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దె క్రాంతి కుమార్

**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో:** – నందమూరి తారక రామారావు అనే పేరు ఒక వ్యక్తి మాత్రమే కాదని, అది ఒక చరిత్ర రాసిన యోధుడని టిడిపి నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 3వ డివిజన్ శ్రీరామచంద్ర నగర్ లో గద్దె రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో గద్దె క్రాంతి కుమార్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఫ్రూట్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉడా చైర్మన్ తుమాటి ప్రేమ్ నాధ్, గద్దె రమేష్, తాడి బాబురావు, యలమంచిలి పండు, కృష్ణమోహన్, బండి కోమలి పలువురు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## దగదర్తిలో మహానాయకుడికి

**కావలి(దగదర్తి), జనవరి 18, వుదయం న్యూస్:** నియోజకవర్గం లోని దగదర్తి గ్రామ వెలుపోడు రోడ్డు సెంటర్ వద్ద ఉన్న రామారావు విగ్రహం వద్ద ఆదివారం దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి రవీంద్ర నాయుడు, కంచర్ల సునీల్ ఆదేశానుసారం, దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి లోకేష్, సీనియర్ టిడిపి నేత మాలేపాటి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ముందుగా మాలేపాటి స్వగృహం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి, మాలేపాటి వంశభిమానులు అత్యధిక సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి, దగదర్తిలోని మసీదు సెంటర్ కు చేరుకొని తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు.

## నివాళులర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 18, (వుదయం ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మహానేత, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ లోని లింగారెడ్డి నగర్ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం కీ పూలమాల వేసిన నాయకుడు ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మల్లెల లింగారెడ్డి, మరియు మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, కామిశెట్టి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ అల్లాబకాష్, మార్తల గురివిరెడ్డి, ఆవుల రాజేశ్వర్ రెడ్డీ, మాజీ ఎంపీటీసీ రమణ, ఆవుల దస్తగిరి, జిల్లెల్ల వెంకటేష్, టంగుటూరు మౌలాలి, జిల్లెల్ల శివ, బాసిరెడ్డి మధు, బాసిరెడ్డి బాలిరెడ్డి, మేస్త్రి మల్లారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రైతు నాయకుడు ఈదుల జగన్మోహన్ రెడ్డి (కొట్టాల గ్రామం), గోపాల్ యాదవ్, దేసిరెడ్డి గురివిరెడ్డి, మేస్త్రి బాషా, గంగుల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో..

**అవనిగడ్డ జనవరి18 (వుదయం ప్రతినిధి):** అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమానికి యువ నాయకులు మండలి వెంకటరామ్(రాజా) హాజరు అయ్యి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ రోజు తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని నలుదిశలా చాటిన మహనీయుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా అవనిగడ్డ వంతెన సెంటర్ లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి పుల్లగోరు రాజేంద్రావు, కృష్ణ జిల్లా SC సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, టీడీపీ కృష్ణ జిల్లా కార్యదర్శి అవనిగడ్డ ప్రకాశం, ప్యాక్స్ చైర్మన్స్ యలవర్తి చిన్న, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్, గుడివాక శివరావు, మత్తి శ్రీనివాసరావు, చందన నరసింహారావు, టీడీపీ టోన్ ప్రెసిడెంట్ అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్ మండలి వెంకటేశ్వరావు, బచ్చు మల్లికార్జునరావు, రమణ, మురళి, శ్రీనివాసరావు, లుక్కా పీచ్చాయ్య, శ్రీనివాసరావు, మొగల్ మురాధ్ బెగ్, కలీల్, బషీర్, దేగల రాఘవ, లింగం బాబురావు, బడే సుబ్బారావు, సామర్ల శ్రీను, గుగ్గిలం శ్యామ్ కుమార్, దాసి దేవదర్శనం, సిద్దా బత్తిన హరినాథ్ బాబు, కమ్మిలి సాయి భార్గవ్, కోత వరపు వెంకటేశ్వరావు, నారేపాలెం శివరామ కృష్ణ, బోగాది బాలయ్య, పీరాటి రాంబాబు, మెగావత్ గోపి, చెన్ను బాబురావు, రాంబాబు, లంకమ్మ తల్లి గుడి బోర్డు సభ్యులు యాసం లంకమ్మ, పాప, రేపల్లె బాలమ్మ, సీతామహాలక్షి, డీలర్ శ్రీను, అవనిగడ్డ వెంకటేశ్వరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విక్కుర్తి కార్యాలయంలో..

**అవనిగడ్డ జనవరి18 (వుదయం ప్రతినిధి):** నందమూరి తారకరామారావు తెలుగు జాతిఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కొనియాడారు. అవనిగడ్డలోని ఒకటవ వార్డులో గల విక్కుర్తి కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ప్రతిమకు విక్కుర్తి శ్రీనివాస్ తో పాటు పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. విక్కుర్తి రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించగా, కార్యక్రమంలో న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గోగినేని సోమశేఖరరావు, పోతన ఆంజనేయులు, కనకమేడల రామబ్రహ్మం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్రా సుబ్బారావు, పోతన రమేష్, అంబటి నాగరాజు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, రేపల్లె ఈశ్వరరావు, తిమ్మన వెంకట కార్తీక్, భూపతి నాంచారయ్య, ఎస్ పున్నయ్య చౌదరి, భూపతి సాంబశివరావు, బొప్పన రమణ, భూపతి బాబురావు లతో పాటు పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన తెలుగు దేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ




**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో:** – రాముడి మాదిరిగా అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పటమట ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా వారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తదుపరి తూర్పు నియోజకవర్గంలోని 19, 18, 17వ డివిజన్లలో జరిగిన అన్నదాన కార్యక్రమాలలో శాసనసభ్యులు గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె క్రాంతికుమార్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, గుండు శ్రీను, బుర్రా గాంధీ, పేరేపి ఈశ్వర్, రత్నం రమేష్, చలసాని రమణ, కర్ణ రమేష్, గరికపాటి బద్రి, నందిపాటి దేవానంద్, రత్నశ్రీ, రాజనాల పవన్ .గళ్ళ రవి తో పాటుగా పెద్దఎత్తున ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.












# దుర్గగుడిలో పెరిగిన భక్తుల తాకిడి



## భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

**విజయవాడ జనవరి 18 వుదయం న్యూస్ బ్యూరో:** – సంక్రాంతి సెలవులు ముగియడంతో ఆదివారం ఇంద్రకీలాద్రికి భక్తుల తాకిడి పెరిగింది. ముఖ్యంగా సెలవులు ముగించుకుని తిరిగి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు, భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఈఓ పర్యవేక్షణ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ ఆది వారం ఉదయం 9 గంటలకే ఘాట్ రోడ్డులోని అన్ని కౌంటర్లను వ్యక్తిగతంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన స్కానింగ్ పాయింట్ వద్ద ఉండి స్వయంగా క్యూ లైన్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో కూడిన ప్రశాంత దర్శనం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. అధికారుల సమన్వయం ముందస్తు ఏర్పాట్ల వల్ల, చివరి సెలవు దినమైనప్పటికీ భక్తులు ఎంతో ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని తమ ప్రయాణాలను కొనసాగించారు.

# కటకం కుటుంబరావుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**అవనిగడ్డ జనవరి18 (వుదయం ప్రతినిధి):** కోడూరు మండలం, ఉల్లిపాలెం గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం కుటుంబరావు మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఉదయం ఉల్లిపాలెంలోని వారి నివాసం వద్ద కటకం కుటుంబరావుని పరామర్శించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పీటీసీ యాదవరెడ్డి సత్యనారాయణ, 1వ సెగ్మెంట్ ఎంపీటీసీ మరియు కోడూరు వైఎస్ఆర్సీపీ టౌన్ అధ్యక్షులు బడే గంగాధరరావు, ఉప సర్పంచ్ ఇంకొల్లు మురళీకృష్ణ, 10వ వార్డు మెంబర్ మెండు అర్జునరావు, 2వ వార్డు మెంబర్ బట్టు వేణు, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్నా ప్రసాద్, మండల వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షులు మాలే నరేష్, వైఎస్ఆర్సీపీ రైతు విభాగం నాయకులు సామర్ల రాముడు, వైఎస్ఆర్సీపీ నాయకులు కోట సుబ్రమణ్యం, తిమ్మన శివ, విశ్వనాధుని సత్యనారాయణ, బండే నాగరాజు, చెబోయిన వీరబాబు, షేక్ షాబు, గరికపాటి వెంకట కృష్ణారావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ హయాంలోనే జిల్లాలో జూదం



## టీడీపీ మాజీ ఇంచార్జ్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 18, (వుదయం ప్రతినిధి)** టిడిపి మాజీ ఇంచార్జ్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల ఏర్పాటు చేసి, ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జూదం పై మాట్లాడటం హాస్యాస్పదంగా వుందని, గతంలో ఆయన ఎమ్మెల్యే గా, వైసీపీ అధికారంలో వున్న సమయంలో కోడిపందేలు, జూదం నిర్వహించ లేదని మాట్లాడిన ఆయన కడప జిల్లాలో జూదాన్ని ప్రవేశ పెట్టింది వైసీపీ హయాంలోనే అని గుర్తించాలన్నారు. ఇటీవల విలేఖరుల సమావేశంలో వన్ టౌన్ సిఐ శ్రీరామ్ ను ప్రశంసించారని, ఇదంతా కేవలం బావమరిది, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికోవన్ టౌన్ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, టిడిపి పార్టీలో వుంటూ పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించక పోతే ట్రాన్స్ఫర్ చేయించాలని వ్యక్తులతో ఆయనకున్న చీకటి ఒప్పందాల వలనే అని విమర్శించారు. గతంలో వారి పార్టీ అధికారంలో వుండి, ఆయన ఎమ్మెల్యే గా వున్న సమయంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను బెదిరించిన వారిని ఎందుకు అరెస్టు చేయించలేదని, నిజాయితీగా పనిచేసే ఏఎస్పీ చక్రవర్తి ని బదిలీ చేయించడం, అప్పట్లో ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ ద్వారా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిన ఆయన ప్రస్తుతం టిడిపి పాలనలో పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని ఇలా రహస్య మిత్రుల కోసం రాజకీయాలు చేయడం తగదన్నారు.

# చక్కని ఆరోగ్యం

## అందంగా తీసేద్దాం..!



అందాన్ని కాపాడుకోవడానికి అమ్మాయిలు చేయని ప్రయత్నమంటూ ఏదీ ఉండదు. పసుపు, చందనం అద్దినా పార్లర్లకి వెళ్లి ప్యాక్‌లమీద ప్యాక్‌లు వేయించుకున్నా అన్నీ అందాన్ని కాపాడుకోవడం కోసమే. కాకపోతే ఇప్పుడున్న ఈ బిజీలైఫ్‌లో గంటలు గంటలు పార్లర్లలో గడపాలంటే కుదరని పని. అలాగని అలసిపోయిన ముఖంతో పార్టీలకు వెళ్లాలంటే కాస్త ఆలోచించాల్సిన విషయమే. అలాంటి వారి కోసం మార్కెట్‌లోకి కొత్తగా వస్తున్నవే ఫేస్ షీట్ మాస్క్‌లు. వీటిని అతికించుకుని కొద్దిసేపు ఆగి తీసేస్తే చాలు, పార్లర్‌కి వెళ్లాల్సిన పనిలేకుండా ఆ క్రీమూ ఈ క్రీమూ ముఖానికి పూయాల్సిన అవసరమే లేకుండా ఇంట్లోనే అందాన్ని సులువుగా రెట్టింపు చేసుకోవచ్చు. ఎలా వేసుకోవాలంటే.. పల్చటి ఫైబర్ షీట్‌ను ముఖం ఆకృతిలో కత్తిరించి దానికి సిరమ్, ఫ్లోరల్ సెంట్, విటమిన్లు, న్యూట్రియంట్లతో తయారైన జెల్‌ను జతచేస్తారు.

పొడిబారిన చర్మం, జిడ్డు చర్మం, సాధారణ చర్మం... ఇలా ఒక్కో రకం చర్మతీరు ఉన్న వాళ్లకు ప్రత్యేకించి తయారు చేసిన షీట్ మాస్కులు కూడా అందుబాటులో ఉన్నాయి. ముఖాన్ని శుభ్రం చేసి దానిమీద ఈ షీట్ మాస్క్‌ని అతికించుకుని పది నుంచి ఇరవై నిమిషాల పాటు ఉంచితే సరిపోతుంది. షీట్‌ను తొలగించిన తర్వాత మళ్లీ తిరిగి ముఖం కడుక్కోవాల్సిన పని కూడా లేకుండా ఎంచక్కా మేకప్ వేసుకుని పార్టీకి రెడీ అయిపోవచ్చు.

ఇందులో కీర, కలబంద, కివీ, గులాబీ, నిమ్మ, దానిమ్మ, ఆపిల్.. ఇలా సహజంగా దొరికే పూలూ, పండ్ల వెరైటీలు చాలానే అందుబాటులో ఉన్నాయి. అంతేకాదు ఫేషియళ్ల మాదిరిగానే షీట్ మాస్కుల్లో కూడా పెరల్, గోల్డ్, చార్‌కోల్ లాంటి రకాలూ దొరుకుతాయి. ఎంత ముఖానికి ఫేషియల్ చేసుకున్నా పార్టీలకు వెళ్లినప్పుడు కళ్లు అలసిపోయినట్టూ, పెదాలు పగిలిపోయినట్టూ ఉంటే ఏం బాగుంటుంది? అందుకే కళ్లకూ, పెదవులకూ ప్రత్యేకంగా అండర్ ఐ ప్యాడ్స్, లిప్ మాస్క్‌లు వస్తున్నాయి. ఫేస్ షీట్ మాస్క్‌ల మాదిరిగానే వీటినీ ఆయా ప్రాంతాల్లో స్టిక్కర్‌లా అతికించుకుని, ఆరిన తర్వాత తీసేస్తే సరిపోతుంది.

## బాదం గింజలతో చేసిన డార్క్ చాక్లెట్లలో..?

ఒత్తిడి దూరం కావాలంటే.. ఒక కప్పు ఉడికించిన ఓట్స్ తీసుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఓట్స్‌లో మనిషిని ఉత్తేజితం చేసే సెరోటోనిన్ హార్మోన్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటిలో ఉండే పీచుపదార్థం నిదానంగా జీర్ణం కావడంతో పాటు వీటికి రక్తపోటును అస్తవ్యస్తం కాకుండా నిలబెట్టే లక్షణం ఉంది. అయితే, ఓట్లలో దాల్చిన చెక్క పొడిని, ఒక చెంచా తేనె కూడా కలిపి తీసుకుంటే తీపి పట్ల ఉన్న కోరికా తీరుతుంది. వ్యాధి నిరోధక శక్తి కూడా బాగా పెరుగుతుంది. సోయా పాలతో చేసిన కాఫీ తాగితే ఒత్తిడి మటాష్ అవుతుంది. వీటిలో గల ఫోలేట్ నిల్వల వలన మనసును ప్రశాంతపరిచే సెరటోనిన్ హార్మోన్లు పెరుగుతాయి. కాఫీతో కోకో పౌడర్ కలిపి తీసుకుంటే మనిషికి మేలు చేసే డొపామిన్ హార్మోన్లు పెరుగుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అలానే బాదం గింజలతో చేసిన డార్క్ చాక్లెట్లలో స్ట్రెస్ హార్మోన్లను తగ్గించే గుణం పుష్కలంగా ఉంది. ఇది రక్తపోటును తగ్గించడంలో మందులతో సమానంగా పనిచేస్తుంది. బాదాం పప్పులో గొప్ప శక్తినిచ్చే ప్రొటీన్ కూడా ఉంది. ఇది మోనో శాచ్యురేటెడ్ ఫ్యాట్స్‌కు ఎంతో మంచి చేస్తుంది. అలాగే డిప్రెషన్‌ను తగ్గించే శక్తి కూడా ఈ డార్క్ చాక్లెట్‌కు ఉంది.

## ఎలాంటి కాయకూరలు కొనాలి..?

కూరగాయలు ఎలా కొనాలి.. ఎలాంటి కాయగూరలు కొంటే మంచిది అనే ప్రశ్న చాలామందికి తరచూ ఎదురవుతూ ఉంటుంది. ఒకసారి ఈ క్రింది టిప్స్ ఫాలో అవ్వండి. మీరూ మాస్టర్ అవుతారు. 1. వంకాయలు ముడతలు పడకుండా ఉండాలి. మరీ గట్టిగా లేదా మరీ మెత్తగా ఉండకూడదు. తొడిమి ఆకుపచ్చరంగులో, తోలునిగనిగ లాడుతూ ఉండాలి. పుచ్చులు లేకుండా చూడాలి. 2. బంగాళాదుంపలు గట్టిగా ఉండాలి. పై పొర తీసినప్పుడు లోపలిభాగం లేత పసుపు పచ్చని రంగులో ఉండాలి. బంగాళాదుంపపైన నల్లటిమచ్చలు లేదా ఆకుపచ్చని మచ్చలు ఉన్నట్లయితే వాటిని పొరపాటున కూడా కొనవద్దు, దుంపలమైన గుంటలు లేకుండా నున్నగా ఉండేవి చూసి కొనండి. 3. అల్లం మరీ గట్టిగా లేదా మరీ మెత్తగా ఉండకూడదు. ముదురు రంగులో ఉన్న అల్లం చూసి కొనాలి. అల్లం పై పొర తీసి వాసన చూసి దాని ఘాటును బట్టి అల్లాన్ని అంచనా వేయాలి. 4. ఉల్లిపాయలు గట్టిగా సన్నని మాత్రమే కొనాలి. ఉల్లిపాయ పై పొరలో తేమ ఉంటే అసలు కొనవద్దు. 5. మంచి ఆకారం కలిగివున్న క్యారెట్టునే కొనాలి. వంకరగా ముడతలతో, ఎత్తు పల్లాలుగా ఉన్న క్యారెట్‌ను కొనవద్దు. క్యారెట్ మొత్తం మెత్తగా ఉన్నా, అక్కడక్కగా మెత్తగా ఉన్నా కొనవద్దు. క్యారెట్ లేతగా ఉంటే మరీ మంచిది. క్యారెట్ నిల్వ ఉన్నట్లయితే వూరకే మెత్తపడిపోతుంది. 6. బీట్‌రూట్ కొనేముందు దానికింద భాగంలో వేర్లువున్న వాటిని కొనండి. ఎటువంటి మచ్చలు, రంధ్రాలు లేనివి చూసి కొనాలి. 7. కాలిఫ్లవర్ కొనేముందు దాని ఆకులు ఆకుపచ్చని రంగులో ఉండేలా చూసుకోవాలి. పచ్చదనం లేని ఆకులున్నఫ్లవర్‌ను కానవద్దు. పువ్వు విడిపోకుండా దగ్గరగా ఉన్న వాటినే కొనాలి. 8. ఆకుకూరలు కొనేముందు వాటిపైన తెల్లటి మచ్చలు లేకుండా చూసుకోవాలి. వాటి కాడలు తాజాగా, లేతగా ఉండేటట్లు చూసుకోవాలి.

## బద్ధకం వదిలేద్దాం..!



చలికాలం వచ్చిందంటే అప్పటివరకూ నిశ్శబ్దంగా ఉండిపోయిన నొప్పులన్నీ నిద్ర లేస్తాయి. ఇలా ఎందుకంటే?.. ఈ కాలంలో చర్మం అడుగున రక్తనాళాలు కుంచించుకుపోతాయి. దాంతో కీళ్లకు రక్తప్రసరణ తగ్గుతుంది. ఫలితంగా రక్తం ద్వారా కీళ్లకు అవసరమైన పోషకాలు అందకపోవడం వల్ల, మృదులాస్థి కుంచించుకుపోయి కీళ్లు బిగుసుకుంటాయి. ఆ ప్రదేశంలో నొప్పి మొదలవుతుంది. అయితే సమస్య ఎముకలది కాకపోయినా, అప్పటికే ఉన్న కీళ్ల సమస్య పెరగకపోయినా, చలికాలం వల్ల ఎముకల్లో ఇబ్బందులు ఎక్కువవుతున్నట్టు అనిపిస్తుంది.

ఇలాంటి ఇబ్బంది ఆస్టియో ఆర్థ్రయిటిస్, రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ ఉన్నవాళ్లకు మరింత ఎక్కువ. అంతకు ముందు ప్రమదాల్లో కీళ్లు, లిగమెంట్లకు తగిలిన దెబ్బల వల్ల కూడా చలికాలంలో నొప్పులు మొదలవుతాయి. ఈ సమస్యలన్నీ శీతకాలంలో చలి వల్ల ఎక్కువ అవుతాయి కాబట్టి ఈ సమస్యను వైద్య పరిభాషలో 'రేనాడ్స్ ఫినామినా' అని పిలుస్తారు.

ఈ నొప్పుల బాధ నుంచి తప్పించుకోవాలంటే కొన్ని ఉపశమన పద్ధతులు పాటించడంతోపాటు, కొన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి. అవేంటంటే... చలికాలం బద్ధకం పెరిగిపోతుంది. మిగతా రోజులతో పోలిస్తే చలి రోజుల్లో ఉదయాన్నే లేవలేం! ఎక్కువ సమయంపాటు వెచ్చగా, ముసుగు తన్ని పడుకోవాలనిపిస్తుంది. వ్యాయామం అలవాటు ఉన్నా ఈ రోజుల్లో కాస్త బద్ధకిస్తాం! ఇలా శరీర కదలికలు తగ్గడం వల్ల శరీరంలో రక్తప్రసరణ తగ్గుతుంది. చేతి వేళ్లు, మోకాళ్లు, మోచేతుల్లోని కీళ్ల దగ్గర తగ్గిన రక్తప్రసరణ ప్రభావం స్పష్టంగా తెలుస్తుంది. కీళ్లు పాక్షికంగా బిగుసుకుపోవడం, కదలికలు కొంత కష్టం కావడం లాంటి లక్షణాలు మొదలవుతాయి.

అదే సమయంలో స్వల్పంగా నొప్పులూ పెరుగుతాయి. ముఖ్యంగా చలికాలంలో ఏసీకి దూరంగా ఉండాలి. ఆఫీసులు, సినిమా హాళ్లు... ఇలా ఎయిర్ కండిషనర్ల చల్లదనాన్ని చలికాలంలోనూ తప్పించుకోలేం! కానీ కీళ్ల నొప్పులు పెరగకుండా ఉండాలంటే ఏసీలకు దూరంగా ఉండాలి. పొద్దున్నే శరీరానికి ఎండ తాకాలి. ఆహారం ద్వారా అందే క్యాల్షియం శరీరం శోషించుకోవడానికి సరిపడా విటమిన్ డి అవసరం. ఇందుకోసం రోజు మొత్తంలో కొంతసేపైనా చర్మానికి ఎండ సోకాలి. కాబట్టి చలికాలం పొద్దేక్కేవరకూ నిద్రపోకుండా నడక అలవాటు ఉన్నవాళ్లు ఈ కాలంలోనూ కొనసాగించాలి.

## కోడిగుడ్డు ఉడికించే ముందు కొంచెం నిమ్మరసం రాస్తే...?

వంటింట్లో వంటకు కావలసిన పదార్థాలన్నీ ఉంటాయి. కానీ, కొన్ని పదార్థాలు మాత్రం అప్పుడప్పుడు చెడిపోతుంటాయి. మరి వాటిని భద్రపరచాలంటే.. ఏం చేయాలని ఆలోచిస్తున్నారా.. ఈ వంటింటి చిట్కాలు పాటించండి చాలు.. 1. ధనియాలు, పసుపు పొడిలో చిటికెడు ఇంగువపొడి కలిపి ఉంచితే పురుగుపట్టదు. కందిపప్పు త్వరగా ఉడకాలంటే.. అందులో కొబ్బరి ముక్కను వేసుకోవాలి. కంద ముక్కలతో పాటు చిటికెడు బెల్లం కూడా వేసి ఉడకబెడితే ముక్కలు త్వరగా ఉడుకుతాయి. 2. చారుకు గానీ, పులుసుకు గానీ చింతపండును నానవేసేటప్పుడు చల్లని నీరు కాకుండా, కొంచెం వేడినీళ్ళల్లో నానవేస్తే త్వరగా నాని పులుసు బయటకు వస్తుంది. గుమ్మడి కాయ గింజలను పారవేసే కంటే వాటిని కొంచెం వేయించి ఉప్పు, కారం, పులుసు వేసి.. చట్నీ నూరుకుంటే ఎంతో రుచిగా ఉంటుంది. 3. పకోడీలను కలిపిన పిండిని పావుగంట ఊరనిచ్చి కొన్ని వెల్లుల్లి పాయలను నూరి కలిపితే పకోడీలు కరకరలాడుతూ రుచిగా ఉంటాయి. మినపట్ల పిండిలో కప్పు సగ్గుబియ్యం నానబెట్టి, రుబ్బి కలిపితే పిండి ఆటిరావడమే కాకుండా అట్లు చిరిగిపోకుండా పలచగా వస్తాయి. 4. కోడిగుడ్డు ఉడికించే ముందు కొంచెం నిమ్మరసం రాస్తే ఉడుకుతుండగా గుడ్డు పగిలి సొన బయటకు రాదు. ఉల్లిపాయలు ఒక్కోసారి మొక్కలు వచ్చేస్తుంటాయి. దబ్బరసం గానీ, ఏదైనా ఊచగానీ కాల్చి మొక్క వచ్చే వైపున ఉల్లిపాయలోనికి గుచ్చితే మొక్కలు రావు. 5. రెండు గుప్పిళ్ళు ఎండు మిరపకాయ ముచ్చికలు, ఐదు ఎండు మిరపకాయలు, గరిటెడు మినపప్పు, గరిటెడు శెనగపప్పులను కలిపి కొద్దిగా వేయించి కొంచెం ఉప్పు, కొంచెం చింతపండు, చిటికెడు ఇంగువ కలిపి దంచుకుంటే టిఫిన్లలోకి కారప్పొడి బాగుంటుంది. 6. బత్తాయి పండ్లు నిలువ ఉండి ఆరిపోతే వలిచేటప్పుడు తొక్క సులభంగా ఊడిరాదు. అందుకు ముందుగా మీరు బత్తాయి పండ్లను 5 నిమిషాలు వేడినీటిలో నానబెట్టి వలిస్తే సులభంగా తొక్కలు ఊడిపోతాయి.

## పిల్లల ముందు అలా..!



పిల్లల ముందు తల్లిదండ్రులు తరచూ కోట్లాడుకుంటే దాని ప్రభావం చిన్నారుల మీద అంతో ఇంతో తప్పక ఉంటుంది. ఆ గొడవలు వయసుతో సంబంధం లేకుండా పసిపిల్లల నుంచి టీనేజర్ల వరకూ మానసిక ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తాయి అంటున్నారు ససెక్స్ విశ్వవిద్యాలయ నిపుణులు. ముఖ్యంగా వాళ్లు తోటిపిల్లలతో కలవలేరు. ఆనందంగా ఉండరు. అదే ఆలోచిస్తూ చదువులోనూ వెనకబడతారు. కొన్నిసార్లు పిల్లలు నిద్రపోతున్నారులే అని పెద్దవాళ్లు గట్టిగా అరుచుకుంటుంటారు. కానీ నిద్రపోతున్న స్థితిలో కూడా ఆ అరుపుల్ని పిల్లలు వింటారనీ దానివల్ల వాళ్లలో ఒత్తిడి పెరుగుతుందనీ వివరిస్తున్నారు. నిజానికి విడాకులు తీసుకున్న కేసుల్లోకన్నా తరచూ పోట్లాడుకునే వాతావరణంలో పెరిగే పిల్లల్లోనే మానసిక ఆరోగ్యం ఎక్కువగా దెబ్బతింటుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు,

అలాంటి వాతావరణంలో పెరిగిన పిల్లల్లో రోగనిరోధకశక్తి తగ్గి పెద్దయ్యాక మధుమేహం, గుండెపోటు, ఆస్తమా... వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందనీ చెబుతున్నారు. పైగా వాళ్ల ఎక్కువసమయం ఇంటిబయట గడిపేందుకే ఇష్టపడతారనీ, కఠినంగా

వ్యవహరిస్తారనీ చెబుతున్నారు. కొందరు పిల్లల్లో అబద్ధాలు చెప్పడం, దొంగతనం చేయడం, చెడు అలవాట్లకి బానిస కావడం... వంటి నేరపూరిత లక్షణాలన్నీ చోటుచేసుకుంటాయనీ హెచ్చరిస్తున్నారు.

## కొబ్బరి పాలు తీసుకుంటే..?

కొబ్బరికాయలను తరచు దేవునికి నైవేద్యంగా వాడుతారు. ఇక కొబ్బరిబొండాల్లోని నీటిని తాగేందుకు ప్రతి ఒక్కరు ఇష్టపడుతారు. దీంతోపాటు దక్షిణ భారతదేశంలోని కేరళ వంటి రాష్ట్రాల్లో కొబ్బరి నూనెను ఎక్కువగా వంటకాల్లో ఉపయోగిస్తారు. అయితే పూర్తిగా పక్వానికి వచ్చిన కొబ్బరికాయ కొబ్బరి నుంచి తయారయ్యే కొబ్బరి పాలతోనూ మనకు అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

బరువు తగ్గించే దివ్యౌషధం: కొద్ది మొత్తంలో కొబ్బరి పాలను తీసుకున్న కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. అంతేకాదు ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఇవి బరువు తగ్గేందుకు కూడా ఉపయోగపడుతాయి. యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు కొబ్బరి పాలలో సమృద్ధిగా ఉన్నాయి. ఇవి శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి.

ఎముకలకు దృఢత్వం: పాస్ఫరస్, క్యాల్షియం వంటి పోషకాలు ఎక్కువగా ఉండడంతో ఎముకలకు దృఢత్వం లభిస్తుంది. కొబ్బరి పాలలో ఉండే గ్లూకోజ్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు దోహదపడుతుంది. ఇది రక్తంలో చక్కెర నిల్వలు తక్కువగా ఉన్నవారికి ఎంతగానో ఉపయోగపడుతాయి. కీళ్ల నొప్పులకు కొబ్బరి పాలు టానిక్‌లా పనిచేస్తాయి. క్యాన్సర్ బారి నుంచి రక్షించే గుణాలు కొబ్బరి పాలలో ఉన్నాయి.

## బీరకాయ కోడి గుడ్డు కూర తయారీ

కావలసినవి:కోడిగుడ్లు(ఉడికించి. ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లు పెట్టాలి)– నాలుగు, ఉల్లి తరుగు–ముప్పావుకప్పు, లేత బీరకాయ ముక్కలు–రెండు కప్పులు, కరివేపాకు రెమ్మ–ఒకటి, పచ్చిమిర్చి నిలువుగా చీల్చి–ఒకటి, ఆవాలు–పావు టీస్పూన్, జీలకర్ర–అర టీస్పూన్, అల్లంవెల్లుల్లి పేస్ట్–ఒక టీస్పూన్, పసుపు–కొంచెం, ఉప్పు– రుచికి సరిపడా, కారం, గరం మసాలా పొడి–ఒక్కో టీస్పూన్ చొప్పున,

నూనె– రెండు టేబుల్ స్పూన్లు. తయారీ: పాన్‌లో నూనె వేడి చేసి కరివేపాకులు, ఆవాలు, జీలకర్ర, పచ్చిమిర్చి వేసి వేగించాలి. అవి చిటపటమంటున్నప్పుడు

ఉల్లి తరుగు వేసి ఉప్పు చల్లి ఉల్లి ముక్కలు రంగుమారేవరకు ఉంచాలి. తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయేవరకు వేగించాలి. ఇందులో గుడ్లు వేసి రెండు నిమిషాలు వేగించి తీసి పక్కన పెట్టాలి. తరువాత బీరకాయ ముక్కలు వేసి ఉప్పు, పసుపు వేయాలి. మంట పెంచి మూడు నిమిషాలు వేగించాలి.

మూతపెట్టి సన్నటి మంట మీద బీరకాయ ముక్కల్ని ఉడికించాలి. ఇందులో వేగించిన గుడ్లు, కారం, మసాలాలు వేసి బాగా కలిపి సన్నటి మంట మీద ఏడు నిమిషాలు ఉంచాలి.

## మారిపోతున్నారు.. మాసం వద్దు ... ఫ్రూట్సే ముద్దట

ఆధునిక జీవనశైలికి అలవాటుపడిన చాలా మంది త్వరగా అనారోగ్యంపాలవుతున్నారు. ఫలితంగా వారు త్వరగానే తమ జీవితాన్ని కోల్పోతున్నారు.

ముఖ్యంగా, వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. దీంతో అనేక మంది తమ ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చుకుంటున్నారు.

ముక్కలేనిదే ముద్ద దిగని వాళ్లెందరో రూటు మార్చేస్తున్నారు. చికెన్, మటన్‌లను పక్కన పెట్టేసి పండ్లు, ఆకు కూరలను ఎక్కువగా తమ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటున్నారు. ఇలా మారిపోతున్నవారి శాతం ఏకంగా 63 శాతంగా ఉండటం గమనార్హం. ఇటీవల ఐప్సోస్ అనే సంస్థ చేసిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. గత యేడాది ఆగస్టు 24వ తేదీ నుంచి సెప్టెంబరు 7వ తేదీ వరకు 29 దేశాల్లో ఈ సర్వే నిర్వహించారు. దీనికి సంబంధించిన నివేదికను సోమవారం విడుదల చేశారు. ఒకప్పుడు తందూరీ చికెన్లు, మటన్ బిర్యానీలు తెగ లాగించేసేవాళ్లు కూడా వాటిని వదిలేశారట. 63 శాతం మంది శాఖాహారమే మేలని నిర్ణయించుకున్నారని సర్వే తెలిపింది. అలాగే 57 శాతం మంది ఆర్గానిక్ ఫుడ్ తినడానికి ఇష్టపడుతున్నారని వివరించింది.



# వుదయం సినిమా



## ఫిలిం నగర్లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు







విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. ఫిల్మ్‌నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి సినీ పరిశ్రమకు చెందిన పలు శాఖల ప్రముఖులు పూల మాలలతో నివాళి అర్పించారు.

కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ 'తెలుగు సినిమా చరిత్రలో నంబర్‌వన్ ఎన్టీఆర్‌గారు. ఆయన ఆ రోజున తెలుగుదేశం పార్టీ స్థాపించకపోతే ఈరోజున చాలామంది రాజకీయాల్లో, పలు పదవుల్లో ఉండేవారు కాదు. తెలుగు ఇండస్ట్రీకి ఎన్టీఆర్, ఏయన్నార్ రెండు కళ్లు. ఇప్పుడు ఇద్దరూ లేరు. అక్కినేని నాగేశ్వరరావుగారి విగ్రహం కూడా పెట్టాలని నా కోరిక. అందుకు పరిశ్రమ పెద్దలు కృషి చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

మాదాల రవి మాట్లాడుతూ 'తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి నందమూరి తారకరామారావు. తెలుగు జాతికి, సినిమాకు గుర్తింపు తీసుకొచ్చిన అలాంటి వ్యక్తి భారతరత్న ఇవ్వాలి. దానికోసం మనమంతా కృషి చేయాలి' అన్నారు.

పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ 'మనదేశం' చిత్రంలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ప్రకారమే ఒక్కోమెట్టు ఎక్కుతూ ఏ స్థాయికి ఎదిగారో అందరికీ తెలిసిందే! ఆయన మనల్ని విడిచి 30 ఏళ్లు దాటిని... ఇప్పటికీ మా అందరికీ సజీవంగా వచ్చి పలకరిస్తునట్టే ఉంటుంది. అన్నగారు లేరని ఏరోజు అనుకోలేదు' అని అన్నారు.

తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ 'తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన వ్యక్తి ఎన్టీఆర్. స్వార్థం లేని మనిషి ఆయన. సినిమాల్లో ఆయన చేయని ప్రయోగం లేదు..కథ లేదు. అలాంటి వ్యక్తిని ఏడాదికి ఓసారి జయంతి, వర్ధంతులకు గుర్తు చేసుకొని, పూల మాలలు వేసి నివాళులు అర్పించడం కాదు.. రాజకీయంలో అయినా, సినిమాల్లో అయినా ఆయన్ను ఆదర్శంగా తీసుకునే ధైర్యం ఉండాలి. ఇవాళ ఎంతమందిలో ఆ ధైర్యం ఉంది. ఆయనలా స్వార్థం లేకుండా ఈ రోజున రాజకీయం చేయగలరా? చేయాలనే ఆలోచన జనాల్లో రావాలంటే ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలి' అని అన్నారు.

'ప్రతి నటుడికి నందమూరి తారకరామారావు ఓ శిక్షణాలయం. ప్రతి నటుడు, రాజకీయ నాయకుడు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలి. తెలుగువాడి పౌరుషం, పరాక్రమం ప్రపంచానికి చాటి చెప్పి ఏకైక వ్యక్తి ఎన్టీఆర్' అని ప్రసన్నకుమార్ అన్నారు.

వై.వి.ఎస్ చౌదరి మాట్లాడుతూ 'చరిత్రలో గొప్ప వ్యక్తులకే విగ్రహాలు పెడుతుంటారు. తద్వారా భావితరాలకు వారి చరిత్ర తెలియాలని. కొందరు అవతార పురుషులు, మహానుభావులకే జననం మరణం అని కాకుండా జయంతి, వర్ధంతి అని చెబుతాం. అలాంటి ప్రయాణం ఎన్టీఆర్‌ది. వెండితెర వేల్పుగా నిలిచారు. అంకితభావం, కార్యదక్షత, క్రమశిక్షణగా ఉండి అగ్రగామిగా ఎదిగారు. మద్రాసీలు అని పిలవబడుతున్న మనల్ని తెలుగుజాతి అని ప్రపంచవ్యాప్తంగా మన ఉనికికి తెలిపారు' అన్నారు.

నందమూరి జానకీరామ్ భార్య దీపిక, మోహనరూప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.





## అతిపెద్ద మల్టీ-స్టారర్.. ధురంధర్

బాలీవుడ్‌లో సంచలన విజయంగా నిలిచిన చిత్రం 'ధురంధర్'. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించింది. జియో స్టూడియోస్, బి62 స్టూడియోస్ బ్యానర్లపై జ్యోతి దేశ్‌పాండే, ఆదిత్య ధార్, లోకేష్ ధార్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని ఆదిత్య ధర్ దర్శకత్వం వహించారు. రణ్‌వీర్ సరసన సారా అర్జున్ నటించి తన అద్భుత నటనతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. అలాగే సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెరిశారు. గత ఏడాది డిసెంబర్ 5న విడుదలైన 'ధురంధర్' ఆరు వారాలు దాటినప్పటికీ బాక్సాఫీస్ వద్ద తన దూకుడును కొనసాగిస్తోంది. కలెక్షన్ల పరంగా కాసుల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఈ భారీ విజయం నేపథ్యంలో ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు ఇప్పటికే మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించింది.

ఇక తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. 'ధురంధర్ 2' సినిమా చరిత్రలోనే అతిపెద్ద మల్టీస్టారర్‌గా నిలవనుందని ఆయన హింట్ ఇచ్చారు. తొలి భాగంలో కనిపించిన ప్రతి పాత్ర ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసిందని, పాత్ర పరిమాణం చిన్నదైనా ప్రభావం మాత్రం భారీగా ఉందని పేర్కొన్నారు. అప్పట్లో సహాయ పాత్రలుగా కనిపించినవే ఇప్పుడు దిగ్గజ సూపర్ స్టార్‌లుగా ఎదిగాయని, అందుకే 'ధురంధర్ 2' ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లోనే అతిపెద్ద మల్టీస్టారర్‌గా నిలవనుందని ఆయన స్పష్టం చేశారు. దీంతో ప్రేక్షకుల ఆసక్తి నెలకొంది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరో, హీరోయిన్



బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన హీరో శర్వానంద్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. తాజాగా ఆయన 'నారి నారి నడుమ మురారి' మూవీతో మన ముందుకు వచ్చాడు. సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజ్ అయిన ఈ మూవీ మంచి విజయం సాధించింది. ఇక దీనికి సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించగా.. ఇందులో సంయుక్తా మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు.

విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కించారు. ఇక సినిమా మంచి విజయం సాధించడంతో తాజాగా తిరుమల పుణ్యక్షేత్రంలో హీరో శర్వానంద్, హీరోయిన్ సాక్షి వైద్య సందడి చేశారు. ఆదివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో వీరిద్దరూ శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయానికి చేరుకున్న సినీ బృందానికి టీటీడీ అధికారులు సాదర స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం పలుకగా, అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## ఐదు నిమిషాల ఆ పని కోసం రూ.5 కోట్లు

స్టార్ హీరోయిన్, లేడీ సూపర్ స్టార్ నయనతార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'గజిని' మూవీతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిన్నది ఆ తర్వాత 'లక్ష్మీ' మూవీతో భారీ హిట్ అందుకుంది. ఇక అప్పటినుంచి ఇప్పటివరకు స్టార్ హీరోయిన్ రేంజ్‌లో ఎదుగుతుంది. ఇక రీసెంట్‌గా అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగా స్టార్ చిరంజీవి హీరోగా నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీతో మన ముందుకు వచ్చి మంచి విజయం సాధించింది. మరోపక్క రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న 'టాక్సిక్' మూవీలో గంగ పాత్రలో అలరించనుంది. అలాగే 'అమ్మోరు తల్లి 2' సినిమాలో కూడా యాక్ట్ చేస్తుంది. అలా సినిమాలతో పాటు ఫ్యామిలీ లైఫ్‌ను కూడా లీడ్ చేస్తుంది. ఈ క్రమంలో ఈ చిన్నదానికి సంబంధించిన ఓ న్యూస్ నెట్టింట వైరల్‌గా మారింది. వైరల్ అవుతున్న న్యూస్ ప్రకారం ఈ చిన్నది టాటా స్కై యాడ్‌లో 5నిమిషాలు నటించడానికి రూ.5 కోట్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం ఐదు నిమిషాలకు అంత మనీ తీసుకుంటుందంటే ఈ అమ్మడు రేంజ్ ఏంటో ఇక్కడే తెలిసిపోతుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్‌గా మారింది.

## అందమైన నటనకు అనుష్క!



**హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాలకు లేడీ ఓరియెంటెడ్ సిన్మాలకు సూటబుల్ నటి అనుష్కయే అని అరుంధతి తరువాత అనిపించుకుంది. తెలుపు, నలుపు రంగులంటే ఇష్టం. నగలు పెట్టుకోవడం అంత ఇష్టం వుండదు. అయితే గజ్జెలు వుండే పట్టీలు అంటే ఎంతో ఇష్టం. అయితే అబ్బాయిలు ఏడిపించారని పెట్టుకోవడం మానేసిందట. పెళ్లిళ్లకు, ఇతర కార్యక్రమాలకు వెళ్ళేటప్పుడు ఖచ్చితంగా ధరించి వెడుతూంటుందట. చీర కట్టుకుంటే సౌకర్యవంతంగా వుంటుందంటుంది. సాధారణంగా జీన్స్, టీషర్ట్ ధరిస్తుంది. సెల్వార్, కమీజ్ ధరిస్తే హాయిగా వుంటుందని చెబుతుంది. షూటింగులో వున్నప్పుడు యానిట్ సభ్యుల ఇష్టాయిష్టాలు తెలుసుకుని, ఆ వంటకాలు ప్రత్యేకంగా తెప్పించి స్వయంగా వడ్డించడంలో ఆనందం పొందుతుంది.ఇది తన తల్లి ద్వారా సంక్రమించిందని అంటుంది. అంతేకాదు యూనిట్‌లో అందరిని నవ్వుతూ పలకరిస్తూ సభ్యులకు మంచి మంచి బహుమతులు అందజేస్తూ వారి ముఖాల్లో కనిపించే ఆనందం చూసి ఉద్వేగం చెందే అలవాటు కూడా అనుష్కకు వుంది.**

తుళు మాతృభాషగా గల పుష్పల్ల, విఠల్ శెట్టి దంపతులకు మంగళూరులో 1981 నవంబర్, 7న జన్మించినప్పుడు పెట్టిన పేరు స్వీటీ శెట్టి. ఇంట్లో ముద్దుగా మాక్ అని పిలుస్తారు. సినీ నేపథ్యంలేని, సినిమాలు చూడటానికి ఇష్టపడని డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టుల కుటుంబం నుంచి వచ్చింది. బెంగళూరులో ఎం.సి.ఎ డిగ్రీ తీసుకుంది. యోగా మీద ఆసక్తి పెరగడంతో భరత్ ఠాకూర్ వద్ద యోగాలో శిక్షణ పొంది ముంబయిలో యోగా టీచర్‌గా పని చేస్తూండేది. భరత్ ఠాకూర్ దగ్గరకి వచ్చే శూల్ చిత్ర దర్శకుడు ఇ.నివాస్ సూచనతో పూరి జగన్నాథ్‌ని కలవడంతో నాగార్జున హీరోగా నటించిన సూపర్‌లో ఒక నాయికగా పరిచయమయింది. పేరు మార్చుకోమని అంటే అలోచించి అనుష్క అని పేరు పెట్టుకుంది.ఈ సినిమా షూటింగులో 2005లో కెమెరా ముందు హావభావాలను ప్రకటించే విషయంలో ఏం చేయలో ఎలా చేయాలో తెలియక భయ పడుతూ చిత్రసీమ నుంచి పారిపోదామని తలచింది. క్రమ క్రమంగా నటనలో పరిణతి సాధించింది.

సూపర్ చిత్రంలో ముక్కుకి తగిలించిన రింగు ద్వారా అనుష్క సెక్సీగా, ఆధునిక యువతిగా కనిపించి ఆకట్టుకుంది. ద్వితీయ చిత్రం మహానంది లో శ్రీహరి చెల్లెలు నందిని గా నటించి అందంతో అలరించింది. తృతీయ చిత్రం విక్రమార్కుడులో రాజమౌళి దర్శకత్వంలో రవితేజ సరసన నీరజ గోస్వామిగా నటించే అవకాశం రావడంతో నటిగా ఆమె పంట పండింది. మాస్ టచ్ వున్న నాయికగా కనిపించి రవితేజతో ప్రణయ సన్ని వేశాల్లో మెరవడంతో స్టార్ అయిపోయింది. సుందర్ సి దర్శకత్వంలో మాధవన్‌కి నాయికగా 'రెండు' చిత్రంతో తమిళంలోకి 2006లో పరిచయమైంది. ఆ చిత్రంతో తమిళ ప్రేక్షకులను బాగా అలరించింది.

- కోడి రామకృష్ణ దర్శకత్వంలో 2009లో శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించిన ' అరుంధతి ' లో ద్వి పాత్రాభినయం అద్భుతంగా చేసి నంది అవార్డు గెలుచుకుంది. అరుంధతిగా, జేజెమ్మగా రికార్డు నెలకొల్పింది. తెలుగు చిత్రసీమలో అరుంధతి ఒక గొప్ప చిత్రంగా, ప్రత్యేక చిత్రంగా నిలచిపోయి, అనుష్కకు ప్రత్యేక స్థానం ఏర్పరిచింది. జేజమ్మగా పన్నెండు కిలోల
- బరువుండే జ్యూయలరీ ఆభరణాలు ధరించడం - అలా ధరించినప్పుడు ఒంటికి అయిన గాయాలు తనకు తీపి జ్ఞాపకాలు అని క్లయిమాక్స్ సీన్స్‌లో, డ్రమ్ డాన్స్ సీన్స్‌లో నటించినప్పుడు చాలా ఒత్తిడికి గురి అయినా వాటి గురించి తరువాత ఎప్పుడు జ్ఞాపకం వచ్చినా ఆనందాన్ని అందిస్తూనే ఉంటుందంటుంది. డ్రమ్ డ్యాన్స్ చిత్రీకరణ పూర్తి కావడానికి 45 రోజుల పైనే పట్టిందని, ఆ షూటింగ్ లో కళ్లు తిరిగి పడిపోవడం కూడా మరుపురాని సంఘటనే అంటుంది.
- 2005నుంచి పదమూడు సంవత్సరాల్లో తెలుగు చిత్రసీమలో ప్రవేశించిన హీరోయిన్ల లోఅద్భుత సౌందర్యం అనుష్కదే అనిపించుకుంది.
- త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన 'ఖలేజా'లో మహేష్‌బాబు సరసన సుబ్బలక్ష్మి పాత్రలో ధనవంతురాలిననే అహం, అతిశయంతో బాటు అవకాశం వచ్చినప్పుడు రెచ్చిపోతూ మెప్పించింది. ప్రభాస్‌కి నాయికగా మిర్చి చిత్రంలో పల్లెటూరి అల్లరి పిల్లగా మెప్పించింది. అనుష్కను తీర్చిదిద్దిన విధానం ఆమెతో చిత్రీకరించిన పాటలు అలరించాయి. గుణశేఖర్ రూపొందించిన ' రుద్రమదేవి ' టైటిల్ పాత్ర పోషణలో మంచి నేర్పు చూపింది. రాణి అంటే ఇలాగే వుండాలనిపించేలా కనిపించింది. స్త్రీననే విషయం బయట పడనీయకుండా వివిధ కవచాలు ధరించి, ప్రజలకోసమే ఆలోచించే రుద్రమదేవిగా మెప్పించింది.

జీవితం మీద, జీవన సరళిమీద నిర్లక్షంగల దానిగా సంఘం గురించి సరిగా తెలియని అమాయకత్వం గల దానిగా, అమలాపురం సరోజ పాత్రను 'వేదం' చిత్రంలో అద్భుతంగా పోషించింది. సంభాషణ పలకడం (డబ్బింగ్ చెప్పింది వేరేవారైనా)లో నిర్లక్షభావం చూపడంతో, కళ్లలో జాణతనం చూపడంతో ప్రత్యేకత చూపింది. ఆ పాత్రని దర్శకుడు క్రిష్ చేయించడం నిజంగా తన అదృష్టమని నమ్ముతుంది.సముద్ర దర్శకత్వంలో మేకప్‌మెన్ చంద్ర నిర్మించిన పంచాక్షరిలో పంచాక్షరిగా, హనీగా నటించింది. ఫ్యాషన్ డిజైనర్ పాత్రలో మెప్పించింది.

- రాజ మౌళి రూపొందించిన బాహుబలి చిత్రాల సీక్వెల్ ద్వారా అనుష్క స్థాయి మరింత పెరిగింది. అంతేకాదు అద్భుత సౌందర్య రాశి, వీరోచిత మహిళ అని బాహుబలి 2లో కూడా రుజువు చేసింది.
- నటిగా మంచి రాణింపు దశలో వున్నసమయంలో సైజ్ జీరో చిత్రాన్ని అంగీకరించి, ఆ చిత్రం కోసం అధికంగా బరువు పెరిగిన అనుష్క సౌందర్య పాత్రలో తెలుగులోనూ, తమిళంలోనూ తన నటనలోని విశిష్ఠతను వివరించింది.ఆ చిత్రం తర్వాత బరువు తగ్గి యథాస్థితికి చేరుకోడానికి చాలా కష్టపడింది.
- సూర్య హీరోగా నటించిన సింగం(ఇది తెలుగులో 'యముడు' )రెండు భాగాల్లోనూ చక్కని నటన చూపింది.
- తెలుగు తమిళ భాషల్లో వెరైటీ పాత్రల్లో నటించిన అనుష్కకు రెండు నంది అవార్డులు, ఒక తమిళనాడు ప్రభుత్వ ఫిలిమ్ అవార్డు ఇతర అవార్డులు లభించాయి. తమిళనాడు ప్రభుత్వం నుంచి 2010లో కలైమామణి బిరుదు కూడా అందుకుంది అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా అనుష్కకు పేరుంది.

తెలుగు తమిళ భాషల్లో వెరైటీ పాత్రల్లో నటించిన అనుష్కకు రెండు నంది అవార్డులు, ఒక తమిళనాడు ప్రభుత్వ ఫిలిమ్ అవార్డు ఇతర అవార్డులు లభించాయి. తమిళనాడు ప్రభుత్వం నుంచి 2010లో కలైమామణి బిరుదు కూడా అందుకుంది అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా అనుష్కకు పేరుంది.

అనుష్క (నీలి అనే యక్షిణిగా) నటించే బహు భాషా చిత్రం 'కథనార్' మలయాళంలో 54 2023న కొచ్చిలో ప్రారంభ మయింది. ఫాంటసీ థ్రిల్లర్ చిత్రంగా రెండు భాగాలుగ విడుదలయ్యే ఈ సినిమాకు దర్శకుడు రోజిన్ థామస్, నిర్మాత గోకులం గోపాలన్. 212 రోజులకు పైగా షూటింగ్ జరుపుకుని ఇంకా జరుగుతున్న ఈ సినిమాలో జయ సూర్యది ప్రధాన పాత్ర. 70కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్ తో తీసే ఈ సినిమాను ఇంగ్లీషు, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ,బెంగాలీ, చైనీస్, కొరియన్, ఫ్రెంచి, జపనీస్, ఇటాలియాన్,రష్యన్, ఇండోనేషియా భాషల్లోకి డబ్ చేసి విడుదల చేయాలని దర్శక నిర్మాతలు ప్రణాళికలు రూపొందిస్తూన్నారు.

- 51చిత్రాలలో అంటే తెలుగులో 33, తమిళంలో18 చిత్రల్లో నటించింది.
- కళ్లను గమనిస్తూ మాట్లాడే అలవాటు అనుష్కకు వుంది. నల్లకళ్ల జోడు పెట్టుకుని వచ్చిన వాళ్లు మాట్లాడితే కళ్లజోడు తీసేవరకు వాళ్ళకు జవాబు ఇవ్వదు. చిన్నపిల్లలతో ఆడుకోవడం సరదా. ప్రకృతితో గడపడానికి ఇష్టపడుతుంది. ఓర్పుతో, ఆత్మవిశ్వాసంతో, కష్టపడి సాధించాలనే తత్వంతో సాగుతోంది అనుష్క జీవనయానం. దేవుడు ప్రత్యేక శ్రద్ధతో రూపొందించిన శిల్పం/ యువతిగా అనుష్కను పేర్కొంటారు. అందుకేనేమో తలిదండ్రులు స్వీటీ అనే పేరు ముందు పెట్టారేమో!



-పి.ఎస్.ఆర్. కేశవరావు
సెల్: 9989235320

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.